తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 223, పేజీలు : 10+4 వెల : 6.50



వాయిస్ గత వారంలోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



రాజకీయ చాణక్యంలో చంద్రబాబుకు గట్టిదెబ్బ 2లో

వియత్నాం వెళ్లిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 5లో


# రాజమండ్రి జైలుకు చంద్రబాబు



ఆదివారం రాత్రి రాజమండ్రి జైలుకు చంద్రబాబును తరలిస్తున్న దృశ్యం

## ప్రత్యేక భద్రతతో తరలింపు

**14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన ఎసిబి కోర్టు**

**జైల్లో ప్రత్యేకగది కేటాయింపునకు కోర్టు ఆదేశం**

**కోర్టులో దాదాపు 8 గంటల పాటు జరిగిన వాదోపవాదాలు**

**బాబు తరపున 'సుప్రీం' లాయర్ లూథ్రా, సిఐడి తరపున అడ్వొకేట్ జనరల్ సుధాకర్ రెడ్డి వాదన**

**దాదాపు 11 గంటలపాటు ఎడతెగని ఉత్కంఠ**

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** ఎట్టకేలకు స్కిల్ స్కాం కేసులో చంద్రబాబుకు ఎసిబి కోర్టు న్యాయమూర్తి ఈ నెల 22 వరకు రిమాండును విధించారు. సెక్షన్ 409 ఐపిసి క్రింద ఆధారాలున్నట్లు న్యాయమూర్తి భావించి, చంద్రబాబుకు రిమాండును విధించినట్లు న్యాయవాదులు తెలిపారు. రిమాండును విధించిన అనంతరం సిఐడి పోలీసులు చంద్రబాబును తదుపరి విచారణ నిమిత్తం కస్టడీకివ్వాల్సిందిగా కోరుతూ పిటీషన్‌ను దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు వయసు రీత్యా, ఆయనను గృహంలోనే ఉంచి దానిని రిమాండుగా పరిగణించాలని, వైద్య చికిత్సలను అందించాలని, జైలులో ప్రత్యేక వసతులను కల్పించాలని కోరుతూ చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటీషన్లను దాఖలు చేశారు. వీటిని విచారించిన ఎసిబి న్యాయమూర్తి చంద్రబాబుకు రాజమండ్రి జైలులో ప్రత్యేక రూంను కేటాయించాలని, వైద్య చికిత్సలను అందించాలని న్యాయస్థానం పేర్కొన్నట్లు న్యాయవాదులు తెలిపారు. గృహంలోనే ఉంచి రిమాండుగా పరిగణించాలని చంద్రబాబు తరపున దాఖలైన పిటీషన్‌ను విచారణ నిమిత్తం న్యాయమూర్తి రేపటికి వాయిదా వేసారని న్యాయవాదులు తెలిపారు. చంద్రబాబును రాజమండ్రిజైలుకు తరలించాలని ఆదేశాలి ≫2



ఆదివారం బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియోకు జి-20 అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తున్న ప్రధాని మోడీ

# నవంబర్‌లో మళ్లీ జి-20 వర్చువల్ భేటీ

## తీర్మానాలపై సమీక్ష: ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 10:** భారత్‌ప్రతిష్ఠాత్మకంగడా నిర్వహించిన జీ20శిఖరాగ్రసదస్సు ఆదివారంతో ముగిసింది. ఈక్రమంలోప్రధానిమోడీ కీలక సూచనచేసారు. ప్రస్తుత సదస్సులోచేసిన సిఫారసులు, తీర్మానాలను అంచనావేయడానికి నవంబరు చివరిలో వర్చువల్ సమావేశం నిర్వహించాలని సదస్సులో పాల్గొన్న దేశాధినేతలకు సూచిం ≫2


జి-20 అధ్యక్షత బ్రెజిల్‌కు అప్పగింత 5లో

కోర్టు నిర్ణయం ఎలా ఉన్నా చంద్రబాబుకే మా మద్దతు: పవన్ 2లో


## నేడు రాష్ట్ర బంద్‌కు టిడిపి పిలుపు

**అమరావతి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వరనయంలో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేపట్టాలని నిర్ణయించినట్టు ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడించారు. 40 సంవత్సరాల సుదీర్ఘరాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబునాయుడు ≫2

# రాష్ట్ర వ్యాప్తంగా హై అలర్ట్

## 144 సెక్షన్ అమలు

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబుకు కోర్టు జ్యూడిషియల్ కస్టడీ విధించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.చంద్రబాబును రాజమండ్రి తరలిస్తే ఎదురయ్యే పరిణామాలను ఉహించి,ఆయనను రాజమండ్రికి విజయవాడ(గన్నవరం) ఎయిర్‌పోర్టు నుంచి రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు విమానంలో తీసుకెళ్ళి,అక్కడ నుంచి జైలుకు రోడ్డు మార్గంలో తీసుకుని వెళ్ళనున్నారు.బాబును జైలుకు తరలిస్తున్న సందర్భంలోని అన్ని మండలాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని అన్ని జిల్లాల ఏస్పీలకు డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. అనుమతులు లేకుండా ర్యాలీలు,సభలు నిర్వహించకూడదని పోలీసులు ఉత్తర్వులు జారీ చేసారు.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలువురు టిడిపి నేతలు రెండు రోజులుగా గృహనిర్భంధంలోనే కొనసాగుతున్నారు.చంద్రబాబుకు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు.








24.5 cm డిస్ప్లేతో స్మార్ట్ మిర్రర్ మోనిటర్^




ఇల్యూమినేటెడ్ స్కఫ్ ప్లేట్^



అడ్వాన్స్డ్ ఆంబియెంట్ లైటింగ్ సిస్టమ్^




పడల్ ల్యాంప్^

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com

for further details, connect on renault.co.in

terms and conditions apply. *benefits up to ₹65 000/- are applicable on select variants of the BS6 step 2 range. benefits include cash up to ₹25 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash up to ₹20 000/- on select variants. Renault Urban Night Edition is available in all models - TRIBER / KIGER / KWID - for a limited period till stocks last in a single color option - stealth black. ^accessories shown as part of the Urban Night Limited Edition are exclusive to the edition and are covered by warranty for 2 years or 50 000 km, whichever is earlier (same as the vehicle). all mentioned benefits except cash benefits shall be applicable on the Urban Night Limited edition variants. any other accessory purchased in addition to these, will be subject to standard accessory warranty of 1 year or 20 000 km. every precaution has been taken to ensure that this publication is accurate and up to date on the date it is printed. please contact your nearest dealer for the latest information. all rights are reserved. the reproduction in any format and by any means of all or part of this publication without prior written authorization from Renault is prohibited. corporate/PSU/defence personnel/government employee/professional benefits applicable on each model are basis eligibility of the customer and based on submission of required proof by the customer. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to withdraw the offer, or vary any of these terms and conditions at any time without prior notice. offers may vary across variants and cities. the above mentioned offers & benefits are valid till 30th September 2023 and can be availed through Renault dealerships. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India, and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOM: ANDHRA PRADESH: VIJAYAWADA: RENAULT Vijayawada Mob: +91 8860638606.



ఆదివారం ఎసిబి కోర్టువద్ద లాయర్లతో మాట్లాడుతున్న చంద్రబాబు



విజయవాడలో ఎసిబి కోర్టువద్ద భారీ భద్రత దృశ్యం



ఆదివారం అక్షరధామ్ ఆలయంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ దంపతులు

# రాజమండ్రి జైలుకు చంద్రబాబు

వృద్ధంతో పోలీసులు వెనువెంటనే ఆయనను విజయవాడ కోర్టు నుండి తరలించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజమండ్రి వరకు రోడ్డును క్లియర్ చేసినట్లు సమాచారం. ఉదయం నుండి కోర్టు వద్ద చంద్రబాబు కేసుకు సంబంధించి వాదోపవాదాలు జరుగుతుండటంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని న్యాయస్థానానికి వచ్చి చంద్రబాబును పరామర్శించారు. చంద్రబాబు వెన్నంటే ఆయన చివరి వరకు ఉన్నారు. పలువురు మాజీ మంత్రులు టిడిపి నేతలు కోర్టు ఆవరణలోనే కడ వరకు ఉన్నారు. చంద్రబాబుకు న్యాయస్థానం రిమాండును విధించడంతో ఈ రాత్రికి చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలిస్తున్నారు.చంద్రబాబుకు జెడ్+ కేటగిరి ఉండటంతో ప్రత్యేక భద్రతను కల్పించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో చంద్రబాబు సూత్రధారిగా ఉంది.రూ.271కోట్లు వరకు అవినీతి పాల్పడ్డారని సీఐడీ అభియోగం.ఆయన పక్షాన ప్రఖ్యాత సుప్రీంకోర్టు న్యాయవాది సంజయ్ లూథ్రా వాదించారు. బాబుకు ఒక దశలో రిమాండ్ రిజెక్ట్ అవుతుందనే రీతిలో ప్రచారం జరిగినా,ఆ ఊహలు తారుమారయ్యాయి. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేసిన చంద్రబాబును సిఐడీ ఎట్టకేలకు ఆదివారం వేకువ జాము తరువాత విజయవాడ ఏసిబి కోర్టుకు హాజరు పరిచింది.అంతకు ముందు ఆయనకు సాధారణ నిబంధనలను అనుసరించి తెల్లవారు జామున 3.45గంటల నుంచి 4గంటల నడుమ విజయవాడ జీజీహెచ్‌లో వైద్యపరీక్షలను ప్రత్యేక గదిలో వైద్యపరీక్షలను జరిపారు. ఆయనకు రక్తపోటు,మధుమేహం స్వల్పంగా పెరిగివున్నట్లు సమాచారం.అక్కడి నుంచి ఆయన కోర్టుకు తీసుకుని వచ్చారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఆయనను రిమాండ్‌కు పంపించే అంశంపై ఏసిబి కోర్టులో ఆదివారం సుదీర్ఘవాదనలు కొనసాగాయి.ఈ కేసులో చంద్రబాబు తనవాదనలను తాను విన్పించుకున్నారు.తనను సిఐడి ఎటువంటి నోటీసు,తగినసారోపణ రుజువులు లేకుండా అరెస్ట్ చేసిందని స్పష్టం చేసారు.ఈ క్రమంలో ఆయనకు అనుకూల రీతిలో ఢిల్లీ నుంచి వచ్చి సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరుపున అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.ఉదయం 8గంటల తరువాత ఎసిబి కోర్టు చంద్రబాబుకు రిమాండ్ ఆదేశాలు ఇవ్వడమా,లేదా?,ఒక వేళ రిమాండ్ ఇస్తే వెంటనే బెయిల్ మంజూరు తదితరఅంశాలపై వాదనలు జరిగాయి.ఈ కేసులో కోర్టుకు సిఐడి సమర్పించిన రిమాండ్ రిపోర్టుపై ఇరు పక్షాల న్యాయవాదులు తమవాదనలు విన్పించారు. 1గంట ప్రాంతంలో చంద్రబాబు తరపు న్యాయవాది సంజయ్ లూథ్రా తన వాదనలు ముగించారు.అవసరాన్ని బట్టి తనకు తిరిగి వాదించేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.వాదనలు సుదీర్ఘంగా కొనసాగుతుండగానే మధ్యలో 1.30కు లంచ్‌బ్రేక్ ఇచ్చారు. మధ్యాహ్నం 2.30గంటల తరువాత సిఐడి తరుపున అడిషనల్ ఏజీపీ పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు విన్పించారు.వాదనలు ఆరంభంలోనే ఈ కేసులో 409 సెక్షన్‌ను,17ఏలు వర్తించడం సరికాదని,ఈ కేసు పెట్టాలంటే కచ్చితమైన సాక్ష్యాలు, ఆధారాలు చూపాలని సిద్దార్ధ లూథ్రా వాదించారు. సిఐడి రిమాండ్ రిపోర్టును తిరస్కరించాలంటూ నోటీసును కోర్టుకు సమర్పించారు.చంద్రబాబును అర్ధరాత్రి ఎప్పుడో అరెస్ట్ చేసారని,అయితే శనివారం ఉదయం అరెస్ట్ చెప్పడమేమిటని ఈ సందర్భంగా లూథ్రా వాదించారు.ఈ నోటీసుపై స్పందించిన ఏసీబీ కోర్టు న్యాయ మూర్తి ఈ కేసులో చంద్రబాబు పాత్రపై ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా? అని సిఐడి తరుపు న్యాయవాదిని ప్రశ్నించారు. శనివారం ఉదయం 6గంటలకే చంద్రబాబును అరెస్ట్ చేసామని,24గంటలలోపు కోర్టులో ప్రవేశపెట్టామని చెప్పారు.ఈ కేసులో ఇప్పటి వరకు 8మందిని అరెస్ట్ చేసామని,స్పష్టమైన ఆధారాలతోనే చంద్రబాబుపై కేసు నమోదైందని పొన్నవోలు న్యాయస్థానానికి వివరించారు.చంద్రబాబును ఇరికించ ప్రయత్నం చేస్తున్నారని, ఆయన వాక్కులకు భంగం కలిగించే విధంగా సీఐడీ పోలీసులు వ్యవహరించారని చంద్రబాబు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేసారని,మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసేటప్పుడు ఇది తప్పని సరి అని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సీఐడీ అధికారులు ఫోన్ సంభాషణలను కోర్టుకు సమర్పించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. చంద్రబాబును మాజీ ముఖ్యమంత్రికి హోదా కాదని,గౌరవం మాత్రమేనని ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి న్యాయమూర్తికి వివరించారు.చంద్రబాబు అరెస్ట్‌పై స్వీకరకు సమాచారం ఉందన్నారు.ఈ విషయంలో గవర్నర్‌కు మూడు నెలలలోపు సమాచారం ఇవ్వొచ్చునని తెలిపారు.సుధాకర్‌రెడ్డిని న్యాయస్థానం పలు ప్రశ్నలు వేసింది.సీఐడీకి న్యాయస్థానం వేసిన ప్రశ్నలకు పొన్నవోలు బదులు చెబుతుండగా చంద్రబాబు న్యాయవాది లూథ్రా అభ్యంతరం లేవనెత్తగా అందుకు న్యాయమూర్తి అంగీకరించలేదు. 2021లో కేసు పెడితే ఇప్పటి వరకు చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు ఎందుకు చేర్చలేదని సిఐడిని న్యాయమూర్తి ప్రశ్నించారు.రిమాండ్ రిపోర్టులో అన్ని అంశాలు చేర్చినట్లు పొన్నవోలు వివరించారు.చంద్రబాబును కనీసంగా 15 రోజులు రిమాండ్ ఇవ్వాలని పొన్నవోలు ఆదేశించారు.లంచ్‌బ్రేక్ తరువాత ఇరు పక్షాల వాదనలు ముగిసాయి.అ తరువాత తీర్పు రిజర్వు చేసినట్లు న్యాయమూర్తి ప్రకటించారు.ఆ వెంటనే చంద్రబాబు న్యాయవాది లూథ్రా,ఇతర న్యాయవాదులు బయటకు వచ్చేసారు.ఈ సందర్భంలో విజయసంకేతంగా వేలు చూపిస్తూ బయటకు వెళ్లారు. మరో పక్క కోర్టు ప్రాంగణంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేసి,బాబు కాన్వాయ్ దగ్గర బలగాలను మోహరించారు.దీంతో తీర్పు చంద్రబాబు అనుకూలంగానే ఉంటుందని, ఉండ దని అరెస్ట్ చేస్తారనే ఊహాగానాలు,భిన్నవాదనల నడుమ కోర్టు వెలుపల ఉత్కంఠ వాతావరణం ఏర్పడింది.సెక్షన్409కు వర్తించదని న్యాయవాదుల అభిప్రాయపడిందంటూ ఓ ప్రచారం చక్కర్లు కొట్టింది,అయితే ఈ విషయంలో కోర్టు స్పష్టత ఇవ్వలేదని కొందరు టిడిపి న్యాయవాదులే తెలిపారు.ఇక ఈ రోజు చంద్రబాబు కోర్టులో తన న్యాయవాది లూథ్రా వాదిస్తున్నా,పలు ప్రశ్నలకు ఆయనే న్యాయస్థానంలో వివరాలు తెలిపారు.పలు అంశాల్లో చంద్రబాబు కీలకంగా వాదించారు.ప్రభుత్వం తనను రాజకీయ కక్షలతో అరెస్ట్‌చేసిందన్నారు. సిఎంగా తానుండగా స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో అవినీతికి పాల్పడలేదన్నారు. ఆయన లంచ్‌బ్రేక్ సమయంలో తన కుమారుడు నారా లోకేష్ తోను,పార్టీ నాయకులు, న్యాయవాదులతో ఆయన చర్చలు జరిపారు.తనకు స్టేషన్ బెయిల్ లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.ఈ పరిస్థితుల నడుమ న్యాయస్థానం ప్రాంగణం దగ్గరలో టిడిపి నాయకులు మోహరించారు. సిఎం జగన్‌కు, సీఐడీకి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.న్యాయస్థానం వైపుకు దూసుకుని వస్తూ,పోలీసులతో వాగ్వాదానికి దిగారు.వారిని పోలీసులు గట్టిగానే నియంత్రించారు.ఈ పరిస్థితుల నడుమ కోర్టు తీర్పు వెలువరించే విషయంలో ఆలస్యం కావడంతో టిడిపి కార్యకర్తలు అసహనం వ్యక్తం చేసారు.కోర్టులో వాదనలు జరుగుతున్నప్పుడు ఆ కేసుతో సంబంధం లేని న్యాయవాదులను బయటకు వెళ్లిపోవాలని న్యాయమూర్తి విజ్ఞప్తిచేసారు. ఈ క్రమంలో దాదాపు 11గంటల ఉత్కంఠ తరువాత ఎసిబి కోర్టు న్యాయమూర్తి చంద్రబాబుకు జ్యూడిషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పారు.ఈ రోజు ఉదయం 8గంటల నుంచి రాత్రి ఎసిబి న్యాయమూర్తి తీర్పు ఇచ్చేవరకు నరాలు తెగిపోయే ఉత్కంఠ నెలకుంది.ప్రస్తుతం చంద్రబాబు పోలీసుల అదుపులో ఉన్నారు.

# వర్చువల్ భేటీ

చారు. నవంబరు 30వరకూ జీ20కి భారత నాయకత్వమే కొనసాగుతుందన్న అంశం ప్రస్తావించారు. బృందం అధ్యక్ష హోదాలో మరో రెండు నెలలు ఉండటం వల్ల మరిన్న కార్యకలాపాలు పూర్తి చేయొచ్చని ఆయన అభిలషించారు. గత రెండు రోజుల్లో మీరు మీ అభిప్రాయాలను వెల్లడించారని, మీ సూచనలు అనేకప్రతిపాదనలు అందించారని, వాటినినిశితంగాపరిశీలించి వేగవంతంచేయడం మాబాధ్యతగా భావిస్తున్నట్లు మోడీ చెప్పారు. జీ20 మరోసమావేశాన్నినవంబరులో నిర్వహించేందుకు మోడీ ప్రతిపాదించారు. ముగింపు సమావేశంలో అంగీకరించిన అంశాలను సమీక్షించుకోవచ్చని ఆయన అన్నారు. దానిపై ఎలా ముందుకు వెళాలనే అంశాన్ని భారత బృందాలు వివరిస్తాయని చెప్పారు. మీరంతా ఆ సమావేశంలో పాల్గొంటారని ఆశిస్తున్నట్లుమోడీ చెప్పారు.

దీనితో జీ20 శిఖరాగ్రసదస్సు ముగిసినట్లు ప్రటించారు. ముగింపు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా కొత్త ఆశలు చిగురించి శాంతి నెలకొనాలని ప్రార్థిస్తూ ఆయన ఒక సంస్కృత శ్లోకాన్ని చదివారు. ఆ తర్వాత గ్రూపు తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వాకు ప్రధాని నరేంద్రమోడీఅప్పగించారు. ఈమేరకు అధికారికంగా ఉన్న చిన్నపాటి సుత్తి తరహా గావెల్‌ను ఆయన చేతికి అందించారు. అనంతరం సదస్సు తీర్మానాలను ప్రధానిమోడీ చదివి వినిపించారు.

# రాజకీయ చాణక్యంలో చంద్రబాబుకు గట్టిదెబ్బ

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎసిబి కోర్టు సీమెన్స్ కుంభకోణంలో రిమాండ్‌కు ఆదేశించడం రాజకీయ చాణక్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు గట్టి దెబ్బ తగిలించింది.తన సొంత మామ ఎన్టీఆర్‌ను పదవిలోంచిదించి అది రాజకీయ కోణంలో జరిగిందనే దిశలో ప్రజావ్యతిరేక రాకుండా నిలుపుకున్న ఘనత చంద్రబాబుకు ఉంది. 1995లో ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్‌ను గద్దె దించి, ఆయన స్థాపించిన టిడిపి నాయకత్వాన్ని అందిపుచ్చుకున్న చంద్రబాబు ఈ సంక్షోభ పరిస్థితిని సమర్ధవంతగానే మ్యానేజ్ చేసుకున్నారు. ఆయనపై తనకు రాజకీయంగా ప్రత్యర్థి వైఎస్ జగన్మోహనరెడ్డి వేసిన అవినీతి పిటిషన్‌ను వైఎస్ తోనే సంప్రదించి విత్ డ్రాచేసుకున్నారు. ఆ తరువాత ఆయన తెలంగాణ లేని ఏపీలో సిబిఐ కేసులు ఎదుర్కోంటున్న ఆనాటి విపక్షనేతను నిండు సభలో ఏ-1అంటూ ఏద్దేవాచేసారు.చివరికి ఆయన సీమెన్స్ కేసులో జైలుకు వెళ్లాల్సి వచ్చింది.ఈ క్రమంలో గృహనిర్బంధం, ప్రత్యేక కోర్టులో పెట్టాలని చంద్రబాబు న్యాయవాదులు ఎసిబి కోర్టులో దాఖలుచేసిన పిటిషన్లపై వాయిదా రేపటికి పడింది.

# టిడిపి పిలుపు

అక్రమ అరెస్టు పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:10/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 521100
2nd Prize Rs.7000/- 08982
3rd Prize Rs.3500/-
02698 10537 18408 20620 22881
32173 40160 73192 74348 87068
4th Prize Rs.200/-
0328 0577 3006 3278 4185 4355 5848
6047 8132 8477
5th Prize Rs.100/-
1635 3798 4238 4744 5362 6528 6673
7430 7792 9295
6th Prize Rs.50/-
0264 1440 3803 4948 6351 7730 9495
0336 1578 3858 5248 6382 8104 9514
0381 1705 3980 5322 6420 8397 9625
0446 1707 4032 5529 6480 8421 9643
0455 1944 4181 5667 6788 8453 9694
0502 1985 4290 5728 6842 8500 9756
0670 2368 4312 5741 6885 8544 9825
0883 2407 4370 5744 6915 8738 9920
0898 2610 4548 5980 6931 8762 9954
0908 2836 4573 6051 7103 8913 9975
0913 3036 4583 6062 7335 8927
1015 3220 4676 6152 7360 9217
1105 3301 4793 6174 7365 9417
1284 3441 4840 6201 7421 9443
1421 3638 4878 6247 7495 9481

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 775136
2nd Prize Rs.7000/- 12777
3rd Prize Rs.3500/-
06595 08713 20609 20721 33662
69216 69897 75669 94775 95453
4th Prize Rs.200/-
0024 1212 1216 3344 4341 4777 5452
6979 8550 9542
5th Prize Rs.100/-
0749 2733 2925 4252 5261 5797 6451
6910 7136 9127
6th Prize Rs.50/-
0073 1407 3169 4578 6501 7890 9497
0183 1460 3183 4621 6514 7956 9584
0432 1583 3255 4820 6541 8131 9614
0434 1761 3378 4837 6682 8163 9636
0555 1764 3384 4863 6759 8733 9673
0563 2136 3757 4906 6839 8749 9830
0602 2255 3772 5140 7108 8771 9863
0751 2317 3809 5359 7332 8986 9926
0790 2443 4048 5391 7409 9017 9929
0876 2458 4116 5533 7421 9147 9980
0893 2483 4178 5681 7555 9165
0957 2513 4217 5692 7577 9364
0994 2628 4273 5953 7771 9366
1115 2989 4280 6088 7838 9409
1123 3141 4538 6437 7866 9436

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:10/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 797874
2nd Prize Rs.7000/- 51318
3rd Prize Rs.3500/-
01010 04166 04823 05134 06560
76291 76373 97739 97836 98891
4th Prize Rs.200/-
1343 1510 1938 3728 4531 4719 5939
8150 8782 9807
5th Prize Rs.100/-
1530 1962 3284 3380 3937 5177 5508
5753 6035 8987
6th Prize Rs.50/-
0103 1054 2042 3227 4541 7672 8530
0234 1077 2148 3266 4575 7949 8800
0302 1135 2182 3285 4647 7961 8846
0304 1140 2216 3486 4648 8036 8910
0323 1186 2233 3526 4764 8082 8931
0362 1200 2562 3656 4834 8195 9061
0436 1417 2589 3704 5526 8204 9144
0509 1507 2619 3716 5555 8220 9274
0530 1638 2660 3803 5952 8244 9442
0600 1645 2872 3831 6063 8305 9519
0626 1699 2909 4069 6892 8348
0668 1717 2918 4075 6898 8380
0696 1801 2995 4474 7028 8386
0971 1860 3099 4504 7267 8481
1014 1942 3203 4532 7603 8483

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 149783
2nd Prize Rs.7000/- 65787
3rd Prize Rs.3500/-
18732 33517 33901 69839 75257
77090 83591 86709 94947 97283
4th Prize Rs.200/-
2253 2618 2755 3114 3313 3728 5026
6594 7031 8738
5th Prize Rs.100/-
2443 2648 3678 4491 6416 6651 6973
7542 8579 9838
6th Prize Rs.50/-
0200 1712 3201 4585 5935 7443 8432
0204 1767 3249 4633 6014 7545 9073
0256 1847 3618 4679 6040 7549 9252
0548 2053 3761 4716 6144 7590 9337
0637 2082 3813 4916 6488 7634 9355
0684 2128 3911 4920 6562 7684 9565
0707 2284 3936 5131 6702 7694 9570
0711 2301 4026 5292 6778 7696 9688
0940 2468 4223 5322 6803 7700 9743
0979 2662 4301 5385 6926 7723 9777
0998 2698 4360 5420 6928 7770
1221 2731 4365 5532 7048 7907
1255 2817 4432 5680 7069 7928
1373 2965 4575 5807 7286 7939
1524 3010 4583 5928 7416 8384

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:10/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 239299
2nd Prize Rs.7000/- 51649
3rd Prize Rs.3500/-
04281 09735 18881 27713 41794
53777 56225 72274 72653 84497
4th Prize Rs.200/-
1940 3306 4053 5105 5638 5667 6015
6273 6716 8997
5th Prize Rs.100/-
0099 0231 1066 3441 4433 5138 5362
5927 9392 9532
6th Prize Rs.50/-
0039 1921 2850 4829 6727 7992 9414
0043 1936 2859 4882 6744 8117 9475
0193 1941 2877 4902 6799 8128 9510
0381 2048 2932 4928 6934 8353 9537
0455 2099 3119 4969 6972 8616 9588
0923 2291 3934 5092 7039 8745 9648
0925 2299 4139 5117 7235 8825 9731
0980 2331 4446 5223 7306 8893 9805
0987 2372 4473 5434 7366 8903 9828
1285 2377 4500 5766 7581 8917 9959
1312 2424 4645 5852 7584 8987
1345 2640 4688 6156 7766 9067
1374 2663 4763 6542 7789 9164
1414 2686 4775 6577 7810 9221
1703 2689 4803 6596 7896 9337

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 449460
2nd Prize Rs.7000/- 71667
3rd Prize Rs.3500/-
07532 32517 43795 44133 45739
48743 57418 64329 68473 81307
4th Prize Rs.200/-
0057 0954 1251 1734 2093 3580 4272
4323 4691 6014
5th Prize Rs.100/-
0984 1329 2459 3473 4643 4714 4716
5450 5607 6660
6th Prize Rs.50/-
0176 2146 3604 4807 6359 8041 9304
0248 2266 3609 5056 6360 8044 9487
0269 2519 3704 5141 6403 8222 9504
0283 2562 3711 5254 6438 8242 9517
0385 2622 3834 5259 6449 8308 9673
0482 2637 3872 5284 7039 8310 9705
0744 2883 3884 5357 7044 8338 9777
0817 2898 4008 5484 7128 8475 9781
0947 3156 4015 5653 7139 8644 9847
1004 3188 4016 5904 7183 9015 9878
1209 3198 4313 5960 7397 9059
1325 3239 4469 5997 7400 9078
1418 3247 4495 6049 7737 9172
1510 3467 4550 6075 7808 9200
2006 3554 4683 6131 7896 9286

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:10/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 611803
2nd Prize Rs.7000/- 88295
3rd Prize Rs.3500/-
00654 29032 58070 66165 79986
80711 81627 84951 89995 99988
4th Prize Rs.200/-
2073 3197 3265 3838 4872 5511 6643
8050 8311 9771
5th Prize Rs.100/-
1377 1542 3039 4598 5253 6548 6705
7241 8459 9489
6th Prize Rs.50/-
0295 1767 3188 4272 5549 7062 8552
0394 1957 3204 4376 5570 7323 8555
0395 2144 3276 4386 6441 7404 8633
0536 2196 3466 4400 6470 7441 8644
0642 2200 3476 4420 6478 7708 8927
0646 2295 3510 4499 6504 7752 8980
0684 2489 3734 4543 6679 7774 8988
0761 2565 3748 4719 6701 7777 9019
0830 2632 3891 4802 6756 7886 9205
0840 2682 4007 4878 6776 7899 9674
0972 2876 4036 4956 6828 7958
1008 2998 4056 5015 6870 8022
1082 3013 4108 5096 6952 8324
1220 3145 4118 5142 6975 8345
1671 3183 4227 5499 7017 8513

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 351447
2nd Prize Rs.7000/- 43043
3rd Prize Rs.3500/-
18064 19445 37894 39310 48446
51382 73039 77463 82002 87675
4th Prize Rs.200/-
0853 3791 3807 5317 5465 7331 7420
7768 8188 8997
5th Prize Rs.100/-
0355 1132 2117 3060 4290 4733 6703
7203 8245 8299
6th Prize Rs.50/-
0075 1392 3352 4568 6995 8006 8998
0260 1794 3377 4730 7066 8135 9013
0328 1824 3484 4951 7139 8180 9034
0344 1896 3680 5087 7152 8353 9289
0403 2044 3718 5338 7167 8414 9312
0536 2194 3821 5517 7370 8419 9492
0570 2685 3826 5520 7592 8462 9685
0599 2702 3980 5867 7603 8501 9838
0603 2713 4115 6088 7709 8571 9878
0659 2749 4160 6295 7735 8605 9941
0727 2888 4319 6402 7827 8693
0763 2988 4327 6475 7851 8804
0965 2999 4333 6659 7867 8856
1235 3147 4402 6720 7909 8879
1283 3162 4539 6981 7929 8965

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:10/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 822221
2nd Prize Rs.7000/- 62627
3rd Prize Rs.3500/-
05329 16140 32851 34715 41541
66234 73876 83210 93837 98186
4th Prize Rs.200/-
1773 1862 2157 2427 4368 4960 7208
7907 8949 9106
5th Prize Rs.100/-
0685 1833 2117 3290 6041 6999 8256
8863 9700 9961
6th Prize Rs.50/-
0081 1186 2907 4318 5705 7686 8340
0143 1231 3028 4319 6043 7694 8630
0253 1450 3082 4326 6242 7704 8805
0301 1590 3326 4526 6303 7767 8841
0344 1678 3340 4574 6339 7776 8919
0373 1713 3359 4645 6459 7779 9226
0416 2052 3383 4759 6490 7783 9252
0446 2110 3525 4823 6572 7800 9709
0474 2295 3615 4955 6847 7807 9760
0634 2379 3664 4976 6936 7813 9963
0679 2457 3886 5101 7006 7941
0694 2506 3964 5164 7096 8056
0783 2650 3984 5231 7379 8204
0870 2679 4233 5453 7563 8228
1150 2811 4241 5560 7664 8286

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 865400
2nd Prize Rs.7000/- 38101
3rd Prize Rs.3500/-
03879 14000 17081 24243 35538
39127 60681 81091 97154 99842
4th Prize Rs.200/-
0037 0366 2231 5275 5776 7353 7398
8657 9181 9307
5th Prize Rs.100/-
1633 2625 3010 4251 4350 5778 7660
7681 9249 9675
6th Prize Rs.50/-
0099 1479 2795 4692 5788 7079 9446
0201 1527 3043 4739 5840 7091 9529
0332 1688 3082 4907 5849 7115 9599
0384 1782 3331 4939 5856 7534 9638
0416 1932 3375 5049 6132 7730 9669
0419 2025 3651 5052 6242 7876 9677
0444 2050 3749 5185 6331 7885 9756
0918 2057 3760 5228 6387 8013 9811
1037 2102 3866 5232 6482 8084 9864
1070 2283 3920 5287 6498 8490 9873
1073 2309 3969 5536 6578 8752
1075 2350 4098 5561 6938 8771
1353 2453 4186 5602 7010 9101
1396 2527 4336 5629 7012 9272
1432 2564 4536 5757 7033 9342

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:10/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 417641
2nd Prize Rs.7000/- 96983
3rd Prize Rs.3500/-
17320 17947 28438 39216 39616
41830 52700 63910 85497 96131
4th Prize Rs.200/-
1156 1591 2823 3166 3377 3546 6790
7164 8254 9864
5th Prize Rs.100/-
0655 2085 3645 4094 4186 5551 6044
6260 7368 9535
6th Prize Rs.50/-
0030 1578 3547 4658 5854 7802 9102
0049 1601 3615 4670 5910 7857 9110
0222 1797 3624 4685 6043 7937 9418
0328 2052 3715 4800 6158 7944 9526
0394 2182 3735 4817 6316 8069 9539
0627 2290 3769 4915 6401 8123 9629
0689 2495 3879 4917 6691 8250 9664
0784 2808 3893 5112 6920 8344 9855
0881 2812 4034 5132 7067 8634 9964
0935 3031 4092 5263 7116 8664 9989
0980 3133 4162 5351 7167 8885
1001 3197 4297 5492 7208 8900
1065 3272 4399 5626 7383 9033
1315 3434 4519 5642 7436 9049
1463 3470 4614 5656 7530 9091

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 262936
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
16501 27698 38768 49541 51595
62448 73229 73772 84272 95321
4th Prize Rs.200/-
2123 2199 4444 6138 7122 7145 9222
9447 9700 9852
5th Prize Rs.100/-
0483 1576 3176 3656 4482 4908 6266
6801 7907 8027
6th Prize Rs.50/-
0021 1615 3600 4997 6004 7230 9478
0052 1704 3607 5088 6005 7288 9539
0136 1994 3753 5184 6010 7480 9661
0240 2231 4046 5185 6014 7606 9696
0305 2261 4082 5286 6129 8004 9789
0326 2266 4154 5327 6163 8238 9793
0476 2350 4307 5340 6473 8257 9801
0588 2626 4336 5410 6502 8334 9804
0707 2945 4362 5509 6548 8394 9851
0920 2951 4495 5516 6614 8466 9979
1067 3079 4552 5623 6769 8488
1095 3299 4642 5711 6907 8492
1162 3497 4721 5836 6994 8744
1183 3517 4924 5856 7047 9439
1262 3557 4967 5857 7094 9449

# కోర్టు నిర్ణయం ఎలా ఉన్నా చంద్రబాబుకే మా మద్దతు

## చట్టాలు సరిగా పనిచేస్తే బెయిలుపై ఉన్నవారు పాలించ లేరు: పవన్



**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయవ్యవస్థ నిర్ణయం ఎలా ఉందనే విషయంపై తానేమి వ్యాఖ్యానించానని, చంద్రబాబు నాయుడు వంటి నిబద్ధత, నిజాయితీ కలిగిన నేతకు చివరికి మంచి జరుగుతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. నిజం నిలకడపై తెలుస్తుందన్నారు. ప్రస్తుతం జగన్ విదేశాలకు అవినీతి సొమ్మును దాచుకోవడానికి వెళ్లాడన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్ళినా, ఆయన నిజాయితీపరుడని,తన మద్దతు ఆయనకేనన్నారు.మంగళగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో గొడవ జరిగి, ప్రభుత్వం తనపై దాష్టీకాన్ని ప్రదర్శించినప్పుడు తమకు మద్దతు తెలిపారు.మన కోసం ఒక వ్యక్తి నిలబడినప్పుడు, తిరిగి ఆ వ్యక్తి కోసం నిలబడటం సంస్కారం అన్నారు.అందుకే చంద్రబాబుకు తమ మద్దతు ఉంటుందన్నారు.జగన్ ప్రభుత్వం రాజకీయాలను మరో స్థాయికి తీసుకుని వెళ్లిందన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలను అధికార పార్టీనే సృష్టిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజకీయాలు ప్రశాంతంగా ఉంటాయని ఎప్పుడు అనుకోవద్దు అన్నారు.కోనసీమ జిల్లా వారాహి యాత్రపై దాడిచేసేందుకు 2వేలమంది నేరగాళ్లను దించారన్నారు. తణుకు,భీమవరంలో వారాహి యాత్రపై దాడి చేసేందుకు ప్రయత్నించారు.చట్టాలు సరిగ్గా పనిచేయనందునే బెయిల్‌పై వచ్చిన వారు పాలన చేస్తున్నారన్నారు. రాత్రి నన్ను పోలీసలు అడ్డుకున్నారన్నారు.అప్పుడు నేనేం చేయాలన్నారు. అందుకే నడి రోడ్డుపై కూర్చున్నా, వైకాంగ్రెస్ పార్టీ నేతలు యుద్ధం కోరుకుంటున్నారన్నారు,తాము అన్నింటికి సిద్ధమే! అన్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో ఆదివారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. వారం రోజుల వ్యవధిలో మూడవసారి భారీ వాన లు పడడంతో ట్రాఫిక్ వ్యవస్థకు ఇబ్బందులు తప్పలేదు. ఆదివారం నాడు సెలవుదినం అయినప్పటికీ అత్యవసరపనుల మీద రోడ్లపై వచ్చిన వారు వర్షం ధాటికి తలెత్తి న ట్రాఫిక్ జాంలో చిక్కుకున్నారు. వాహనదారుల ఇక్కట్లను తొలగించేందుకు, ప్రజల అవస్థలను దూరం చేసేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు కొంతమేరకే ఫ లితాలు ఇవ్వడం గమనార్హం,

హైదరాబాద్ మహా నగరాన్ని మరోసారి వర్షం ముంచెత్తింది. ఈ ఏడాది జూలై నెల తరువాత ఆగస్టు నెలలో చినుకుజాడే లేకుండా పోగా సెప్టెంబర్ మొదటి వారం లో వాతావరణ విభాగం అధికారుల అంచనాలను నిజం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వానలు కురవడం తెలిసిందే. ఈ నెల నాలుగు, ఐదవ తేదీల్లో రెండు రోజుల పాటు భారీవానలు దంచికొట్టడం విదితమే. వర్షాకాలానికి తోడుగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజాము నుండి ప లుచోట్ల వర్షాలు కురవగా హైదరాబాద్‌లో మాత్రం సాయంత్రం ఐదు గంటల నుంచి వానలు మొదలయ్యాయి. భారీ వర్షం ధాటికి రహదారులపై వరదనీరు భారీగా చే రడంతో ట్రాఫిక్ జాంలు తలెత్తి వాహనాలు ముందుకు సాగడం కష్టమయ్యింది. బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల జంట నగరాలతో పాటు శివార్లలో సాయంత్ర ం వేళ మొదలైన వర్షం గంట వ్యవధిలోనే అన్ని ప్రాంతాలలో భారీగా మారడంతో అనేక రోడ్లు ఏర్లుగా మారాయి. భారీ వర్షం వల్ల అనేక చోట్ల కాలనీలలో వరద నీరు చేరగా పలుచోట్ల వరదనీరు ముంచెత్తి ఇళ్లను ముంచేశాయి. భారీ వర్షం ధాటికీ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ట్రాఫిక్ వ్యవస్థకు ఇబ్బందులు తలెత్తాయి. నగరంలోని అఫ్జల్‌గంజ్, ఉస్మాన్‌గంజ్, మోజంజాహీ మార్కెట్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, పంజగుట్ట, సనత్‌నగర్ మార్గం, అఫ్జల్‌గంజ్ కోఠి, ముషీరాబాద్ మీదు గా సికింద్రాబాద్ మార్గం, దిల్‌సుక్‌నగర్, కోఠి, మోజంజాహీ మార్కెట్, సనత్‌నగర్, సికింద్రాబాద్ బాలానగం మార్గాలు వర్షం వల్ల ఒక్కసారిగా కూనారిల్లాయి. ఇదే సమయంలో వివిఐపిలు, ఐటి కంపెనీలు ఎక్కువగా వుండే మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ప్రాంతాలలోనూ వర్షం ధాటికి వరద నీరు రోడ్లను ముంచెత్తింది. దీంతో పాటు మొహదీపట్నం, గచ్చిబౌలి, లింగంపల్లి మార్గం సైతం పూర్తిగా జలమయమయ్యింది. ఈ ఏడాది వర్షాకాలం మొదలైన తరువాత గత జూలై నెలలో కొన్ని రోజుల పాటు వరుసగా వానలు కురవడం తెలిసిందే. దీని తరువాత ఆగస్టు నెలలో వానల జాడలేక పోగా ఎండలు సుర్రుమని వేసవి కాలాన్ని తలపించాయి. నెల రోజుల తరువాత సెప్టెంబర్ నెలలో ఇప్పుడు మరోసారి వానలు దంచికొడుతుం డడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కాగా ఈ వానల గురించి వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించడం, ప్రజలు అవసరం అనుకుంటేనే బయటకు రా వాలని పోలీసులు కోరడం జరుగుతున్నా కార్యాలయాలకు వెళ్లిన వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు, వ్యాపార వర్గాలు, కూలీలు, తప్పనిసరిగా బయటకు రావాల్సి వుం డడంతో వీరంతా ట్రాఫిక్ జాంలో ఇరుక్కు పోయారు.

## వారం - వర్జ్యం

**11-9-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా.11.52; పుష్యమి రా.8.00
వర్జ్యం లేదు
దుర్ముహూర్తం: మ.12.28-1.17
మరల మ.2.55-3.44
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం సాధారణంగా వుంటుంది. చిన్న చిన్న అవసరాలకు అధికంగా శ్రమించాల్సి వస్తుంది. మిత్రులతో విభేదాలు.

**వృషభం:** కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. అతి ముఖ్య వ్యవహారాలు సానుకూలం. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు.

**మిథునం:** రచనా వ్యాసంగం పట్ల ఆసక్తి. హోదాను పెంచే ఒక సంస్థలో సభ్యత్వం తీసుకుంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం:** చేబదుళ్లను అధికంగా చేస్తారు. కుటుంబంలో ఇతరుల జోక్యం అప్రశాంత వాతావరణానికి కారణమవుతుంది.

**సింహం:** ఇష్టం లేకపోయినా కొన్ని కార్యక్రమాలు చేపడతారు. ఉన్నతాధికారుల కోసం బహుమతులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** ఉన్నతాధికారుల మెప్పు సాధిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా ఆధికత్యను కలిగి వుంటారు. ఆరోగ్య సమస్యలు ఉంటాయి.

**తుల:** శుభ వార్తలు అందుకుంటారు. వ్యక్తిగత హోదా పెంచుకునే ప్రయత్నాల్లో స్వల్ప అభివృద్ధి సాధిస్తారు.

**వృశ్చికం:** దైవ చింతన కలిగి వుంటారు. జీవిత భాగస్వామితో భేదాభిప్రాయాలు రూపు మాపేందుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** కాంట్రాక్టుదారులకు శ్రమ మీద ఫలితాలు సానుకూలం. కుటుంబ వాతావరణం అనుకూలం.స్వల్ప ధన లాభం.

**మకరం:** యదార్థవాది లోక విరోధి అన్న నానుడి మీ అనుభవంలోకి వస్తుంది. ఔదార్యం కలిగిన వ్యక్తిగా పేరు తెచ్చుకుంటారు.

**కుంభం:** అదృష్టానికి దగ్గరగా రోజులు నడుస్తున్నట్లు భావిస్తారు. ఇ-మెయిల్స్ మొ॥ సకాలంలో సరిచూసుకోవడం మంచిది.

**మీనం:** ఆర్థిక పురోగతి బాగుంటుంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం బ్యాంకు రుణాలు మంజూరు. ప్రజా సంబంధాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సామూహిక నిరాహార దీక్షలు



దీక్షల్లో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**అమరావతి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని , టిడిపి అధ్యక్షుడు, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున సామూహిక నిరాహార దీక్షకు దిగారు..నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. రాష్ట్రప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని, రాక్షస పాలనకు వ్యతిరేకంగా ప్రజాక్షేత్రంలో ఎండగట్టడాన్ని జగన్‌రెడ్డి జీర్ణించుకోలేక కక్షసాధింపు చర్యలకు దిగారని దుయ్యబట్టారు.. తన అవినీతి మరకను ఇతరులకు అంటించేందుకు పన్నిన కుట్రలో భాగమే చంద్రబాబు అక్రమ అరెస్టు అని నిరసించారు.. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్ల అవినీతి పాల్పడటంతోపాటు 16 నెలలు జైలు జీవితం గడిపిన వ్యక్తి ఈ సైకో జగన్ అని మండిపడ్డారు.. చంద్రబాబుపై అవినీతి మరక అంటించాలనే వైఎస్సార్సీ కుట్రలు ఫలించబోవని హెచ్చరించారు. చంద్రబాబు దంపతుల పెళ్లిరోజున ఇబ్బందుకు గురిచేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. పలు నియోజకవర్గాల్లో టిడిపి శ్రేణులు చేపట్టిన సామూహిక నిరాహార దీక్షలను పోలీసులు అడ్డుకున్నారు. పలువురు నేతలను గృహనిర్బంధం చేశారు. మరికొందరిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పలు జిల్లాల్లో 144సెక్షన్ పేరుతో గృహనిర్బంధాలు చేశారు.. రాజమహేంద్ర వరంలో నేతలు ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను అరెస్టు చేసి కోరుకొండ పోలీసు స్టేషన్‌కు తరలించారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరు నాగేశ్వరరావును అరెస్టు చేసి వలేటివారిపాలెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. విశాఖ ఎంవిపి కాలనీలో టిడిపి నేతల నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేసి తెలుగు మహిళలను వాహనాల్లోకి ఎక్కించి పోలీసు స్టేషన్‌కుతరలించారు. బాపట్లలో శాంతియుతంగా నిరసన చేపడుతున్న టిడిపి నాయకులను అదుపులోకితీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. చీరాలలో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ, ధర్నా చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంఎం కొండయ్యను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. రామచంద్రాపురం ఇన్‌చార్జి రెడ్డి సుబ్రమ్మణ్యంను అరెస్టు చేసిపోలీసు స్టేషన్‌కు పంపారు. గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును అరెస్టు చేసి విజయవాడ వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. విజయవాడలో మాజీ మంత్రి కొల్లు రవీంద్రను గుణదల పోలీసుస్టేషన్‌కు మాజీ మంత్రులు పల్లె రాఘునాథరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిలను విజయవాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, గణబాబు, వెగుళ్ల జోగేశ్వరరావు, డోలా బాల వీరాంజయస్వామి, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, పత్తిపాటి పుల్లారావు, కన్నాలక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు, భూమా అఖిల ప్రియ, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,పార్లమెంట్ అధ్యక్షుడు జీవి ఆంజనేయులు, గొల్లా నరసింహయాదవ్, బికె పార్థసారధి,బిటి నాయుడు, మల్లె రాజశేఖర్ గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, నియోజకవర్గ పరిశీలకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శాసనాలద్వారా శ్రీవారి వైభవం విశ్వవ్యాప్తం

### సాధు సుబ్రమణ్యశాస్త్రి వర్ధంతిలో టిటిడి ఛైర్మన్ భూమన

**తిరుమల, సెప్టెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలోని శాసనాలను అనువదించి ఆలయ చరిత్రను, స్వామివారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహానీయుడు సాధుసుబ్రమణ్యశాస్త్రి అని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. శ్రీవారి ఆలయ చరిత్ర ఉన్నంతవరకు ఆయన చిరంజీవిగా నిలుస్తారన్నారు. ఆదివారం సాధుసుబ్రమణ్యశాస్త్రి 42వ వర్ధంతి సందర్భంగా అన్నమాచార్య కళామందిరంలో జరిగిన కార్యక్రమానికి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హాజరయ్యారు. టిటిడిలో చిన్నస్థాయి ఉద్యోగిగా ఉంటే వెయ్యికి పైగా శాసనాలను వెలికితీసి పరిష్కరించిన గొప్ప వ్యక్తి శాస్త్రిఅని చాటిచెప్పారు. అన్నమయ్య రచించిన 32వేల సంకీర్తనల్లో 12వేల సంకీర్లనలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇందులో అధికభాగం సంకీర్తనలను శాస్త్రి పరిష్కరించి సమాజానికి అందించినట్లు ఆయన వివరించారు. అలాంటి మహానుభావునితో పాఠశాల చదివేరోజుల్లోనే పరిచయం కావడం తన అదృష్టమని అన్నారు. సాధుసుబ్రమణ్యశాస్త్రి వెలికి తీసి పరిష్కరించిన శాసనాలు పుస్తకాలను పిల్లలు, పెద్దలుకూడా చదవాలని కరుణాకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, శాస్త్రికుమార్తె గిరిజ, మనవడు, జడ్జి మూర్తి, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## దేవుని కృపతోనే భక్తులకు మరోసారి సేవచేసే భాగ్యం

### టిటిడి బోర్డుసభ్యుడు కృష్ణమూర్తి వైద్యనాథన్



**తిరుమల, సెప్టెంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ దేశవిదేశాల నుండి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించే అవకాశం మరో సారి దేవుడే కల్పించాడని టిటిడి బోర్డు సభ్యుడు కృష్ణమూర్తి వైద్యనాథన్ తెలిపారు. 53వ టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుల్లో ఒకడైన ఆయన ఆది వారం ఉదయం దేవునిచెంత సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వారాతో ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

## దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతదే!

### ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ పిలుపు



విద్య వైజ్ఞానిక సదస్సులో ప్రసంగిస్తున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్

**తిరుపతి(విద్య) సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** భారతదేశాన్ని మతోన్మాదం పేరుతో విభజించి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్న వారి నుండి,అలాగే పెట్టుబడిదారులు,సామ్రాజ్యవాదుల నుండి పరిరక్షించుకోవాల్సి న బాధ్యత నేటి విద్యార్థులు,యువతపై ఉందని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ స్పష్టంచేశారు.స్థానిక బైరాగిపట్టెడలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్ నందు ఈనెల 8వ తేదీ నుండి జరుగుతున్న రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక తరగతులలో భాగంగా పిడిఎస్‌యు రాష్ట్ర నాయకురాలు అభిశ్రీ అధ్యక్షతన ఆది వారం జరిగిన 'జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు' అనే అంశం కార్యక్రమానికి ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.నేడు ఢిల్లీలో జరుగుతున్న జి-20 సదస్సు అంతకుముందు జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సు, జి-7 దేశాల సదస్సులన్నీ ప్రపంచంలోని మార్కెట్లపై ఆధిపత్యం కోసం మాత్రమే సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఆయా దేశాల్లోని పేద, బడుగు బలహీన వర్గాలు, విద్యార్థులు,నిరుద్యోగులు,రైతులు,కార్మికుల గురించి ఆలో చించడం లేదని వాపోయారు. మన దేశం నేడు ధనిక-పేద అనే రెండు వర్గాలుగా విడిపోయిందని అన్నారు.పాలకులు దేశంలో అంబానీ,అదానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ కార్మికులు, రైతులు,ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేస్తున్నారని మండిపడ్డారు. పాలకులు తమ స్వలాభం కోసం ప్రజల ముందుకు తెస్తున్న చట్టాలు,నినాదాలను వాటి వెనుక ఉన్న ఉద్దేశాలను అర్థం చేసుకోవాలన్నారు.ప్రపంచ దేశాల్లో ఎటు చూసినా ఆర్థిక పతనం కళ్ల ముందు కనిపిస్తోందన్నారు.రానున్న కాలాల్లో అది మరింత తీవ్రమై సంక్షోభాలకు దారితీస్తుందని తెలిపారు.

ఈ నేపథ్యంలో విద్యార్థులు చైతన్యవంతులుగా లౌకిక,ప్రజాస్వామ్యవాదులుగా స్పందించాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో కర్ణాటక విద్యార్థి సంఘటన రాష్ట్ర నాయకులు మనోజ్ ఆజాద్ సోషల్ మీడియా ప్రభావం- ఫలితాలు- యాప్స్ ప్రయోగాలు- సద్వినియోగం పద్ధతి గురించి ఆయన విపులంగా విశదీకరించారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక సదస్సులు అనుకున్న దానికన్నా ఎక్కువ స్థాయిలో విజయ వంతం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈస్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. విద్య వైజ్ఞానిక సదస్సులు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహర్షి,రాష్ట్ర సహాయ కార్యదర్శిలు రాజేష్,నాని,కోశాధికారి మహేంద్రబాబు,జిల్లా అధ్యక్షుడు ధనశేఖర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికోసం విదేశానికి.. విగతజీవిగా స్వదేశానికి..

### ఒమన్ దేశంలో గుండెపోటుతో మృతి చెందిన మహిళ

### మృతదేహాన్ని స్వదేశానికి పంపిస్తున్న సేవాసమితి సభ్యులు


సరెళ్ల నాగవేణి (ఫైల్)

**అంబాజీపేట, సెప్టెంబరు 10, ప్రభాత వార్త:** ఆర్థిక సమస్యల నుండి గట్టెక్కడంతో పాటు, కుటుంబ సభ్యులు సుఖసంతో షాలతో గడపాలనే కోరికతో అయిన వాళ్లకు దూరంగా ఉపాధి కోసం పరాయిదేశం వెళ్లిన మహిళ గుండెపోటుతో మృతి చెందినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీ పేట మండలం ఇసుకపూడి గూటంవారిపేటకు చెందిన సరెళ్ల నాగవేణి (58) ఏడాదిన్నరక్రితం ఒమన్ దేశంలోని మస్కట్‌కు ఉపాధికోసం వెళ్లింది. ఈ నెల 5న ఆమెకు గుండెపోటు రావడంతో ఒమన్‌లోని బ్రదర్ అల్సమా సోహార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చినట్లు తెలిపారు. మస్కట్‌లోని ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవాసమితి సభ్యులు ఆస్పత్రి లాంచనాలు పూర్తిచేసి నాగవేణి మృతదేహాన్ని స్వదేశానికి పంపిస్తున్నట్లు మృతు రాలి కుమార్డు శ్రీనివాస్ తెలిపారు.మరో ఆరునెలల్లో మా అమ్మ ఇంటికి వస్తుందని ఎదురు చూస్తున్నామని, ఇలా జరుగుతుందని అనుకోలేదని మృతురాలి కుమారుడు శ్రీనివాస్ తెలిపాడు.

ఆరేళ్ల క్రితం తొలిసారి మా అమ్మ ఒమన్ దేశం వెళ్లి తిరిగివచ్చిందని, రెండేళ్ళు ఇంటి వద్దే ఉందని, మరోసారి మస్కట్ వెళితే ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని కుటుంబ సభ్యుల అంగీకారంతో మరోసారి వెళ్లిందని అతను తెలిపారు.నాగవేణి మృతదేహం ఆదివారం రాత్రి ఇసుకపూడికి చేరుకుంటుందని తెలిపారని, తన తల్లి మృతదేహం స్వదేశం వచ్చేందుకు కృషి చేసిన మస్కట్‌లోని ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవాసమితి సభ్యులకు రుణపడి ఉంటామని శ్రీనివాస్ తెలిపాడు.దీంతో ఇసుకపూడి గూటంవారిపేటలో విషాదచాయలు అలుముకున్నాయి.నాగవేణి మృతదేహం రాకకోసం ఆమె కుటుంబ సభ్యులతో పాటు,గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

# సహకారరంగంలో కంప్యూటీకరణకు ప్రాధాన్యం

- ప్రతి రైతు భరోసా కేంద్రానికి ఒక్కో ప్రాథమిక సహకార పరపతి సంఘం
- స్థిరమైన వాణిజ్య వ్యవస్థగా సహకార బ్యాంకింగ్
- సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో సంస్కరణలు: సిఎం జగన్



**విజయవాడ. సెప్టెంబరు10, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలమైన సహకార సంఘాలన్నింటిని కంప్యూటీకరణ చేసే సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగాన్ని అమలు చేస్తోంది.సహకార రంగా నికి పూర్వవైభవం తీసుకుని వచ్చే దిశలో పలు సంప్కరణలను చేపట్టింది.గ్రామాల్లో స్థిరమైన వాణిజ్య వ్యవస్థగాను రూపొందించే దిశలో ప్రభుత్వ కార్యచరణ చేపట్టింది.సహకార,మార్కెటింగ్‌శాఖ అధికార యంత్రాంగం నుంచి లభించిన సమాచారాన్ని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ వ్యవసాయ పరపతి సంఘాలను తీర్చిదిద్దుతుంది.ఆర్ధిక,వాణిజ్య అంశాలతో పాటుగా పాల ఉత్పత్తిదారుల పరస్పర సంఘ వ్యవస్థ,స్త్రీ స్వయం శక్తి సంఘాల నడుమ సహకార వ్యవస్థను నూతన విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలతో తీర్చిదిద్దాల్సి వుందని సీఎం జగన్ స్పష్టం చేసారు.తదనుగుణంగా ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేసారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సహకార బ్యాంకుల్లో అనూహ్యంగా సాంకేతిక వ్యవస్థ వినియోగం పెరగాలన్నారు. ఈ వ్యవస్థను సునాయాసంగా వినియోగించుకునే దిశలో రైతులకు అవగాహన కలిగించాలన్నారు. సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్,డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు సహకార రంగాల్లోను, సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. సహకార వ్యవస్థను బలోపేతం చేసి, సమర్ధవంతంగా నడపడానికి యాజమాన్య విధానాల్లో ఎన్ఎబీసీఓఎన్ఎస్ సిఫార్సులకు అనుగుణంగా చర్యలను చేపడతామని తెలిపారు. ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి మూడు రైతు భరోసా కేంద్రాలకు ఒక పిఏసిఎస్ ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయం, బ్యాంకింగ్, ఆర్థిక,అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచించారు.బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని సూచించారు.బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఏపీపీఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకుని వచ్చే చర్యలు అమలు చేసారు..పీఏసీఎస్‌ల్లో కుడా మూడింట ఒక వంతు మంది వృత్తినిపుణులును తీసుకుని రావాలన్నారు. తదనుగుణంగా వచ్చిన సిఫార్సులన్నింటిని ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు.ఇందుకు అనుగుణంగా చట్ట సవరణకు అనుమతినిస్తున్నట్లు సిఎం జగన్ వెల్లడించారు. పిఏసిఎస్‌ల్లో క్రమం తప్పకుండా నిపుణులైన వారితో ఆడిటింగ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు సిఎం జగన్ తెలిపారు.ఈ నివేదికల్లో వ్యత్యాసాలు కనిపిస్తే ఏం చేయాలన్న దానిపై కుడా కార్యచరణను చేపట్టాలన్నారు. డిసిసిబిల్లో మెరుగైన పనితీరు ఉండాలన్నారు. డిసిసిబిల నుంచి చక్కగా రుణాలను అందించాలన్నారు. ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి సాయాన్ని అందిస్తున్న క్రమంలోనే వారికి మరింత వెన్నుదన్ను నిలిచేదిశలో వ్యవసాయ సహకార పరపతి సంఘాలను తీర్చిదిద్దాల్సి వుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ దిశలో చేపట్టిన కార్యచరణ వేగవంతం కావాలన్నారు. వాణిజ్యబ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో నూతన సాంకేతిక ఆవిష్కరణలు జరగాల్సి వుందన్నారు.సహకారబ్యాంకింగ్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకుని వస్తోంది.పరపతి పరిధి సైతం మీరిపోయి పూర్తిగా మూతపడిన పీఏసీలతో పాటు,నష్టాల్లో మునిగి తేలుతున్న జిల్లా సహకార బ్యాంకులకు పూర్వ వైభవం తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.అందుకు అనుగుణంగా ప్రభుత్వం నూతన కార్యచరణ ప్రణాళికను చేపట్టింది.ఈ ప్రణాళిక అమలు లైసెన్సు రద్దు స్థాయికి దిగజారిన సహకార బ్యాంకులకు నూతన ఉత్తేజం తీసుకుని వచ్చిందివ్యవసాయం ,అనుబంధ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు దన్నుగా నిలిచే విధంగా పలు మార్గదర్శకాలను అధికారులకు అవసరమైన సిఎం జగన్ సూచించారు. గ్రామాల్లో సహకార పరపతి సంఘాలను బలోపేతం చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఆప్కాబ్ పరిధిలో శక్తివంతంగా ఉన్న జిల్లా సహకారబ్యాంకులతో పాటుగా,దాదాపుగా నిర్వీర్యమవుతున్న బ్యాంకులకు పూర్వవైభవాన్ని తీసుకుని రావాల్సి వుంది.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.గతంలో అధికారులు అందించిన నివేదికలను అనుసరించి 45శాతం పిఏసిఎస్‌లు పూర్తిగా నష్టాల్లోఉన్నాయని 49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిందని గుర్తించామ న్నారు. అధికారులు ఈనివేదికలకు అనుగుణంగా ఎటువంటి చర్యలు తీసుకున్నది,తాజా పరిస్థితులపై కచ్చితమైన ప్రగతి నివేదికలు కావాలన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీదే అధికారం

### అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతా: వైవి సుబ్బారెడ్డి

**అద్దంకి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** రానున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్సీ తిరిగి మరోసారి అధికారంలోకి రానున్నదని, రాష్ట్ర నాయకులు టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అదివారం బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలో వైవి సుబ్బారెడ్డి పర్యటించారు. అద్దంకి, కొరిశపాడు మండలాల్లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలలో వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. మేదరమెట్లలో జరిగిన బహిరంగ సభలో వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి మరొమారు అధికారంలోకి రాబోతుందని ఆయన వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన పార్టీ కేడర్‌కు, నియోజకవర్గ ప్రజలనుకోరారు. పార్టీ కార్యకర్తలకు తాను అండగా వుంటానని, అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో వున్నఅభివృద్ధి పనుల విషయమై సత్వరమే అవి పూర్తి చేసేందుకు కూడ తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సభలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణ చైతన్య నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మారం వెంకారెడ్డి, నియోజకవర్గంలోని పలు ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, ఈ సభలో పాల్గొన్నారు.

## సిఐడి కాదది.. జెపిఎస్ జగన్ ప్రైవేట్ సైన్యం

### పిచ్చి పరాకాష్టకు చేరినప్పుడే ఈ దుశ్చర్యలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తీవ్ర విమర్శ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**తిరుపతి రవాణా, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జడ్ ప్లస్ భద్రత కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే రాష్ట్ర విచారణ సంస్థగా ఉండాల్సి న సిఐడి పోలీసు విభాగం పూర్తిగా జగన్ ప్రైవేట్ సైన్యంగా మారిందా? అనే అనుమానం కలుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన తిరుపతిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నేతలు హరినాథ్ రెడ్డి, రామానాయుడు తదితరులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల తాము రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పూర్తి చేసుకున్న దరిమిలా రాష్ట్రంలో సాగుతున్న నియంత పాలనా పోకడలు, ప్రజాకంటక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేసేందుకు సమాయత్తం అవుతున్నామని వెల్లడించారు. నియంత పోకడల్లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో చోటు చేసుకున్న రాజకీయ నేతల అరెస్టుల విషయాలు నిదర్శనాలు అన్నారు. అదే కడప జిల్లాలో ఎంపి, జగన్ రెడ్డి తమ్ముడైన అవినాష్ రెడ్డిని అరెస్టు చేసినందుకు వచ్చిన కేంద్ర విచారణ సంస్థ అయిన సిబిఐకి రాష్ట్ర పోలీసు యంత్రాంగం సహకరించక, లా అండ్ ఆర్డర్ సాకుతో డ్రామాలు ఆడిన తీరును ప్రజలు మరువలేదన్నారు. కర్నూలు జిల్లాలో ఒక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర సంస్థల భద్రత కలిగిన చంద్రబాబు నాయుడు విషయంలో రాష్ట్ర పోలీసు విభాగాలు వ్యవహరించిన పక్షపాత ధోరణితో రాష్ట్రంలో రాజ్యాంగం ఉందా..? అని రామకృష్ణ ప్రశ్నించారు. అంటే ప్రజలు పొరబాటున అధికారం ఇస్తే అడుగడుగునా దుర్వినియోగ పద్ధతులు అనుసరిస్తూ.. ప్రశ్నించే పార్టీల గొంతుకలను అనగదొక్కుతారా అనినిలదీసారు. పాలనలోని తప్పులను ఎత్తిచూపితే మీడియా, పారిశ్రామిక వేత్తలు, పార్టీల నేతలను బ్లాక్ మెయిల్ బెదిరింపులకు గురి చేయడం జగన్ రెడ్డికి తగదని హితవుపలికారు. లోకేష్ పాదయాత్ర చేస్తే రాక్షసంగా అడ్డుకునే కుట్రలు చేస్తున్న జగన్ రెడ్డిని కూడా 2019కి ముందు ఇలాగే చేసి ఉంటే పాదయాత్ర చేసి ఉండేనా అని ప్రశ్నించారు.

ఇంగితం లేకుండా పాలన సాగిస్తున్న జగన్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని రామకృష్ణ జోస్యం చెప్పారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో కొందరి వింత విధానాలు చూస్తుంటే రక్షణ విభాగాల పరువును తీస్తున్నారని మండిపడ్డారు. అందుకే అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు, ప్రజా పోరాట సంస్థలు, మేధావులను కలుపుకుని ఇకపై నిరంతర పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, జిల్లా చిన్నం పెంచలయ్య, కె. రాధాకృష్ణ, నగరకార్యదర్శి జె విశ్వనాథ్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కె. శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండవరోజూ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో టిడిపి నేతల ముందస్తు గృహనిర్బంధాలు

**తిరుపతి, సెప్టెంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు అరెస్టుచేయడంతో దీనికి నిరసనగా ఆదివారం రిలేనిరాహారదీక్షలకు పార్టీ అధిష్టానం ఆదేశించింది. అయితే తొలిరోజు తరహాలోనే ఆదివారం కూడా జిల్లావ్యాప్తంగా పార్టీ కేడర్ నేతలు, తెలుగు తమ్ముళ్లను పోలీసులు ముందస్తుగా గృహనిర్బందాలు చేశారు. దీంతో రిలేనిరాహారదీక్షలు కూడా స్పందన లేకపోయింది. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రి చంద్రబాబుకు న్యాయ స్థానం రిమాండ్ ఆదేశించడంతో జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆందోళనలు, నిరసనలు చేయకుండా 144 సెక్షన్ అములు చేస్తున్నారు.

## ఆత్మహత్యల నిరోధక దినోత్సవం సందర్భంగా సెమినార్లు, ప్రదర్శనలు



ఆత్మహత్యల నిరోధక దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సులో డాక్టర్ అమోధ్య

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో ఆత్మహత్యలకు నిరోధక దినోత్సవం సందర్భంగా సెమినార్లు ప్రదర్శనలను వివిధ సామాజిక, స్వచ్ఛంధ సేవా సంస్థలు నిర్వహించాయి.ఈ సందర్భంగా ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్బులో మానసిక చికిత్సా లయం ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ సూసైడ్ ప్రివెన్షడే సెమినార్‌లో ఆ సంస్థ అధినేత డాక్టర్ అమోధ్య మాట్లాడుతూ ప్రతి ఏటా ఆత్మహత్యలకు పాల్పడే వారి సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు.ఆత్మహత్యలకు పాల్పడే వారిలో స్త్రీల కంటే పురుషులే ఎక్కువ న్నారు. ఆత్మహత్యలకు పాల్పడేవారిలో రైతులు, యవ్వనస్థులు,ముఖ్యంగా 13-19ఏళ్లవారు అధికంగా ఉంటు న్నారన్నారు, ఆత్మహత్యలకు పాల్పడే వారిలో వృద్ధుల సంఖ్య అధికమేనన్నారు. ఆత్మహత్యలకు కారణాలు అన్వేషించి, నివారణకు చర్యలు చేపట్టాల్సి వుందన్నారు.

ఆత్మ ప్రేరేపితంగా ప్రమాదక పరిస్థితుల్లో వున్న వారిని గమనిస్తే వారికి కౌన్సిలింగ్ మందుల ద్వారా వారి ఆలోచనల్లో మార్పు తీసుకుని రావచ్చునన్నారు. డాక్టర్ కాజా మానస తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.

-విల్సన్ మైజ్నర్

# పెరిగిన భారత్ ప్రతిష్ట

భారత్ అధ్యక్ష స్థానంలో నిర్వహించిన జి20 దేశాలకూటమి లక్ష్యాలను ఛేదించింది. ప్రపంచదేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, శాంతి సుస్థిరత, సామరస్య మైత్రికి సహకరించుకోవాలని కూటమి పెద్దలునిర్ణయించారు. అంతేకాకుండా మెజార్టీ దేశాలు ఏకగ్రీవంగా ఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం భారత్‌కు ప్రతిష్టాత్మకమనే చెప్పాలి. ఏదేశ ప్రాదేశిక స్వరూపాన్ని అయినా ఇతరులు నిర్బంధంగా ఆక్రమించుకోజాలరని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించుకోవాలని, పరస్పరసహకారం దోరణిలో ముందుకుపోవాలని డిక్లరేషన్‌లో నిర్ణయించారు. అంతేకాకుండా పునర్వృత్తి విద్యుత్; స్వచ్ఛ విద్యత్‌ను రెట్టింపు చేయాలని,కర్బన ఉద్గారాలకు సమితి నిర్ణయించిన లక్ష్యాలు సాధించుకునేదిశగా సమిష్టికృషి అవసరమని చెపుతూ ఉగ్రవాదంపై రాజీలేని సమిష్టిపోరాటం కూడా అవసరమని ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. వచ్చే జి209 సమావేశం అధ్యక్షస్థానాన్ని బ్రెజిల్‌కు అప్పగించిన భారత్ గడచిన రెండునెలలుగా నిర్వహించిన జి20 నిర్వహణ సన్నద్ధ సదస్సులు ఈ రెండురోజుల కీలక సదస్సువిజయవంతం అయ్యేందుకు దోహదంచేసాయి. దీనితో అంతర్జాతీయంగా భారత్‌ప్రతిష్ట మరింత ఇనుమడించిందనడంలో ఎలాంటి సందేహంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ఆఫ్రికా ఖండంలోని 55 దేశాల కూటమి ఆఫ్రికన్ యూనియన్ పేరిట ఇపుడు జి20లో శాశ్వత సభ్యత్వం సంపాదించింది. ఇందుకోసం భారత్ అధ్యక్షతన జరిగిన షెర్పాల సమావేశం కీలక కృషిచేసిందనే చెప్పాలి. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన తొలిరోజు సదస్సులోనే ఆఫ్రికా కూటమిని జి20 కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించడంతో ఆదేశాలకు కొండంత బలం వచ్చినట్లయింది. సహజంగానేవనరులు అపారంగా ఉన్నా పేద దేశాల కూటమిగా పేరుపడిన ఆఫ్రికా కూటమి ఇపుడు సంపన్నదేశాల కూటమి అయిన జి20లో సభ్యదేశంగా నమోదయిందంటేనే అందరికీ ఆశ్చర్యం కలుగక మానదు. ఈ ఘనత మాదంటే మాది అని కొన్ని అగ్రరాజ్యాలు చెప్పుకుంటున్నాయి. వాటిలో చైనా ముందువరుసలో ఉంది. చైనా ఇపుడు ఆఫ్రికా కూటమి ప్రధాన ఆర్థిక భాగస్వామిగా తయారయింది. ఈకోణం నుంచి చూస్తుంటే చైనా తానే పెద్దన్నగా వ్యవహరించి చేశానని చెప్పుకోవడం పెద్ద ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఈ శాశ్వత సభ్యత్వానికి ముందునుంచి పావులు కదిపింది మాత్రం భారత్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. దక్షిణాదిప్రపంచం సమస్యలు, సవాళ్లపైనే ఎక్కువ దృష్టిసారించి వాటిని అంతర్జాతీయ వేదికలపై తరచూ ప్రస్తావిస్తోంది. ప్రత్యేకించి ఆఫ్రికా ఖండం ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించింది. ఇకపై 55 దేశాలు ఈ కూటమిలో పూర్తి సభ్యత్వాన్ని పొందగలుగుతున్నాయంటే అది భారత్ పోషించిన పెద్దన్న పాత్రేనని చెప్పకతప్పదు. అమెరికాయే కాకుండా ఐరోపా దేశాలు కూడా ఆఫ్రికాలో పెట్టుబడులకు మరింత ముందుకువస్తున్నాయి. రష్యా సైతం ఆఫ్రికా దేశాలకు ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. గల్ఫ్‌దేశాలు కూడా భారీ స్థాయిలో పెట్టుబడులుపెడుతున్నాయి. తుర్కియే అయితే విదేశీ గడ్డపై అతిపెద్ద మిలిటరీబేస్ సోమాలియాలో ఏర్పాటుచేసుకుంది. ఇజ్రాయిల్, ఇరాన్‌లు కూడా ఆఫ్రికా ఖండంలో తమ భాగస్వాముల కోసం తీవ్ర అన్వేషణలో ఉన్నాయి. ఆఫ్రికాలోని వనరులన్నింటినీ అగ్రరాజ్యాలు వినియోగించుకుంటూ తమను పక్కనపడేస్తున్నాయన్న భావన ఇపుడు ఆదేశాల్లో ఉంది. ఆఫ్రికా కూటమికి ఏడాదికి ఒకసారి రొటేషన్‌పద్ధతిలో అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. కొవిడ్ మహమ్మారి నేర్పిన గుణపాఠంతో ఇపుడు ఈ కూటమి దేశాలన్నీ ఒకే వేదిక పైకి వచ్చాయి. లిథియం ఇయాన్ బ్యాటరీలకు అవసరమైన కోబాల్ట్ ఖనిజం ఒక్క కాంగోలో మాత్రమే లభిస్తోంది. అటువంటి దేశాలను జి20 కూటమిలో చేర్చుకోడానికి భారత్ పెద్ద కసరత్తునే చేసింది. దీనికితోడు భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శాశ్వత సభ్యత్వం కోసం కృషిచేస్తోంది. అందుకు ఈ 55 దేశాల మద్దతు ఉంటే ఖచ్చితంగా సులువవుతుంది. ఆకోణంనుంచి కూడా మోడీప్రభుత్వం తన దౌత్యనీతిని అమలుచేసింది. ఆఫ్రికా ఖండం చేరిక వల్ల ప్రపంచంలోనే స్వేచ్ఛావాణిజ్యానికి తెరతీసినట్లవుతుంది. మరోపక్క ఆఫ్రికా దేశాలపై ప్రపంచ బ్యాంకు ఎక్కువ వడ్డీలను విధిస్తున్న సంగతి తెలిసిందే. దీనివల్ల వాటికి రుణభారం కూడా పెరుగుతోంది. మొత్తంగా ఇపుడు బ్రిక్స్ దేశాల కూటమిలో కీలకపాత్రపోషించిన భారత్ ఇపుడు జి20 కూటమిలో ఆఫ్రికాయూనియన్‌ను భాగస్వామిని చేయడంలో కూడా పెద్దన్న పాత్ర పోషించిందనే చెప్పాలి. ప్రధానిమోడీ ఇందుకోసం ఆఫ్రికాదేశాల్లో కనీసం పదిసార్లుపర్యటించారు. విదేశాంగమంత్రి మెజార్టీ ఆఫ్రికాదేశాల్లో పర్యటించి ఏకాభిప్రాయాన్ని కూడగట్టారు. తదనంతరం జి20 షెర్పాల సమావేశంలోనే ఆఫ్రికా యూనియన్‌ను జి20లో భాగస్వామినిచేసేందుకు ఏకగ్రీవంగా ఆమోదించడంతో సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తమ కలలు సాకారం అయ్యాయని ఆఫ్రికా కూటమి దేశాలు భారత్‌ను ఆలింగనంచేసుకుంటున్నాయి. ఇదే అదనుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం సాధనవైపు కూడా భారత్ అడుగులువేస్తోంది. అందుకు జి20 దేశాల కూటమి మద్దతుకూడా అవసరం అవుతుంది. ఆఫ్రికా కూటమి వచ్చిచేరడంతో భారత్‌కు సమితి భద్రతామండలిలో శాశ్వత సభత్వానికి మార్గం సులువవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.




స్వామి వివేకానంద

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### ధరలను అదుపు చేయాలి

దేశవ్యాప్తంగా నిత్యావసరవస్తువుల ధరలువేగంగా పెరుగుతూ సామాన్యులకు భారం అవుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధర కిలో 100 రూపాయలు పైగానే ఉంది. ఇదే టమోటా రెండు నెలల క్రితం మార్కెట్‌లో కిలో ధర ఒక రూపాయి కూడా లేక పోవడంతో రైతులు పొలాల్లోనేవదిలేయడం బాధాకరం. కూరగాయలు, పప్పుధాన్యాలు,పాలు, ఇతర నిత్యావసరాల ధరలు అన్నీ ఆకాశాన్నంటాయి. అందువల్ల సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంతోపాటు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. తక్షణ ఉపశమన చర్యలతోపాటు సమగ్ర ప్రణాళికలు దీర్ఘకాలికంగా దేశవ్యాప్తంగా అమలుచేసి సామాన్య పేద, మధ్య తరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి.

-బి.నరేష్‌చంద్ర, వానపల్లి

### పోలీసు వ్యవస్థ తీరు మారాలి!

గత నాలుగుసంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవ పరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమ రవాణాలో భూ కుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్రశృతి మించిపోయింది. ఈ దుస్థితికి పాలకులే బాధ్యత వహించాలి. పోలీసులు తమ బాధ్యతను ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా నిర్వహించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పంట బీమా చెల్లించాలి

గ్రామ పంట బీమా మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికల వాగ్దానం చేసి, పంట నష్టపోయిన రైతులకు మొండి చేయి చూపించడం దుర్మార్గం.బాధతో దిక్కుతోచని స్థితిలో న్యాయం చేయమని రోడ్లెక్కిన రైతులపై కేసులు పెట్టడం పాలకులకు ప్రజారంజకంగా పాలించడం చేతకాదని మరోసారి రుజువైంది. నమ్మి భూములిచ్చిన అమరావతి రైతులను పోలీసులు లాఠీలతో వేధిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంఘటితమై పాలకులు నిరంకుశ పోకడలను గట్టిగా ఎదుర్కోవాలి. ఇందుకు రైతు సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషించాలి.

-జి. శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

### ప్రవర్తనలో మార్పు రావాలి

కొన్ని అపార్ట్‌మెంట్లలో మనుషుల మనస్తత్వాలు చాలా విచిత్రంగా ఉంటాయి.అక్కడ మనుషుల మధ్యఆత్మీయత, అప్యాయత, అనురాగాలు మచ్చుకైనా కనిపించవు.ఒకరికొకరికి సంబంధం లేనివింత జీవితాలు. కోపతాపాలు, అసూయద్వేషాలు, పంతాలు, పట్టింపులు, పైకి కనిపించని కులమత బేధాలు. స్వార్థం, స్వలాభం లేకుండా ప్రవర్తించే మనుషులు. అక్కడ మనసు విప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసున్న మనిషి దొరకడం కష్టం.ఎవరైనా మంచిసలహాలిస్తే అవి పాటించడానికి ఇగో అడ్డు వస్తుంది. సమస్యలను ప్రశ్నించేవారిని చెడ్డవారుగా ముద్రవేస్తారు. స్వార్థమనే అనారోగ్యం సోకి, సంకుచిత మనస్తత్వాలతో ఎవరికివారే యమునాతీరేలాగా మారిపోతున్నారు. అధికారం, ఐశ్వర్యంశాశ్వతంకాదని, ఎదుటివారికి ప్రేమను పంచడం, వారి నుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమని తెలుసుకోవాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### సహజ వనరులను కాపాడుకోవాలి

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు డబ్బు దండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిల సమస్య పొంచి ఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలను అతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఓటర్ల నమోదులోనూ, తొలగించడంలోనూ అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. చాలావరకు బూత్ లెవెల్ అధికారులు లాలూచీతో అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులు వారి ఓట్లు ఉన్నాయా లేదా చూసుకోలేరు. ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓటరుజాబితాల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుంచి తొలగించాలి. తప్పులు జరిగిన చోట ఆయా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలో జరిగిన అవకతవకలు అలసత్వంతో చేసినవి కావు. దొంగ ఓట్ల విషయంలో అధికారులు సమర్థించుకుంటున్నారంటే ఎంత లాలూచీగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతున్నది.

-కె. నారాయణరావు, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒకే దేశం,ఒకే ఎన్నిక దేశాభివృద్ధికి దిక్సూచి

**జమిలి ఎన్నికలవల్ల అనేక లాభాలున్నాయని ప్రభుత్వానికి ఎన్నికల వ్యయం, సమయం తగ్గుతుందని, ఎన్నికల నిర్వహణ కొరకు భారీ స్థాయిలో పోలీసు బలగాల మోహరింపు, ఎన్నికల నిర్వహణలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగుల ఉపయోగం, ఎన్నికల నిర్వహణ సిబ్బంది మీద చేసే ప్రభుత్వ ఖర్చు తగ్గుతుంది.మానవ వనరుల ఉపయోగం తగ్గుతుంది. ఆదా అయిన మొత్తాన్ని ప్రజోపయోగ పనులకు ప్రభుత్వం కేటాయించడం వల్ల దేశంలో అభివృద్ధి ప్రగతి పురోగతి సంక్షేమం జరిగే అవకాశం ఉంది. ఆర్థిక వనరుల అభిలషణీయ వినియోగం జరుగుతుంది.**

నేదునూరి కనకయ్య

భారతదేశంలో లోక్‌సభకు వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికలు జరపాలన్న ప్రస్తావన ఈనాటిదికాదు. నరేంద్రమోడీ ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత జమిలి ఎన్నికల చర్చకు బలంచేకూరింది. పంచాయతీ నుండి పార్లమెంటు వరకు ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశంలో అభివృద్ధి జరుగుతుందని, ప్రస్తుత విధానం ప్రకారం లోక్‌సభకు ఐదేళ్లకు ఒకసారి జరిగితే యేటా పలురాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. తరుచు జరిగే ఇలాంటిఎన్నికలు పరిపాలన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఇలాంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల చేసిన వాఖ్య రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఏకకాలంలో ఎన్నికల ప్రస్తావనకు రెండుదశాబ్దాల దీర్ఘకాల చరిత్ర ఉండటం గమనార్హం. 1951 నుండి 1967 వరకు దేశంలో లోక్‌సభకు రాష్ట్ర అసెంబ్లీకి (శాసన సభలకు)ఒకేసారి ఏక కాలంలో (జమిలి) ఎన్నికలు జరిగిన ఆధారాలు ఉన్నాయి. 1968 నుండి జమిలి ఎన్నికలు జరగడం లేదు. 1968లో హర్యానాలో ప్రభుత్వం రద్దుకావడం, 1969లో బీహార్, పశ్చిమబెంగాల్ అసెంబ్లీని రద్దు కావడం వల్ల మధ్యంతర ఎన్నికలు జరిగాయి. దీనితో దేశంలో మధ్యంతర ఎన్నికలప్రక్రియ ప్రారంభమైంది.దీనికితోడు 1971లో లోక్‌సభ అర్థాంతరంగా రద్దు కావడం వల్ల మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఆయారాం, గాయారాం సంఖ్య పెరగడం, కొన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల అధికారంలో ప్రభుత్వాలు ఏర్పడడం ఆయారాం, గాయారంలతో ఒక పార్టీనివదిలి మరోపార్టీలోకి మారే శాసనసభ్యుల సంఖ్య పెరగడం రాజకీయ వలసలు చోటు చేసుకోవడం,రాజకీయ క్షేత్రంలో సాంప్రదాయమైంది. నాడు దేశంలో నెలకొన్న పరిస్థితులు ఏకకాలంలో ఎన్నికల ప్రక్రియకు తెరపడింది. అప్పటి నుండి ఏక కాలంలో ఎన్నికలు ఆగిపోయాయి. ఇటీవల లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి జమిలి ఎన్నికలు ప్రస్తావనకుతీసుకువచ్చారు. ఏకకాలంలో ఎన్నికల సాధ్యాసాధ్యాలపై 'లా' కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సంఘం జమిలి ఎన్నికల నిర్వహణకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. ' ఒకే దేశం ఒకే ఎన్నిక' విధానం అమల్లోకి తేవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. జమిలి ఎన్నికల ప్రతిపాదన అటల్‌బిహారీ వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో నుండి చర్చనీయాంశంగా కొనసాగడం గమనార్హం. దేశంలో యేడాది పొడుగునా ఏదో ఒకచోట ఎన్నికలు జరగడం విపక్షాలు చీటికిమాటికి రోడ్డు ఎక్కే పరిస్థితులు రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయివరకు ప్రతిపక్షాలు ప్రతిరోజూ ఏదో ఒక సమస్యపై ఉద్యమాలు చేస్తూనే ఉన్నాయి. దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో 3,4 నెలలకు ఏదోఒక రకమైన ఎన్నికలు జరగడం సాంప్రదాయమైంది. ఏక కాలంలో ఎన్నికలవల్ల రాజకీయ ప్రయోజనాలకు ఓటుబ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తూ రాజకీయ పార్టీల ప్రలోభాల ప్రయోగాలకు తెరపడనుంది. ప్రలోభస్వామ్యం నుండి ప్రజాస్వామ్యాన్ని రక్షించవచ్చు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకంగా పరిణమించి అభివృద్ధి స్తంభించి స్థానిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రజాభ్యుదయం అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన మొదలగు సంక్షేమ పథకాలు కార్యక్రమాల అమలులో తీవ్రజాప్యం రాజ్యమేలటంవల్ల సామాజిక ఆర్థిక న్యాయకల్పనకు తీవ్ర విఘాతం కలుగుతుంది. 2020లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 40పార్టీలు హాజరైనాయి. 22 పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు పలకగా కొన్ని పార్టీలు వ్యతిరేకించడం గమనార్హం. బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు జమిలి ఎన్నికల నిర్వహణకు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వచ్చే యేడాది చివరికల్లా జమిలి ఎన్నికలపై నిర్ణయం కొలిక్కివచ్చే అవకాశాలు ఉన్నాయి. జమిలి ఎన్నికలతో అనేక జాతీయ ప్రయోజనాలు ఉన్నాయి. దృఢమైన సుస్థిర రాజ




కీయ వ్యవస్థ జాతీయ నాయకత్వం ఏర్పడి జాతీయ ఐక్యత బలపడి గుణాత్మక మార్పులకు సుస్థిరఆర్థికాభివృద్ధికి స్వయం సమృద్ధి స్వశక్తి స్వావలంబనతో దేశాభివృద్ధి జరిగి జనాభ్యుదయానికి జమిలి ఎన్నికలు తోడ్పడతాయని పలు అధ్యయనాలు పేర్కొనడం గమనార్హం. ఎన్నికల సాధ్యాసాధ్యాలపై కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.1983లో నాటి ఎన్నికల సంఘం చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని ప్రతిపాదించింది. జస్టిస్ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ 1999లో ఎన్నికలచట్టాల సంస్కరణలపై ఇచ్చిన 170వ నివేదికలో జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించింది. 2015 డిసెంబర్‌లో న్యాయశాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం 79వ నివేదికలో జమిలి ఎన్నికలను ప్రతిపాదించింది. 2017నవంబర్‌లో నాటి సిఈసి రావాత్ జమిలి ఎన్నికలకు సిద్ధం అని ప్రకటించాడు నీతి అయోగ్ సభ్యులు వివేక్ దేబరాయి కిశోర్ దేశాయ్ జమిలి ఎన్నికలపై నీతి ఆయోగ్ తరపున విశ్లేషణ చేసి ప్రభుత్వానికి నివేదించారు. 'లా' కమిషన్ 1999వ సంవత్సరంలో ఎన్నికలలో సమగ్ర సంస్కరణలు సూచిస్తూ జమిలి ఎన్నికలను సిఫారసు చేసింది. జమిలి ఎన్నికలవల్ల అనేక లాభాలున్నాయని ప్రభుత్వానికి ఎన్నికల వ్యయం, సమయం తగ్గుతుందని, ఎన్నికల నిర్వహణ కొరకు భారీ స్థాయిలో పోలీసు బలగాల మోహరింపు, ఎన్నికల నిర్వహణలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగుల ఉపయోగం, ఎన్నికల నిర్వహణ సిబ్బంది మీద చేసే ప్రభుత్వ ఖర్చు తగ్గుతుంది.మానవ వనరుల ఉపయోగం తగ్గుతుంది.ఆదా అయిన మొత్తాన్ని ప్రజోపయోగ పనులకు ప్రభుత్వం కేటాయించడం వల్ల దేశంలో అభివృద్ధి ప్రగతి పురోగతి సంక్షేమం జరిగే అవకాశం ఉంది. ఆర్థిక వనరుల అభిలషణీయ వినియోగం జరుగుతుంది. జమిలి ఎన్నికల నిర్వహణతో ఓట్ల కొనుగోలు ఉచితాలు ప్రలోభాలు లేకుండా ఉత్తమఅభ్యర్థుల ఎన్నికై సుస్థిరపాలన 'సుపరిపాలన పోటీతత్వం పెంచేందుకు రాజకీయాలలో సమూల మార్పులకు జమిలి ఎన్నికలు దోహదపడతాయి. జమిలి ఎన్నికల నిర్వహణలో కొన్ని అవరోధాలు లేకపోలేదు. జమిలి ఎన్నికలు జరపాలంటే దేశంలో కొన్ని అసెంబ్లీల కాలపరిమితి పొడిగించాలి. మరికొన్ని అసెంబ్లీల కాలపరిమితి తగ్గించవలసి ఉంటుంది. ఏక కాలంలో ఎన్నికల నిర్వహణమీద జాతీయస్థాయిలో చర్చజరగాలి. లోక్‌సభకు ముందస్తు ఎన్నికలకువెళితే రాజ్యాంగసవరణ జరగాలి. లోక్‌సభలో 2/3 మెజార్టీతో రాజ్యాంగ సవరణ ఆమోదం పొందాలి. లోక్‌సభ ఆమోదించిన చట్టాన్ని దేశంలోని మొత్తం రాష్ట్రాల్లో సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి తమ అంగీకారాన్ని తెలిపినప్పుడు మాత్రమే జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యం అవుతుంది. దేశంలో వివిధ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులు మార్గదర్శకాలకు ఉద్దేశించిన 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి పలు కీలకమైన రాజ్యాంగ సవరణలను పార్లమెంట్ ఆమోద ముద్రవేయాల్సి ఉంటుంది.మనదేశంలో ఎన్నికలఖర్చు అపరిమితంగా పెరిగిపోతుంది. ఓట్లు కొనడం మీదఎక్కువ ఖర్చు చేస్తున్నారని ఐదేళ్లలో ఒకలక్ష కోట్ల నల్లధనం ఖర్చుచేస్తున్నారని, పదవీ వచ్చిన తర్వాత రూ.10 లక్షల కోట్లు అవినీతికి పాల్పడుతున్నారని అనేక అధ్యయనాల అంచనాలలో తేలింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మీద అదనపు భారం అవుతుంది అనే వాదన ఉంది. ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం లోక్‌సభ టర్మ్ ప్రారంభమయ్యే తేదీ ముగిసే తేదీ ముందుగానే నిర్ణయించాలి. దీనిని బట్టి జమిలి ఎన్నికల తేదీలు నిర్ణయించాలి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు వాళ్లే తరువాత ప్రధాని ఎవరు అనేది కూడా వెనువెంటనే ప్రవేశపెడితే రెండు తీర్మానాలపై ఒకేసారి ఓటింగ్ జరగడం, రెండూ ఆమోదంపొందితేనే సభ రద్దు అయ్యి ఎన్నికలు జరుగుతాయి. ఈపద్ధతినే రాష్ట్ర అసెంబ్లీలకు వర్తింప చేయాలని ఎన్నికల కమిషన్ సమగ్ర ఎన్నికల సంస్కరణలు సూచిస్తూ సిఫార్సు చేసింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికైతే అసెంబ్లీని మధ్యలో రద్దుచేయాల్సిన అవసరం ఉండదు.పాలనలో సమూల మార్పులువస్తాయి. ఓట్ల కొనుగోళ్లు ఆగిపోతాయి. ప్రజాస్వామ్యంలో ధనస్వామ్యాన్ని అడ్డుకోవచ్చు.ఏకకాలంలో ఎన్నికలు రాజ్యాంగస్ఫూర్తికి సమాఖ్యస్ఫూర్తికి విఘాతంగా పరిణమించే అవకాశాలున్నాయని రాజ్యాంగ నిపుణులు భావిస్తున్నారు. దేశంలో విభిన్న జాతులు, సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం ఉన్న పరిస్థితులు జమిలి ఎన్నికల నిర్వహణకు దోహద పడతాయా?ఏక కాలంలోఎన్నికలు జాతీయపార్టీలకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రాంతీయ పార్టీలు నష్టపోయే ప్రమాదం ఉందని ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా పరిణమించే అవకాశం ఉందంటున్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో అభ్యర్థిప్రకటించిన ఆస్తులు,అప్పులు నేరాభియోగం, పోటీ చేయడానికి అభ్యర్థికి ఉన్న అర్హతలగురించి ఎంక్వైరీచేసి నామినేషన్ విశ్వసనీయతపట్ల నిగ్గు తేల్చడానికి ఎన్నికల కమిషన్ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాలి. ఎన్నికలకు సంబంధించిన కేసులను ఎన్నికైన ఆరు నెలల్లోపు విచారించి తీర్పు ఇవ్వాలి. అందుకు న్యాయసంస్కరణలు చేపట్టాలి. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి రక్షణకు రాజకీయ పార్టీలు పాటుపడాలి. ●

# పార్టీల డిక్లరేషన్‌లు ఓట్ల శాతాన్ని పెంచుతాయా?

డాక్టర్ శ్రవణ్‌కుమార్ కందగట్ల

రెండువేల ఇరవైమూడు మేలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి విజయాన్ని సాధించింది. పూర్తి మెజారిటీతో ఎటువంటి సంకీర్ణం రాకుండా ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్రంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఆ పార్టీ ప్రకటించినటువంటి ఐదు గ్యారంటీలు కూడా విజయంలో దోహదపడ్డాయని చెప్పవచ్చు. ఈ గ్యారంటీలు కూడా మెజారిటీ ప్రజలకు లబ్ధిచేకూరేలా ఉండడం వల్ల ఎక్కువ మంది ప్రజలను ఆకర్షించి ఎక్కువ సీట్లు గెలిచే విధంగా ఉపయోగపడ్డాయి. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వ్యూహాలను తెలంగాణలో కూడా అమలు పరచాలని పలు హామీలను డిక్లరేషన్ల రూపంలో కాంగ్రెస్ పార్టీ పలువేదికల ద్వారా విడుదల చేస్తుంది. ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన డిక్లరేషన్లలో 2022 మేలో జరిగిన రైతు డిక్లరేషన్ మొదటిగా చెప్పవచ్చు. రాహుల్‌గాంధీ సమక్షంలో వరంగల్ సభలో రైతుడిక్లరేషన్‌కు సంబంధించిన పలు అంశాలను ప్రకటించి దాదాపు యేడాదికాలం దాటింది.ఇంతవరకు ఆ అంశాలను కాంగ్రెస్ పార్టీ జనాల్లోకి తీసుకుపోవడంలో విఫలమైందనే చెప్పవచ్చు. ఎందుకంటే దాదాపుగా ఎక్కువ మంది ఓటర్లలో రైతులు ఉంటారు.కాబట్టి రైతులను ఆకర్షించే పలు అంశాలు ఆ డిక్లరేషన్‌లో ఉన్నప్పటికీ ఆ అంశాలను గ్రామగ్రామానికి మారుమూల ప్రాంతాలకు విస్తరించేలా కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం, నాయకులు కూడా పూర్తిస్థాయిలో పనిచేయలేదని చెప్పాలి.అదే విధంగా ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో యూత్ డిక్లరేషన్‌ని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.యువతకు ఉద్యోగాల కల్పన నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు అందులో పొందుపరిచినప్పటికీ యువతను ఆకర్షించే విధంగా కిందిస్థాయి ప్రాంతాలకు చేరలేదని చెప్పాలి. ప్రజల్లోకి తీసుకుపోయేటువంటి ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ చేయలేదు. ఎందుకంటే ఓటర్లలో ఎక్కువ శాతం కూడా యువత ఉంటారు.అదేవిధంగా ఈ మధ్యకాలంలో గతరెండు మూడు సంవత్సరాల కాలంలో ఓటు హక్కును పొందిన యువతకి యూత్ డిక్లరేషన్‌కు సంబంధించిన అంశాలు అర్థమైనప్పుడు మాత్రమే యువత కాంగ్రెస్ పార్టీపట్ల ఆకర్షితులై కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఇటీవల చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సంబంధించినటువంటి డిక్లరేషన్ కూడా విడుదల చేయడం జరిగింది. అందులో ఎస్సీ,ఎస్టీలని ఆర్థికంగా ఆదుకునే విధంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రోత్సాకంగా ఇచ్చేటువంటి డిక్లరేషన్ కూడా బాగానే ఉంది. కానీ అవి నేడు అధికార పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపాదించినట్లుగానే ఉందని పలు విమర్శలు వచ్చాయి. బిసిలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని అన్నిపార్టీల కంటే బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు ఇస్తుందని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.అందులో భాగంగా త్వరలోనే బిసి డిక్లరేషన్ అదే విధంగా మహిళా డిక్లరేషన్ కూడా ప్రత్యేకంగా విడుదల చేస్తామని పేర్కొన్నారు. అయితే ఏదైనా ఒకపార్టీ ఎన్నికలకు వెళ్లే ముందు ఆపార్టీ ప్రజలకు ఏంచేస్తుందో చెప్పే మేనిఫెస్టోను విడుదల చేయడం ఆనవాయితీ.కానీ ఈ మధ్యకాలంలో పలుడిక్లరేషన్ల ద్వారా జనాలను ఆకర్షించాలని చూస్తున్నారు పలు పార్టీలు. ఈ డిక్లరేషన్లు కానీ, గ్యారంటీలు కానీ కర్ణాటకలో ప్రకటించిన ఐదు గ్యారంటీల విధానంలాగా ఉంటే తక్కువ అంశాలు ఉండి ఎక్కువ జనాలను ఆకర్షించే విధంగా మెజారిటీ ప్రజలనుదృష్టిలో ఉంచుకొనివారికి లబ్ధిచేకూర్చే విధంగాఉంటే అవి త్వరగా జనాల్లోకి వెళ్లి జనాలను ఆకర్షించి ఓట్లు ఎక్కువపడే అవకాశం ఉంటుంది. ●

# నిరుద్యోగం పెరుగుదలను అదుపు చేయాలి



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

మనదేశంలో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల అందరినీ కలుపుకొనిపోయే విధంగా సమ్మిళిత వృద్ధిగా జరగక నేడు దేశంలో 50 శాతం జనాభా ఈ జిడిపి పెరుగుదలకు దూరంగాఉన్నారని అందరికీ తెలిసినా మన పాలకులు దీనిని పట్టించుకోక ఎంతసేపు జిడిపి పెరుగుదలనే కొలమానంగా భావించి దేశ ఆర్థిక అభివృద్ధి జరిగిపోతున్నదని భావిస్తున్నారు. జిడిపి పెరుగుదలతో ఉద్యోగకల్పన గాని,ప్రజల ఆదాయాలు పెరగడం కానీ ప్రజా శ్రేయస్సు పెంపొందించడం కాని నామమాత్రంగా ఉన్నాయని అందరికీ తెలిసిన విషయమే.అయితే 74 శాతం ప్రజలు మన దేశంలో ఆరోగ్యవంతమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవలే ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. పేదరికం గణనీయంగా తగ్గిపోయిందని వాదిస్తున్నారు. సబ్సిడీలు, ఉచితాలు దేశంలో పేదరికంతో పోరాడుతున్నాయని మర్చిపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్‌పెట్టుబడులతో వాటి ఉత్పత్తులతో ప్రజలకు ఉద్యోగత కల్పించి ఆదాయాలు పెంపొందించి పేదరికం తగ్గిన దాఖలు లేవు. ఐక్యరాజ్యసమితి ప్రకారం రోజుకు సగటున 130 రూపాయలు ఖర్చు పెట్టగలిగితే వారు పేదలుకారు.మరి ఆ పేదరికపు లెక్కలు మన దగ్గర లేవు. తలసరి ఆదాయం రీత్యా చూస్తే మన దేశం 2020లో 197దేశాలలో 142వస్థానం. పెరిగిన స్థూల జాతీయోత్పత్తి అందరిదీకాదా. కావాల్సింది జిడిపి కాదు. జెడిపి. జెడిపి అంటే జాబ్స్ పెరుగుదల కావాలి. అంటే ఉద్యోగ కల్పన జరగాలి. అలా జరగడం లేదు. దేశంలో జరిగే వృత్తి ప్రక్రియలో 50శాతం జనాభా మమేకం కావడంలేదు. స్థూల జాతీయోత్పత్తి పెరుగుతున్నప్పటికీ అందరికీ కూడా అందక సామాజిక న్యాయంతో వృద్ధి జరగకుండా ఆర్థికాభివృద్ధి మాత్రం జరుగుతున్నది. పెరుగుతున్న జిడిపిలో తమవాటా ఎంత అనేది సగటుమనిషి సందేహం. 1980-1990 మధ్యకాలంలో పెరుగుతున్న జిడిపిరేట్లు ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలో పెరిగాయని ఆనాడు భారత రిజర్వుబ్యాంకు ఆఫ్‌ఇండియా తెలియచేసింది.సంఘటిత రంగంలో అనగాప్రభుత్వ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లెక్కలు అంచనా వేసింది.1980లో 14శాతం జిడిపి పెరిగితే తద్వారా 28లక్షల ఉద్యోగాలు రాగా తర్వాత 1990-2000మధ్యకాలంలో ఉద్యోగాల పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒకశాతం జిడిపి పెరుగుదల రేటుకు 52వేలు కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చాయి.ఇలావరుసగా సగానికి సగం ఉద్యోగాల పెరుగుదల రేటు తగ్గిపోతున్నది. కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ప్రజాశ్రేయస్సు సూచిక కాదు. ఆ తర్వాత ఎందుకో ఆర్‌బిఐ



ఉద్యోగ పెరుగుదల రేటు అంచనా వేయడం మానేసింది. సెంటర్ ఫర్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 20-24సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారు. యువతలో ప్రతి పది మందిలో ఆరుగురు నిరుద్యోగులు. సెప్టెంబర్ 2021లో 15-19 వయసు వాళ్లలో 67.21 శాతం, 20-24 సంవత్సరాల వారిలో 46.28 శాతం,25-29 వయసువాళ్లలో 13.24 శాతం నిరుద్యోగులున్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది. జనాభాలో పనిచేసే వయసులోఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం.ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారే అటువంటిది వారే నిరాశనిస్పృహల్లో పనిపాట లేకుండా ఉంటే ఎలా? ప్రభుత్వ విధానాలు రాయితీలు సబ్సిడీలు ధనికులకు ఉపయోగపడే విధంగా ఉన్నందున ఇలా ఆదాయ అసమానతలు సరళీకృత ఆర్థికవిధానాలు చేపట్టడంతో పేదలునిరుపేదలుగా మిలియనీర్లు, బిలియనీర్లుగా అయిపోతున్నారు.వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే పాలకులు మాత్రం పేదరికం తగ్గిపోతున్నదని వాదిస్తున్నారు. నీతి ఆయోగ్ వారి మల్టీ డైమెన్షనల్ పేదరికపు సూచి 2023కు నేషనల్ ఫ్యామిలీ హెల్త్‌సర్వే 2019-21డేటాను ఆధారంగా చేసుకుని 2015-16 నుంచి పేదరికం తగ్గిపోతున్నది అంటున్నారు. అయితేఈ సర్వే 30 కోట్లకుపైగా కుటుంబాలు లేదా నివాస గృహాలుదేశంలో ఉండగా కేవలం ఆరు లక్షల కుటుంబాలను సర్వే చేసి దేశంలో పేదరికం తగ్గిపోయిందనది నీతి ఆయోగ్ అంటున్నది. 2011 నుంచి భారతదేశం పేదరికపు గణాంకాల వివరాలు ప్రకటించలేదు. ఎన్ఎస్ఎస్ఓ 2017-18లో ఒక సర్వేను విడుదల చేయబోగా దానిని ప్రభుత్వం నిలిపివేసింది. అయితే మార్చి 2021 వరకు ఐదేళ్లలో దాదాపు 137 మిలియన్ల మంది పేదరికం నుంచి బయటపడినారని ప్రభుత్వ నివేదిక తెలియచేస్తున్నది. ఉచితాల కోసం ప్రజలు ఎగబడుతుంటే పేదరికం తగ్గిపోతున్నదని ప్రభుత్వం తెలియచేస్తున్నది. ప్రపంచ పేదలలో 1/4వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు. 2020 ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం మనదేశంలో 50శాతం జనాభా దగ్గర కేవలం 2.8శాతం మాత్రమే ఆదాయ సంపద ఉంది.ఆకలి ఎక్కువగా ఉన్న 108 దేశాలలో 94వస్థానం మనది. ఆనాడు (1950) 35 కోట్ల జనాభాతో నేడు 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. ఆనాడు ఏడు మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి మాత్రమే నేడు 330 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తులతోఉన్నాం.ఈ వృద్ధి హరిత విప్లవం శ్వేత విప్లవం, నీలి విప్లవం ఇలా అనేక రంగాల ద్వారా దేశాన్ని అభివృద్ధి చేసుకోగలిగాం. పారిశ్రామిక రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించాం. ఆనాడు అక్షరాస్యత రేటు 12శాతం మాత్రమే.నేడు 77శాతంగా ఉంది.ఆనాడు పేదరికంలో 65శాతం ప్రజలుండగా నేడు 25శాతం వరకు ఉన్నారు. జి-20 శిఖరాగ్ర సమావేశంలో అందరితో కలిసి అభివృద్ధి జరగాలని సబ్ కాసాత్ సబ్ కావికాస్ మంత్రం ప్రపంచానికి రోల్‌మోడల్‌గాఉండాలని ఆకాంక్షించుకున్నారు. జిడిపిని పెంచుకుంటూపోతే సరిపోదు ప్రజల అందరితో కలిసి ఆ జిడిపిపెరగాలి.అందరూ దానిలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకోవాలని ప్రపంచ దేశాలకు సూచిస్తున్నారు. జి-20 దేశాలు 85 శాతం జిడిపి కలిగి ఉన్నాయి. ●



ఆదివారం జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కాల్జ్ ప్రధాని మోడీతో భేటీ



ఆఫ్రికా యూనియన్ చైర్‌పర్సన్ అజాలి అసోమాని ప్రధాని మోడీతో భేటీ



దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్ సక్‌యోల్ ప్రధాని మోడీలో భేటీ

# భద్రతా మండలిలో సంస్కరణలు రావాలి: ప్రధాని మోడీ

## బ్రెజిల్‌కు అప్పగించిన జి20 అధ్యక్ష బాధ్యతలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ అధ్యక్షతన రెండురోజులపాటు జరిగిన జి20 శిఖరాగ్రసమావేశాలు ముగిసాయి. వచ్చే జీ20 కూటమి సమావేశాల అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వాకు భారతప్రధాని నరేంద్ర మోడీ అప్పగించారు. అధికారికంగా చిన్నపాటి సుత్తి వంటి గావెల్ పరికరాన్ని ఆయన చేతికి అందించారు. అనంతరం సదస్సు తీర్మానాలు ప్రధాని మోడీ ప్రకటించారు. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించి విజన్‌పై చేస్తున్న కృషికి జీ20 ఒక వేదికగా మారడంతో నాకెంతో సంతృప్తి లభించిందని సదస్సు ముగింపు సందర్భంగాప్రధానిమోడీ పేర్కొన్నారు. పలు కీలక అంశాలపై కూడా జీ20 బృందం చర్చించిందన్నారు. దీనితోపాటు ఐక్యరాజ్య సమితిలో చేపట్టాల్సిన సంస్కరణలపైనా మోడీ ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ సంస్థల్లో పలు సంస్కరణలు అనివార్యమని ప్రధాని మోడీ నొక్కి వక్కాణించారు. సభ్యదేశాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ సమితిభద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాల సంఖ్య మారడంలేదన్నారు. 51 దేశాలతో ఐక్యరాజ్యసమితి ఏర్పడిన సమయంలో పరిస్థితులు వేరని ప్రస్తుతం సభ్య దేశాల సంఖ్య 200కి చేరువైన అంశాన్ని గుర్తుచేసారు. ఈ సందర్భంగా కాలానికి అనుగుణంగా ఎవరైతే మార్పులు కోరుకునేందుకు అంగీకరించరో వారు ప్రాముఖ్యతను కోల్పోతారని నరేంద్ర మోడీ స్పష్టం చేసారు. ఇక సామాజిక భద్రత,ఆర్థిక స్థిరత్వం వంటి వాటికితోడు ఈసారి క్రిప్టో కరెన్సీ కొత్త అంశంగా తోడయిందని మోడీ అన్నారు. క్రిప్టోను నియంత్రించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సానుకూల ఆశావాదంతోనే ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకేభవిష్యత్తువైఊపు ముందుకు వెళ్లాలన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా ప్రధానిమోడీని అభినందిస్తూ సామాజిక సమ్మిళితం, ఆకలిమంటలపై పోరాటం, ఇంధన పరివర్తనం, సుస్థిర అభివృద్ధి వంటివి జి20 ప్రాధాన్యతలని అన్నారు. వర్ధమాన దేశాలకు ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లలో కూడా ప్రాతినిధ్యం పెరగాల్సి ఉందన్నారు. భద్రతామండలికి కూడా సంస్కరణలు అవసరమని, కొత్త దేశాలకు శాశ్వత, తాత్కాలిక సభ్యత్వాలు కల్పించాలన్నారు. జి20 సదస్సులో ముందుగా గ్లోబల్ ట్రస్ట్ డెఫిసిట్‌కు ముగింపు పలకాలని, గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్, అమెరికా, భారత్, సౌదీ అరేబియా, గల్ఫ్‌దేశాలమధ్య కనెక్టివిట్ నెట్‌వర్క్‌లు పెంచుకోవాలని మోడీ సూచించారు. న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏదేశ ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని అయినా సరే ప్రపంచదేశాలు గౌరవించాల్సిందేనని, అంతర్జాతీయ మానవతావాద చట్టాలను కూడా గౌరవించాలని, శాంతి సుస్థిరతకు పాటుపడాలని తీర్మానించారు. చైనా, రష్యా దేశాధినేతలు సదస్సుకు హాజరుకాలేదు. అయితే ఢిల్లీ డిక్లరేషన్‌పరంగాకూడా వారు రాలేదు. అయితే డిక్లరేషన్‌లో మాత్రం అన్ని దేశాలు పొరుగుదేశాల ప్రాదేశిక భౌగోళిక పరిధిని నిర్బంధంగా ఆక్రమించకూడదన్న వాక్యం సవరణతో అన్ని దేశాలు ఆమోదించాయి. ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పత్తి ఇంధన సామర్థ్యం 2030 నాటికి రెట్టింపుచేయాలన్న లక్ష్యం ఉందని బొగ్గుద్వారా థర్మల్ ఇంధన ఉత్పత్తిని క్రమేపీ తగ్గించాలని దీనివల్ల కర్బన ఉద్గారాలుకూడా తగ్గుతాయని నేతలుపేర్కొన్నారు. శిలాజ ఇంధనాలను పూర్తిగా నిర్మూలించాలన్న అంశంపై మాత్రం ఎలాంటి స్పష్టత రాలేదు. ప్రపంచ జిడిపిలో 85శాతంవాటాతో ఉన్న జి20 కూటమి దేశాలనుంచే 80శాతం ఉద్గారాలు వెలువడుతున్నట్లు తేలింది. అయితే 2009లో జరిగిన పిట్స్‌బర్గ్ సదస్సులో శిలాజ ఇంధనాలు సబ్సిడీలను నిర్మూలించాలని సూచించారు. ఆఫ్రికా కూటమిని జి20లో శాశ్వతసభ్యత్వంకల్పించేలా చేయడంలో భారత్ ఇతోధిక కృషి చేసింది. అందువల్లనే ఇపుడు ఆఫ్రికా దేశాలు భారత్‌పట్ల ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నాయి.



## ఢిల్లీ డిక్లరేషన్ వెనుక అవిశ్రాంత కృషి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ అధ్యక్షతన జరిగిన జి20 దేశాల కూటమి సదస్సులో ఏకగ్రీవంగా ఆమోదించిన న్యూఢిల్లీ డిక్లరేషన్ రూపకల్పన వెనుక కీలక అధికారగణం పనిచేసింది. జీ20 భారత్ షెర్పా అమితాబ్‌కాంత్ అధ్యక్షతన అదనపు కార్యదర్శులు ఈనం గంభీర్, కె.నాగరాజునాయుడుతో కూడిన దౌత్యవేత్తల బృందం 300 ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించారని అమితాబ్‌కాంత్ తెలిపారు. వివాదాస్పద ఉక్రెయిన్ అంశంపై ఇతర దేశాల్లోని తమ సహచరులతో 15ముసాయిదాలను పంచుకున్నట్లు వివరించారు. వీరందరి కృషి వల్లే జి20 సదస్సు తొలిరోజే నేతలమధ్య ఏకాభిప్రాయం సాధ్యమైందన్నారు. మొత్తం జి20 సదస్సులో అత్యంత సంక్లిష్టమైన భాగం భౌగోళిక రాజకీయాలపై ఏకాభిప్రాయాన్ని తీసుకురావడం. అంటే రష్యా ఉక్రెయిన్ యుద్ధంపైనే అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇది సుమారు 200 గంటలపాటు నిరంతర చర్చలు,300 ద్వైపాక్షిక సమావేశాలు, 15 ముసాయిదాలవల్లనే సాధ్య మయింది. నాగరాజునాయుడు, గంభీర్ ఈ విషయంలో తనకు ఎంతో సహకరించారని అమితాబ్‌కాంత్ చెప్పారు. జి20 కూటమి అధ్యక్ష హోదాలో భారత్ శనివారం ఘనవిజయం నమోదుచేసింది. పలు అంశాలపై భాగస్వామ్య దేశాలమధ్య విభేదాలుఉన్నప్పటికీ సంయుక్తప్రకటనపై ఏకాభిప్రాయాన్ని సాధించగలిగింది. ఉక్రెయిన్‌యుద్ధం అంశంలో తలెత్తిన పీటముడిని చాకచక్యంగా పరిష్కరించ గలిగింది. సంయుక్తప్రకటనతో సంబంధిత పేరాను సవరించడంద్వారా అన్నిదేశాల మద్దతును గెలుచుకోగలిగింది. ఢిల్లీలో జరిగిన శిఖరాగ్ర సదస్సులో అధ్యక్షస్థానంలో ఉన్నప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వేచ్ఛగా న్యూఢిల్లీ డిక్లరేషన్ ఏకగ్రీవ ఆమోదం పొందిందని అధికారిక ప్రకటన చేయగలిగారు.



సూర్య భ్రమణంలో ఆదిత్య ఎల్1

## మూడోసారి ఆదిత్య ఎల్1 కక్ష్య పెంపు విజయవంతం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** సూర్య పరిశోధనల కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మరింత దూకుడు పెంచింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి ఆదివారం తెల్లవారుజామున మూడోసారి కక్ష్య పెంపును విజయవంతంగా చేపట్టారు. ప్రస్తుతం ఆదిత్య ఎల్1 భూమి చుట్టూ 296 కిలోమీటర్ల దగ్గర దూరం, 71 వేల 767 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరుగుతోంది. ఈ నెల 15న రాత్రి 2 గంటలకు మరోసారి కక్ష్య పెంచుతామని ఆదివారం ఇస్రో వెల్లడించింది. ఈ నెల 2న శ్రీహరికోట నుంచి సూర్యుడిపై అధ్యయనానికి పిఎస్ఎల్‌వి సి-57 ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు.

## మహాత్మాగాంధీకి జి20 నేతల నివాళి



**న్యూఢిల్లీ:** భారత్ అధ్యక్షతన రెండురోజులపాటు జి20 సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన ప్రపంచదేశాల అధినేతలు ఆదివారం మహాత్మాగాంధీకి నివాళి అర్పించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం ఉదయమే రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. ఆయన వివిధ దేశాధినేతలకు సాదరంగా స్వాగతం పలికారు. తేలికపాటి వర్షం కురుస్తున్నా ఆయా దేశాల అధ్యక్షులు ప్రతినిదులు నిర్ణీత సమయానికి రాజ్‌ఘాట్‌కు చేరారు. అనంతరం మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులర్పించారు. ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమం తర్వాత దేశనాయకులంతా భారత్ మండపానికి చేరుకున్నారు. మండపంలోని సౌత్‌ప్లాజాలో మొక్కలునాటే కార్యక్రమం జరిగింది. అనంతరం జి20 మూడో సెషన్ అయిన వన్‌ఫ్యూచర్ మొదలయింది. ఇది మధ్యాహ్నం 12.30 వరకూ జరిగింది. ఇదిలా ఉంటే ఢిల్లీలో జరిగిన జి20 సదస్సు వేదికఅయిన ప్రగతిమైదాన్ సహాల పలుప్రాంతంలో శనివారం రాత్రినుంచి వర్షాలు కురుస్తున్నాయి. నేడు కూడా ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులనుంచి ఒకమోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణశాఖప్రకటించింది. ఈ నివేదికప్రకారం ఢిల్లీలో 32 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 24 డిగ్రీల సెల్సియస్‌వద్ద కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. భారత వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాలు జలమయం అయ్యాయి. జి20 సదస్సు జరుగుతున్నవేళ ఈపరిస్థితి అధికారులకు సవాల్‌గా మారింది.రాజ్‌ఘాట్, సఫ్దర్‌జంగ్, ఢిల్లీ విమానాశ్రయం, వసంత్‌కుంజ్, నరేలా తదితరప్రాంతాల్లో వర్షం కురిసింది. ఆదివారం కూడా ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## అక్షర్‌ధామ్ సందర్శించిన బ్రిటన్ ప్రధాని సునాక్



**న్యూఢిల్లీ:** భారత్ అధ్యక్షతన రెండురోజులపాటు జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునాక్ ఆదివారం ఉదయం అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట సతీమణి అక్షతామూర్తి కూడా ఉన్నారు. ఆయన రాకనేపథ్యంలో ఆలయ పరిసరాల్లో ఢిల్లీపోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసారు. ఆలయాన్ని సందర్శించనున్నట్లు సునక్ తొలిరోజు సాయంత్రమే ప్రకటించారు. హిందువుగా తాను గర్విస్తున్నానన్నారు. ఆ సంస్కృతిలోనే తాను పెరిగానన్నారు. తన విశ్వాసాలే ఒత్తిడి సమయంలో తనకు స్వాంతన ఇస్తా యన్నారు. ఇటీవలే రక్షాబంధన్ నిర్వహించామన్నారు. తన చెల్లెలుతోపాటు సమీపబంధువులు తనకు రాఖీలు కట్టినట్లు చెప్పారు. జన్మాష్టమి జరుపుకునేందుకు తనకు సమయం లభించలేదన్నారు. ఆలయ దర్శనం తర్వాత సునాక్ మహాత్మాగాంధీ స్మారకం రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. జి20 సదస్సు నిమిత్తం భారత్‌కు చేరుకున్న అధినేతలందరితో కలిసి సునాక్ మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. అలాగే ప్రధాని మోడీ ముందురోజే ద్వైపాక్షిక చర్చలు జరిపారు. చరిత్రాత్మకంగా నిలిచి పోయే రీతిలో సాధ్యమైనంత త్వరగా స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం కుదర్చుకు నేందుకు కలిసి అడుగులు వేయాలని ఇరుదేశాధినేతలు నిర్ణయించారు.

## భారత్‌పేరు నచ్చనివారు దేశం వదిలి వెళ్లొచ్చు

### బిజెపినేత దిలీప్ ఘోష్



**కోల్‌కత్తా, సెప్టెంబరు 10:** ఇండియా పేరును భారత్‌గా మార్చనున్నారనే అంశంపై గడచిన కొన్ని రోజులుగా దేశం మొత్తం తీవ్రచర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్ బిజెపి నేత దిలీప్‌ఘోష్ స్పందించారు. భారత్‌గా పేరు మార్చటాన్ని తప్పు పడుతున్నవారిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేరు మార్పును వ్యతిరేకించేవారు దేశం విడిచి వెళ్లిపోవచ్చన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన చాయ్‌పే చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అధికారంలోకి వచ్చినవెంటనే కోల్‌కత్తాలో వలసవాదానికి ప్రతీకగా నిలిచిన విదేశీ విగ్రహాలన్నింటినీ తొలగిస్తామని, భారత్‌పేరు నచ్చనివారు దేశం వదిలి వెళ్లిపోవచ్చన్నారు. ఇదే అంశంపై బిజెపి మరో నాయకుడు రాహుల్ సిన్హా స్పందిస్తూ దేశానికి రెండుపేర్లు ఉండవని, ఢిల్లీ వేదికగా ప్రతిష్ఠాత్మక జి20సదస్సు జరిగిందని, పేరు మార్చేందుకు ఇదే సరైన సమయం అన్నారు. జీ20 దేశాధినేతలను విందుకు ఆహ్వానిస్తూ రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో ఆహ్వానాలు పంపిన విషయం తెలిసిందే. ఈ ఆహ్వాన పత్రాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ సామాజిక మాధ్యమంలో పంచుకుంటూ ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ట్యాగ్ చేసారు. వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రతిపక్షాలు దీనిపై తీవ్రంగా ధ్వజమెత్తాయి. ఎప్పటినుంచో విస్తృత వ్యాప్తిలో ఉన్న ఇండియా పేరును కాదని భారత్‌గా పేర్కొనడం దారుణమని వ్యాఖ్యానించాయి. ఈ విమర్శలను అధికార బిజెపి తిప్పికొట్టింది. పురాణాల నుంచి భారత్ అనే పేరుందని రాజ్యాంగంలోనూ భారత్ అనే పేరు ఉందని స్పష్టం చేసింది.


## రెండువేలు దాటిన మొరాకో భూకంప మృతులు



**రబాత్(మొరాకో), సెప్టెంబరు 10:** మొరాకోలో శనివారం సంభవించిన భూకంప తీవ్రత మరింత మందిని పొట్టనపెట్టుకుంది. మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. కూలిపోయిన నిర్మాణాల శకలాలను వెలికి తీస్తుంటే మరిన్ని మృతదేహాలు వెలుగుచూస్తున్నాయి. ఆదివారం ఉదయం నాటికి మృతుల సంఖ్య 2012కి చేరింది. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నారు. తాజాగా ఒకఫ్రెంచ్ దేశస్తుడిని గుర్తించారు. మరో 1404 మంది తీవ్రంగా గాయపడ్డారు. రెండురోజులక్రితం రాత్రి 11.11 గంటల సమయంలో సంభవించిన ఈ భూకంపం మారకేష్ చుట్టుపక్కల ఐదు ప్రాదేశికాలను భయకంపితులను చేసింది. హై అట్లాస్ పర్వతాలవద్ద ప్రాణనష్టం ఎక్కువగాజరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ మసీదు కటూబియాకు తీవ్ర నష్టం జరిగింది. మూడు రోజులపాటు సంటాపదినాలను కింగ్ మహ్మద్-6 ప్రకటించారు. బాధితులకు ఆహారం, పునరావాసం ఏర్పాటుచేయాలని ఆదేశాలు జారీచేసారు. వరుసగా రెండోరెఓజు కూడా ప్రజలు అర్ధరాత్రి వీధుల్లోనే గడిపారు. శిథిల భవనాలనుంచి వీలైనన్ని నిత్యావసరాలను ప్రజలు తమతోపాటు తెచ్చుకున్నారు. మరోవైపు మారకేష్ ఎయిర్‌పోర్టు ప్రయాణీకులతో నిండిపోయింది. దేశాన్ని వీడివెళ్లే యాత్రీకులు ఎక్కువమంది ఉన్నారు. వారంతాఎయిర్‌పోర్టు ఆవరణలో నేలపైనే విశ్రాంతి తీసుకున్నారు. విమానప్రయాణాల్లో ఎలాంటి మార్పులు లేవు. మరోవైపుప్రజలకు సాయం చేసేందుకు మొరాకో సాకర్ జట్టుముందుకొచ్చింది. ఈ జట్టుసభ్యులు క్షతగాత్రుల కోసం రక్తదానం చేసారు.

### బ్రిటన్‌లో చైనా గూఢచర్యం!

## జి20లో ప్రస్తావించిన ప్రధాని రిషిసునాక్



**లండన్, సెప్టెంబరు 10:** బ్రిటన్‌లో కొందరుచైనా దేశస్తులు నిఘా కార్యకలా పాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరు వ్యక్తులు గూఢచర్యానికి పాల్పడుతున్నట్లు బ్రిటన్ మీడియా పేర్కొనడం ఇక్కడ సంచలనం కలిగించింది. బ్రిటన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చైనా జోక్యంపై దేశ ప్రధానమంత్రి రిషి సునాక్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. భారత్‌లోజరిగిన జీ20 సదస్సు సందర్భంగా ఈ అంశాన్ని చైనా ప్రధాని లీఖ్వీయాంగ్ దృష్టికి తెచ్చారు. బ్రిటన్ రహస్య చట్టాలకింద ఇటీవల అక్కడ ఇద్దరుచైనీయులు అరెస్టు అయినట్లు యుకె మీడియా వెల్లడించింది. పార్లమెంటరీ పరిశోధకుడిగా ఒక వ్యక్తి బ్రిటన్‌లో గూఢచర్యానికి పాల్పడు తున్నారన్న వార్తలు వచ్చాయి. ఇందులో 29 ఏళ్లకుపైనే ఉన్న ఒక యువ కుడు పరిశోధన పేరుతో కన్సర్వేటివ్‌పార్టీకి చెందిన అనేకమంది ఎంపీలతో పరిచయం ఏర్పరుచుకున్నట్లు సమాచారం. మరో30 ఏళ్లవ్యక్తి కూడా ఇదే విధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఇద్దరినీ మార్చిలో బ్రిటన్ పోలీసులు అరెస్టు చేసారు. తూర్పులండన్‌లో ఉంటున్నవారి ఇళ్లల్లో పోలీసులు సోదాలు కూడా చేసారు. బ్రిటన్ పార్లమెంటరీ వ్యవస్థపై పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్‌చైనా తరపున చొరబాటు యత్నాలు జరుగుతున్నాయనే వార్తలు రావడంపై బ్రిటన్‌ప్రభుత్వం స్పందించింది. ఇదే అంశం భారత పర్యటనలో ఉన్న చైనా ప్రధానమంత్రి లిఖ్వీయాంగ్‌తో భేటీ సందర్భంగా చర్చించినట్లు బ్రిటన్ ప్రధాని కార్యాలయం ప్రతినిధి ప్రకటించారు. అయితే చైనా నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన వెలువడలేదు.

## క్రిప్టో అవినీతిపై ముగ్గురు సోదరులకు 11,196 యేళ్ల జైలు



**ఇస్లాంబుల్, సెప్టెంబరు 10:** తుర్కియే క్రిప్టో కరెన్సీ వ్యవస్థాపకుడు ఆయన ఇద్దరుసోదరులకు దేశ న్యాయస్థానం 11,196 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ముగ్గురికి ఏకకాలం శిక్షకాకుండా వేరువేరుగా ముగ్గురూ ఈ శిక్షను అనుభ వించాలని టర్కీ న్యాయస్థానం తీర్పుచెప్పింది. 29 ఏళ్ల థోడెక్స్ క్రిప్టో బాస్ ఫారుక్ ఫతీహ్ ఓజర్‌కు 409,562 ఏళ్ల జైలుశిక్ష వేయాలని, మనీలాం డరింగ్ అభియోగాలు రుజవయినందున భారీ అవినీతికి పాల్పడ్డారని ప్రాసిక్యూటర్లు వాదించారు. అంతేకాకుండా ఆతని ఇద్దరు సోదరులు సెరాప్, గువెన్‌లు కూడా అదే శిక్షను అను భవించాలని టర్కిష్ న్యాయస్థానం ప్రకటించింది. ఓజర్ 250 మిలియన్ల లీరాలను స్థిరాస్తులు కొను గోలుకు బదలాయించారు. మరో 30 మిలియన్ డాలర్లను మూడు రహస్యఖాతాలకు బదలాయించారని, 2021 ఏప్రిల్‌లోనే టర్కీనుంచి అల్బేనియాకు పరారయ్యారని ప్రాసిక్యూటర్లు వాదించారు. మాట్లాట బ్యాంకులో ఈమొత్తాలను భద్రపరుచుకున్నట్లు ప్రాసిక్యూషన్ రుజువులు చూపించింది. టర్కీలో అవినీతి జరిగినట్లు అభియోగాలు రుజువయితే భారీ శిక్షలు వేస్తుంటారు. ప్రస్తుతం సెరాప్ , గువెన్, ఓజర్‌లు ఇదే శిక్షకు గురయ్యారు. కొన్ని సందర్భాల్లో మరణశిక్షను కూడా వేస్తుంది. 2004లో మరణశిక్షను రద్దు చేసిన తర్వాత భారీ శిక్షలు వేస్తూ వస్తోంది. 200కోట్ల డాలర్లతోకూడిన ఇన్వెస్టర్ ఆస్తులతో ఓజర్ టర్కీనుంచి పరార య్యాడని ప్రాసిక్యూషన్‌వాదించింది. ఇంటర్‌పోల్‌నుంచి అరెస్టు వారంట్ రావడంతోఆల్బేనియాలో తలదాచుకుంటున్న ఓజర్‌ను గత ఏడాదే అరెస్టుచేసారు.



## వియత్నాంకు బయలు దేరిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ అధ్యక్షతనజరిగిన జి20 సదస్సులో పాల్గొనేందుకు రెండురోజులపర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన భారత పర్యటనను ముగించుకుని వియత్నాం బయలుదేరి వెళ్లారు. ఆదివారం ఉదయం రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీ సమాధి వద్ద నివాళి అర్పించారు. అనంతరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడినుంచి అమెరికా ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానంలో బయలుదేరి వెళ్లారు. బైడెన్ అధికారంలోకి వచ్చాక తొలిసారి భారత్‌లో పర్యటించారు. ఆయన పర్యటనలో తొలిరోజుప్రధానిమోడీతో ద్వైపాక్షిక చర్చలుజరిపారు. తాజాగా వియత్నాం పర్యటనలో కూడా ఆయన ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. ఆది,సోమవారాలు అక్కడే గడిపి అక్కడి కార్యకలాపాల్లోకూడా మాస్క్ ధరించే పాల్గొంటారు.

### అదుపులోకి బైడెన్ కాన్వాయ్ డ్రైవర్

బైడెన్ కాన్వాయ్‌లోని ఒక డ్రైవర్‌ను శనివారం రాత్రి భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఆతడి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో ఆతడిని ప్రశ్నించాయి. బైడెన్ కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు అమెరికానుంచి రాగా మరికొన్నింటిని భారత్‌లోనే కేటాయించారు. వీటిల్లో అద్దెకు తీసకున్న కారు కూడా ఒకటి ఉంది. బైడెన్ బసచేసే హోటల్ ఐటిసి మైర్యవద్ద అది ఉండాలి. అయితే యుఎఇ పాలకుడు అల్‌నహ్యాన్‌బసచేస్తున్న తాజ్ హోటల్‌వద్ద అదికనిపించింది. ఓవ్యాపారవేత్తను అక్కడడ్రాప్‌చేసేందుకు తాను వచ్చానని సదరు డ్రైవర్ అధికారులకు చెప్పాడు. ప్రోటోకాల్‌గురించి తనకు తెలియదన్నాడు. కొన్ని గంటలు ప్రశ్నించిన తర్వాత సంతృప్తి చెందిన భద్రతా దళాలు ఆతడిని వదిలేసాయి.

## చంద్రబాబుకు రిమాండ్ తగిన చర్యే

### లక్ష్మీపార్వతి, రోజా, సజ్జల సహా వైఎస్సార్సీ నేతలు

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అవినీతి పరుడు, వెన్నుపోటుదారుడు,తన భర్తను పదవి నుంచి దించి, మనస్తాపానికి గురిచేసి చని పోయేలా చేసిన నీచుడని నందమూరి లక్ష్మీపార్వతి ఆరోపించారు.తన భర్తను పరోక్షంగా చంపిన చంద్రబాబుకు దేవుడు మంచి శిక్షను విధించాడన్నారు.ఆమె ఏసీబీకోర్టు ఆవరణంలో మీడియాతో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోన య్యారు. తన భర్తను పదవి నుంచి దించిన చంద్రబాబు పాపాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. ఆయన రూ.లక్ష కోట్లు కుంభకోణాలు బయటకు వస్తాయన్నారు.తాను ఏమీ పాపం చేసానని ఎన్టీఆర్ కుటుంబం తనను వెలివేసి, సంస్కారహీనంగా ప్రవర్తించిందన్నారు.ఎన్టీఆర్‌ను బజారున పడేసిన చంద్ర బాబు రాజకీయ భ్రష్టుడు కావడం తథ్యమన్నారు.

**సజ్జల:** చంద్రబాబు రాజకీయ జీవితమంతా అవినీతి మయం అని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.అనేక కీలక కుంభకోణాల నుంచి వ్యవస్థల మేనేజ్‌మెంట్‌తో బయట పడుతూ వచ్చారన్నారు.ఇప్పుడు రూ.కోట్లు వ్యయం చేసి సిమెన్స్ పేరుతో బయటపడాలని ప్రయత్నించి బొక్క బోర్లాపడ్డారన్నారు.తప్పు చేసినందున తన అరెస్ట్ గురించి ముందే చెప్పుకున్నా న్నారు.తన దత్తపుత్రుడి ద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చంద్ర బాబు ప్రయత్నించాడన్నారు దత్తపుత్రుడితో పాపం పండుచున్నారు.

**కొడాలినాని:** చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించడంపట్ల మాజీ మంత్రి కొడాలి నాని తీవ్రంగా స్పందించారు. నన్నెవరు ఏమీ చేయలేరని చంద్రబాబు విర్రవీగారన్నారు. ఈ రోజు అన్న ఎన్టీఆర్ ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. దేశవ్యాప్తం ఎన్టీఆర్ విగ్రహాలు కన్నీళ్లు కారుస్తాయన్నారు.

**మంత్రి ఆర్కే రోజా:** ఒక ఆడపిల్ల మనసుకు క్షోభ కలిగిస్తూ,నిండు సభలో తనను అవమానించిన చంద్రబాబు పదవిని కోల్పోయాడన్నారు.తన ఉసురే అతన్ని జైలు పాలు చేసిందన్నారు.ఆయన నీచపు బతుకు పూర్తి స్థాయిలో బట్టబయల యిందన్నారు. **మంత్రి జోగి రమేష్:** చంద్రబాబు అక్రమాలకు ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకుని ఆరాచకాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.అతని అక్రమాలకు ప్రజలు గట్టి బుద్ధిని చెబుతారన్నారు.

**కారుమూరి:** బాబుకు జైలు రిమాండ్ ఏసీబీ కోర్టు విధించడం తగిన చర్యగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.ఆయన లాంటి అవినీతిపరుడును అరెస్ట్ చేస్తే ప్రజలు కనీసం సానుభూతి చూపించలేదన్నారు.

**ఎంఎల్సీ అరుణకుమార్:** శాసనమండలి ప్యానల్ వైస్ చైర్మన్ డాక్టర్ మొం డితోక అరుణ్‌కుమార్ చంద్రబాబు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించడం మంచి చర్య అన్నారు. దళితులు,బహుజనులకు అమరావతిలో ఇళ్లస్థలాలు రాకుండా కోర్టుల్లో అడ్డుకున్న చంద్రబాబు దళిత బహుజన వర్గాల ఉసురు తగిలిందన్నారు.



జగ్గయ్యపేటలో చంద్రబాబుకు మద్దతుగా నిరాహార దీక్ష చేస్తున్న కార్యకర్తలు, నాయకులతో మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్

## జగ్గయ్యపేటలో టిడిపి సామూహిక నిరాహార దీక్షలు

### తెలుగు తమ్ముళ్ల శాంతి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో భారీ కుంభకోణం జరిగిందనే నేరంపై మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్ట్ చేయటంపట్ల నిరసన వ్యక్తంచేస్తూ ఆదివారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్‌లోగల టిడిపి నేత యలమంచిలి రాఘవేంద్ర కార్యాలయ ప్రాంగణంలో నిరాహార దీక్షల శిబిరాన్ని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ప్రారంభించారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేటఇన్‌ఛార్జి శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) కూడా నిరాహార దీక్షబూ నారు. ఈసందర్భంగా నాయకులు రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ ఈరోజు ప్రజాస్వామ్యానికి చీకటి రోజన్నారు. ఆంధ్రరాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిం చాయని, వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, పోలీసులు కలిసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నియంతృత్వ ధోరణి అవలంబిస్తున్నారని ప్రభుత్వ పాలకులపై ధ్వజమెత్తారు. డిజైన్ టెక్ సంస్థ ఒప్పందం ప్రకారం అన్ని వస్తువులు టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌తో సహాఇవ్వగా 2020లో మీ ప్రభుత్వ హయాంలో డిజైన్ టెక్ సంస్థకు అభినందన పత్రం ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. రాజకీయ కుట్రతో చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఈరోజు బ్లాక్ డేగా వారు నిరసన ప్రకటించారు.

**శాంతి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు:** చంద్రబాబును అక్రమంగా అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపటంపట్ల రఘురామ్, రాజగోపాల్ ఆదివారం సాయంత్రం రిలే దీక్షల శిబిరం నుండి బయలుదేరి శాంతి ర్యాలీగా పురవీధుల్లో వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి ర్యాలీలకు అనుమతుల్లేవని పోలీసులు ర్యాలీ ని నిలువరించారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, సాయిప్రసాదు, ఆచంట సునీత, కన్నెబోయిన రామలక్ష్మి, అమ్మన బోయిన రాణి, పేరం సైదేశ్వరరావు, కంచేటి గీతారాణి, కట్టా వెంకటనరసిం హారావు, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, నూకల కుమార రాజ, వడ్ల మూడి రాంబాబు, యలమంచిలి రాఘవ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్ర సాదు, షేక్ సత్తార్, గోపీచంద్, గడ్డం హుస్సేన్, కానూరి కిషోర్, వేదులాపురి సైదా, గద్దె రాజ్యలక్ష్మి, గొట్టె నాగరాజు, సామినేని మనోహర్, బాలాజీసింగ్, గునుగు భాస్కరరావు, పి.బాబూరావు, ఆవుల రామారావు, నాయని రజిని తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురంలో టిడిపి అర్ధనగ్న ప్రదర్శన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకి కోర్టు రిమాండ్ విధించడంతో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో టిడిపి నాయకులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తన చొక్కా తీసివేసి చంద్రబాబుకి మద్దతుగా సిఎం జగన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు చంద్రబాబుకి మద్దతుగా ఆదివారం నుండి నిరసన దీక్షలు చేపట్టింది. తెలుగుదేశం పార్టీ నేతలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అరెస్ట్‌కి నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి.. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రిలే దీక్షలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్ష, కార్యదర్శులు పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికార జయ వెంకటలక్ష్మి, తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రతినిధి కర్రి దత్తుడ తదితరులు ఉన్నారు. అలాగే రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరమట శ్యామ్ కుమార్ ఇంటి వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు చేరుకోవడంతో పోలీసులు మోహరించారు.

# ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలి

### పి.గన్నవరంలో పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేసిన టిడిపి శ్రేణులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అంబాజీపేట(పి.గన్నవరం), సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడంపై నియోజకవర్గ స్థాయి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పి.గన్నవరం పోలీస్ స్టేషన్ సమీపంలో మండల శాఖ అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కో-కన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబులు మాట్లాడుతూ ఏపిలోనూ, ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోనూ 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన తీరు సరికాదని, వైసిపి ప్రభుత్వానికి వంతపాడుతూ టిడిపి నాయకులను ఇబ్బందులకు గురిచేయడం పోలీసులకు సరికాదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడుని విడుదల చేసే వరకు నిరసన దీక్ష కొనసాగిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం లేవదీస్తామని రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి భూలక్ష్మి, నాయకులు సంసాని పెద్ది రాజు, గణపతి వీర రాఘవులు, మొల్లేటి శ్రీనివాస్, చిట్టూరి శ్రీనివాస్, దంతులూరు శ్రీనురాజు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, బొంతు పెదబాబు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం బాల విజయరావు, సుధా బాబ్జి, చిట్టుగుల కిషోర్, అరిగెల బలరామమూర్తి, మండపాటి కిరణ్‌కు మార్, మట్టపర్తి భారతి, మండపాటి అనిత, గుమ్మడి నాగమణి, సేరు శ్రీను, నాలుగు మండలాల టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**శిరోముండనం చేయించుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనందసాగర్..** చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ నిరసన శిబిరం వద్ద శిరోముండనం చేయించుకున్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి అనా లోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గుండు సున్నాగా మారిందని, రాజ్యాం గానికి, ప్రజాస్వామ్యానికి గుండు కొట్టారని, ఉపాధి అవకాశాలు లేక కార్మికులు, ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని, అన్ని వ్యవస్థలకు గుండు కొట్టి నిరంకుశ పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వ చేష్టలకు నిరసన వ్యక్తం చేస్తూ గుండు కొట్టించుకున్నారని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యేంత వరకూ శిరోజాలను కత్తిరించుకోనని, పంచభూతాల సాక్షిగా, వందలాది మంది టిడిపి శ్రేణులు సమక్షంలో దీక్షా శిబిరంలో శఫదం చేస్తున్నానని ఆవేశంగా ప్రసంగించారు.

## శ్రీవారి సేవకు అవకాశం దొరకడం అదృష్టం: శిద్దా సుధీర్‌కుమార్

### ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో టిటిడి బోర్డు మెంబరు శిద్దా సుధీర్‌కుమార్‌కు ఘన సన్మానం



శిద్దా రాఘవరావు,సుధీర్ కుమార్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒంగోలు ఆర్యవైశ్య భవన్‌లో జిల్లా అధ్యక్షులు రావూరి కాశీరంగ జనార్ధన్ అధ్యక్షతన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘాల ఆర్యవైశ్య యువజన సం ఘాలు, వాసవి సేవాదళ్, ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు టీటీడీ పాలక మం డలి సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్ ఆత్మీయ అభినందన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు శిద్దా సుధీర్‌కుమార్, శిద్దా రాఘవరావు దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ వాసవి మాతకు పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వాదాలు అనంతరం ఆర్యవైశ్య సంఘాల నాయకులు టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్‌కు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులను గజమాలతో, వెండి కిరీటంతో ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ మా కుమారుడు సుధీర్‌కుమార్‌కు పెద్ద ఎత్తున ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘాల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యులు అంటే తమ కుటుంబ సభ్యులని అన్నారు. వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున వచ్చిన ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తనకు టీటీడీ పాలక మండలి సభ్యులుగా నియమించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, బాలినేని శ్రీనివాసులరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు మొదటిసారిగా శ్రీవారి సేవ చేసుకునే అవకాశందక్కినందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు అవకాశం ఉన్నంత వరకు అందరికి దర్శన భాగ్యం కలిగిస్తానని అన్నారు. తన తండ్రి బాటలో పయనిస్తూ తన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీపద్మావతి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు మాకుటుంబం పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలు ధన్యవాదాలు తెలిపారు. మీరు చూపించే ఆధరాభిమానాలు ఇలానే ఉండాలని అన్నారు. ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా తమ సహాయ సహకాలు అందిస్తామని తెలిపారు. వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తండ్రికి శివయ్య ఆశీస్సులతో మంత్రి అయ్యారని, కుమారునికి వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఉన్నత పదవులు అలంకరించారని దేవకి కానుకాక్షించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించాలని దేవకి అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ శిద్దా సుధీర్‌కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులుఅలంకరించాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులు రావూరి కాశీ రంగ జనార్ధన్ మాట్లాడుతూ శిద్దా సుధీర్‌కుమార్ తండ్రికి తగ్గ తనయుడు అని అన్నారు. ఆయనను ఘనంగా సన్మానించుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శిద్దా సూర్య ప్రకాశరావు, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిల్లంచర్ల బాలమురళీకృష్ణ, కార్యదర్శి జలదంకి కృష్ణారావు, కోశాధికారి కొత్తూరు శ్రీ రంగనాయకులు, వాసవి సత్ర సముదాయాల గౌరవ అధ్యక్షులు శిద్దా నాగేశ్వరరావు, కొత్తూరి రంగనాయకులు, కొనిజేటి సురేష్, దేవతు రాజా, ఇమ్మిడిశెట్టి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహిళా విభాగం నాయకురాలు లక్ష్మీ మోహన్, సూరే ఉమాదేవి, రావిపూడి లక్ష్మీనారాయణ, చలువాది బదిరి నారాయణ, డాక్టర్ చావల ప్రకాష్, సూరే చిన్న సుబ్బారావు, చందోలు మణికంఠ, బొగ్గవరపు సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, కొల్ల భాస్కర్, మోదుకూరి వెంకటేశ్వర్లు, చక్కా వెంకటకేశ్వరరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు వాసవి సేవాదళ్ చీదెళ్ళ వేణుగోపాల్, కోళ్లపూడి బ్రహ్మయ్య, బాదం వెంకట కళ్యాణ్, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు, ఆర్యవైశ్య వాసవి మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సహజ సంపద, వనరుల్ని లూటీ చేస్తోన్న బిజెపి

### సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సహజ సంపద, వనరులను లూటీ చేయాలనే బీజేపీ ప్రయత్నం చేస్తోందని సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాజకీయ అండదండలే మణిపూర్ జాతుల మధ్య ఘర్షణలకు ప్రధాన కారణమన్నారు. మణిపూర్ తల్లులతో దేశం మొత్తం ఉన్నదని ప్రధాని మోడీ పార్లమెంటులో ప్రగల్భాలు పలికారని, కానీ ఇప్పటి వరకు రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటించలేదని విమర్శించారు. బీజేపీ కుటిల, సంకుచిత రాజకీయాలకు మణిపూర్ ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని.. అక్కడ హింసకు ముగింపు ఎప్పుడో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. విశాలాంధ్ర సుప్రసిద్ధ జర్నలిస్టు సి రాఘవాచారి జయంతిని రాఘవాచారి ట్రస్ట్, నీలం రాజశేఖర్‌రెడ్డి పరిశోధనా కేంద్రం, సీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో జయంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ అధ్యక్షులు కె శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఐడీపీడీ ఉపాధ్యక్షులు డాక్టర్ రజనీ ప్రసంగించారు. మణిపూర్‌లో రెండుసార్లు పర్యటించిన సీపీఐ పార్లమెంటరీ పార్టీ నాయకులు బినోయ్ విశ్వం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మణిపూర్‌లో జాతి హింస ప్రారంభమైన తరువాత అనేక దేశాల్లో పర్యటించారు కానీ మణిపూర్ మాత్రం వెళ్లలేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్నది కేవలం ఆర్థిక, సాంస్కృతిక, జాతుల సంఘర్షణ మాత్రమే కాదని.. వాటి వెనుక కార్పొరేట్ ధన దాహం ఉందని బినోయ్ విశ్వం విమర్శించారు. ఆదివాసీ ప్రాంతాలైన మణిపూర్ కొండల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదపై అదానీ కన్నుపడిందన్నారు.

## కల్మల్‌చెర్వులో ట్రాక్టర్ బోల్తా: ఇద్దరు మహిళలు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

**గరిడేపల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామశివారులో ఆదివారం రాత్రి ట్రాక్టర్ పల్టీకొట్టటంతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్‌లో 15మంది ప్రయా ణిస్తున్నారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో 108వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంలో కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన బిల్ల మనీషా(24), ఆంధ్రప్రదేశ్‌లోని గుడివాడకు చెందిన గొలి చం ద్రమ్మ(50) అనే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.వివరాల్లోకి వెళితే కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు బోనాల పండుగ నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ముత్యాలమ్మకు పూజలు నిర్వహించి వన వాసం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన బిల్ల సైదులు కుటుంబం గ్రామశివారులో ఉన్న తమ పొలంవద్దకు వెళ్లి పండుగ జరుపుకుని గ్రామానికి బయలుదేరారు. గ్రామశివారులోని చెరువుకట్ట సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పక్కనే ఉన్న పొలాల్లోకి పల్టీ కొట్టింది. ట్రాక్టర్ పడిపో యిన సమయంలో వర్షం వస్తుంది. ప్రమాదంలో ఇద్దరు చనిపోగా, వీసాల ఫాతిమా, లింగాల మల్లేశ్వరి అనే ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఫాతిమా పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు.ఘటన జరిగిన విషయాన్ని ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు గ్రామస్తులకుసమాచారం అందించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.

ఘటన స్థలానికి విషయం తెలియగనే గ్రామస్తులు, పోలీసులు చేరుకుని క్షతగా త్రులకు సహాయసహకారాలు అందించారు. జరిగిన సంఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టానికి హుజుర్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

# మార్క్‌ఫెడ్‌లోనే ఎరువులు నిల్వ.. కృత్రిమ కొరతకు యత్నం

### కేంద్రం ప్రతి ఎకరానికి రూ.15వేలు సబ్సిడీ ఇస్తోంది

### బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మార్క్‌ఫెడ్‌లోనే ఎరువులు ఉంచుతూ కావాలని రైతులకు అందకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అబ్ కీ బార్, కిసాన్ సర్కార్ నినాదంతో రాష్ట్రాలన్ని తిరుగుతూ ప్రచారం చేసుకుంటున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్రంలో రైతు లకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అటు దేశంలోని రైతులందరిని మోసం చేసే ధోరణితో వెళ్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతులందరికి మేలు జరిగేలా ఎరువులపై సబ్సిడీ ఇస్తుంటే తెలంగాణలో ఆ సబ్సిడీ అందకుండా చేస్తున్న దుష్ట ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా వేదిస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడి, చెప్పులు పాస్ పుస్తకాలు పెట్టి గంటలకొద్ది వేచి చూసి క్యూలైన్లలోనే సొమ్ము సిల్లిపడి పోయారు. కొంతమంది ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు ఉన్నాయి.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం బీజ్ సే బజార్ తక్ నినాదంతో ముందుకు వెళ్తుందన్నారు. రైతులకు విత్తనం నుంచి పంట అమ్ముకునేంత వరకు బాధ్యత తీసుకుంటుందన్నారు. విత్తనాలు, యాంత్రీకరణ, సబ్సిడీలు, భూసార పరీక్షలు, పంట నష్టపోతే ఇన్సురెన్సు, పంటకు మద్దతు ధరంతో



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి

పాటు వివిధ రకాల సౌకర్యాలు కల్పిస్తూ అందుకుంటుందన్నారు. కెసిఆర్ మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. దేశ వ్యాప్తంగా యూరియా సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వేపపూత యూరియాను నూటికి నూరు శాతం తప్పని సరి చేసిందన్నారు. దీంతో బ్లాకన మార్కెట్ అడ్డుకట్టపడిందన్నారు. ఈ కారణంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేరాల్సిన ఎరువులను అడ్డుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రామగుండంలో రూ.6300కోట్లకుపైగా వెచ్చించి పునరుద్ధరించిన రామంగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్‌తో దక్షిణ భారతదేశవ్యాప్తంగా ఎరువుల కొరత లేకుండా చేసిందన్నారు. అంతర్జాతీయంగా ఎరువుల ధరలు పెరిగినా ధరల భారం రైతులపై భారం పడకుండా సబ్సిడీ పెంచి అందుబాటులో ధరలో సకాలంలో ఎరువులను అందిస్తోందన్నారు.

స్వదేశీ ఎరువుల ఉత్పాదకతను పెంచడంలో వ్యవసాయ ఉత్పాదకతను పెరిగిన రైతులకు వ్యయభారం తగ్గించిందన్నారు. కేంద్రం పత్తి బస్తాలపై సబ్సిడీ వివరాలను ముద్రించి ఎరువులను సబ్సిడీకి సరఫరాచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ.15వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందన్నారు. 50లక్షల మంది రైతులకు 24లక్షల టన్నుల ఎరువులు ఉచితంగా ఇస్తామని, నమ్మబలికి దగా చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారు గతంలో బిఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నవారే అన్నారు. ఏనాడు బిఆర్ఎస్‌తో కలవని పార్టీ బిజెపి పార్టీ అన్నారు.



కోడుమూరు నూతన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాల్లో భాగంగా ఏర్పాటు చేసిన తూర్పు ద్వారాలను ప్రారంభించిన సినీ హీరో సుమన్

## శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ తూర్పు,ఉత్తర ద్వారాలు ప్రారంభం

### ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరైన ప్రముఖ హీరో సుమన్

### భారీగా తరలొచ్చిన జనం

**కోడుమూరు,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** కోడుమూరు పట్టణంలో పునఃనిర్మా ణాల్లో భాగంగా నిర్మించిన ఆలయ తూర్పు,ఉత్తర ద్వారాలను ఆదివారం శాస్త్రో క్తకంగా వేద మంత్రాలతో దేవ దేవుడు కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుడు,ప్రముఖ సినీ హీరో సుమన్ ప్రారంభించారు. ముందుగా సుమన్‌కు ఆలయ భక్త మండలి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సుమన ప్రసంగించారు. గత నలభై ఏళ్ల నుంచి సిని జీవితంలో అనేక చిత్రాలను అందించి ప్రేక్షల నుంచి మంచి ఆదరాభిమానాలను సంపాదించారని, ఇది కూడా ఆ దేవ దేవుడు అనుగ్రహమేనన్నారు. కోడుమూరులో నిర్మితమవుతున్న ఈ ఆలయం రాబోయే రోజుల్లో విశిష్టత ఏర్పడుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన పలువురు వక్తలు కూడా ఇక్కడ నిర్మిస్తున్న ఆలయ నిర్మాణాలపై ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు సహకార బ్యాంకు చైర్మన్ విజయ మనోహరి,మాజీ శాసన సభ్యుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ కే ంద్ర మంత్రి,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,సినియర్ రాజకీయ నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి,కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రాఘునాథ్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, శ్యామారావు, సూర్యారెడ్డి, సత్యారెడ్డి,వేణు,తిమ్మారెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇక్కడకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటి వారు అన్నదానం చేశారు.



## అశ్వపూజలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టోత్తర శత కుండాత్మక మహాశాంతి వరుణజపంలో భాగంగా ఆదివారం అశ్వపూజ చేపట్టారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం ఈ సందర్భంగా అశ్వపూజ చేసి దాణా తినిపించారు.

## జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడుగా గేయానంద్

### హర్షం వ్యక్తం చేసిన ప్రజా సంఘాలు



**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** మాజీ ఎమ్మెల్సీ, ప్రజానాయకుడు డా.గేయానంద్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతపురంకి చెందిన డా.గేయానంద్ ప్రజా సమ స్యలపై అనునిత్యం తనదైన శైలిలో స్పందిస్తూ చైత న్యవంతమైన కార్యక్రమాలను సమాజాన్ని చైతన్యవం తం చేసేందుకు తనదైన శైలిలో పోరాటాలు చేస్తున్న డా.గేయానంద్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు రాయలసీమలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ వచ్చారు. జనవిజ్ఞాన వేదిక తరుపున కూడా ఎన్నో ఏళ్లుగా కార్యక్రమాలు నిర్వహి స్తూ వచ్చారు. రాయలసీమ ప్రాజెక్టుల పరిస్థితులపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు గట్టిప్రయత్నం చేశారు. సందర్భం-సమాలోచన పేరుతో వివిధ అంశాలపైన ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు మేధావులతో చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికితీసుకొస్తూ వచ్చారు. ఈనేపథ్యంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ గేయా నంద్‌ను ఎన్నుకోవడం విశేషం.

## నిమ్స్‌లో చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు

### 24నుంచి 30వరకు వరకు ప్రత్యేక శిబిరం

### వారం రోజులపాటు నిర్వహించనున్న బ్రిటన్ వైద్యబృందం

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చిన్నారులకు ఉచితంగా వారం రోజులపాటు గుండె ఆపరేషన్లు చేయనున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప తెలిపారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి, ఐదేళ్ల లోపు చిన్నారులకు గుండెలో రంధ్రం, ఇతర గుండె సంబంధిత వ్యాధులు ఉంటే ఇక్కడ చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. ఈనెల 24నుంచి 30వరకు ఛార్లీస్ హార్ట్ హీరోస్ పేరుతో నిర్వహిస్తున్న ఈక్యాంప్‌లో బ్రిటన్ డాక్టర్ రమణ దున్నపునేని ఆధ్వర్యంలోని పదిమంది వైద్యబృందంతో పాటు నిమ్స్ కార్డియో థోరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు బృందం, నీలోఫర్ ఆసుపత్రి వైద్యులు కూడా ఇందులో పాలుపంచుకోనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకోసం 040-23489025సంప్రదించాలని పేర్కొన్నారు.

## నేటితో ఐసెట్ కౌన్సెలింగ్ దరఖాస్తుకు తుదిగడువు

### రేపటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్..
### 13 వరకు వెబ్ఆప్షన్లు.. 17న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి నేటి(సోమవారం)తో గడువు ముగియనుంది. శనివారం సాయంత్రం వరకు 26,742 మంది దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడం గత బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. నేటి వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించిన అధికారులు ఈ నెల 12 వరకు చేపట్టనున్నారు. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 13 వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1360 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీఏ కాలేజీలు 27 ఉండగా వాటిలో 1735 సీట్లు ఉన్నాయి. ఇక ప్రైవేటు కాలేజీలు 218 ఉండగా వాటిలో కన్వీనర్ కోటా సీట్లు 21,108 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 245 కాలేజీల్లో 22,843 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇక ఎంసీఏ కాలేజీలకు సంబంధించి 16 ప్రభుత్వ ఎంసీఏ కాలేజీల్లో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 31 ప్రైవేటు ఎంసీఏ కాలేజీల్లో 2052 సీట్లు కన్వీనక్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 47 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 3042 ఎంసీఏ సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయని అధికారులు ప్రకటించారు.

## 12, 13 తేదీల్లో భారీ వర్ష సూచన

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 12, 13 తేదీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఈ నెల 12న ప్రధానంగా ఖమ్మం, నల్లగొండ, కరీంనగర్, సూర్యాపేట్, మహబూబాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాలకు, 13వ తేదీన మంచిర్యాల, ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. కాగా రాష్ట్రంలో ఆదివారం వివిధ ప్రాంతాల్లో చెదురు మదురు జల్లుల నుండి ఒక మోస్తరు వర్షం కురిసింది. ప్రధానంగా వనపర్తి, నాగర్‌కర్నూలు, నారాయణ్‌పేట్ తదితర జిల్లాల్లో ఒక మోస్తరు వర్షం పడింది. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వనపర్తి జిల్లాలో 33.9 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లాలో 25.7 మిల్లీ మీటర్లు, మహబూబ్‌నగర్‌లో 17.2 మిల్లీ మీటర్లు, నారాయణ్‌పేట్‌లో 19.1 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదైంది.

## 'జాతీయ సమైక్యతా దినం'గా '17'

### పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడే నిర్వహించాలి : మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** సెప్టెంబరు 17వ తేదిన జరిగే జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని బిఆర్ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె.తారకరామారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం భారత సమాఖ్యలో విలీనమైన 17వ తేదీన జాతీయ సమైక్యత దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకుంటున్నారన్న కెటిఆర్, ఆ రోజు ఘనగా ఎక్కడికి అక్కడ సంబరంగా నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణుకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా నగరంలో ఈ వేడుకలలో పాల్గొంటారని, దీంతో పాటు ప్రభుత్వమే పెద్ద ఎత్తున ప్రతి జిల్లా కేంద్రాలలో నిర్వహించే సంబరాలకు మంత్రులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేస్తారని తెలిపారు. దీంతో పాటు భారత్ రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడే జాతీయ సమైక్యతా దినోత్సవాల్లో పాల్గొనాలని మంత్రి కెటిఆర్ కోరారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పది సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జోడెద్దులుగా తీసుకు వెళుతూ దేశానికే ఆదర్శంగా నిలిచేలా వినూత్నమైన కారన్యరకమాలతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందన్నారు. అయితే తెలంగాణ అభివీద్ధి పట్ల ఓర్వలేని రాజకీయ పార్టీలు ప్రతి అంశాన్ని రాజకీయం చేసే దుర్బుద్ధితో వ్యవహరిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు సంబరంగా జరుపుకునే జాతీయ సమైక్యత దినోత్సవంపై కొన్ని పార్టీలు రాజకీయాలు చేసే కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రతి అంశానికి మతానికి జోడించి సమాజంలో చిచ్చుపెట్టే విచ్ఛిన్నకర శక్తుల కుట్రలను ప్రజలు గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు.

1948 సెప్టెంబరు 17 సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజుని, రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజన్నారు. రాజరిక వ్యక్తం నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛవైపు పరివర్తన చెందడానికి యావత్ తెలంగాణ సమాజం అద్భుతంగా కృషి చేసిన మహోజ్వల సందర్భంగా అందరికి గుర్తుంటుందన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబరు 17 సందర్భాన్ని సైతం వక్రీకరించి, తమ సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనే ఎత్తుగడలకు విచ్చినకర శక్తులు, పాల్పడతున్నాయన్నారు.

ఆనాటి చరిత్రలో, పరిణామాలతో సంబంధమే లేని ఆవకాశవాదులు, చిల్ల రాజకీయాలతో ఉజ్వలమైన తెలంగాణ చరిత్రను వక్రీకరించి మలినం చేసేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయన్నారు. మంత్రి కెటిఆర్, అంత్యత మేధో సంపత్తితో, క్రియాశీలతతో చురుకుగా స్పందించే తెలంగాణ సమాజం అదే చైతన్యాన్ని ప్రదర్శించి, తెలంగాణ జీవనాడిని కలుషితం చేయాలని చూస్తున్న విచ్ఛిన్నకర శక్తుల కుటిల యత్నాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## సిసిఎస్‌కు చిక్కిన ఆటోల దొంగలు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రోడ్డు పక్కన నిలిపి వుంచే ఆటోలను డూప్లీకేట్ తాళాలతో దొంగిలిస్తున్న ఓ దొంగల ముఠాను సిసిఎస్ ఆటోమొబైల్ విభా గం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి తొమ్మిది లక్షల రూపాయల విలువచేసే మూడు ఆటోలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరా లను సిసిఎస్ డిసిపి స్నేహ మెహ్రా ఆదివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని గోల్కొండ ప్రాంతంలోని రిసాలాబజార్‌కు చెందిన షేక్ రహమత్, అదే ప్రాంతంలో ని రేషంబాగ్‌కు చెందిన మహమ్మద్ అమన్, టోలిచౌకిలోని హకీంపేట్‌కు చెందిన మహమ్మద్ ఆసిఫ్, రేతిబౌలికి చెందిన మహమ్మద్ దస్తగిరి, మల్లేపల్లిలోని మురాద్‌నగర్ కు చెందిన మహమ్మద్ ఉసా ముద్దీన్‌లు ఒక ముఠాగా ఏర్పడి ఆటోలను దొంగిలించసాగారు. నగర శివార్లలోని పటాన్‌చెరులో రెండు, సంగా రెడ్డిలో ఒక ఆటోను ఈ ముఠా దొంగిలించింది. ఇంతకు ముందు ఇదే ముఠా చైతన్యపూరి ప్రాంతంలో మూడు లక్షల రూపాయల విలువచేసే సెంట్రింగ్ బాక్స్‌లను దొంగిలించింది. కాగా ఈ ముఠా పటాన్‌చెరు, సంగారెడ్డిలలో దొంగిలించిన మూడు ఆటోలను సికింద్రాబాద్ ప్రాంతంలో విక్రయించేందుకు యత్నించగా దీనిపై సమాచారం అందుకున్న ఉత్తర మండల సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ నర్సింలు నేతృత్వంలోని పోలీసు బృందం పట్టుకుంది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడు ఆటోలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను, మూడు ఆటోలను తదుపరి విచారణ నిమిత్తం పటాన్‌చెరు పోలీసులకు అప్పగించారు.

## ప్రజాకవి కాళోజీ తనయుడు రవికుమార్ కన్నుమూత

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు తనయుడు రవికుమార్ ఆకస్మికంగా మరణించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి రవికుమార్ పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. రవికుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు కుమారుడు రవికుమార్ కన్నుమూశారని తెలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. శనివారం కాళోజీ జయంతిని,తెలంగాణ దినోత్సవాన్ని జరుపుకున్న విషయం మరిచిపోకముందే ఇలా జరగడం బాధకరమని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.




## అవినీతి మరకలేని..!

### ట్వీట్లతో వెంకటేశ్‌ప్రసాద్ సంచలనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** టీమిండియా మాజీ పేసర్ వెంకటేష్‌ప్రసాద్ సంచలన వ్యాఖ్యలతో తరచూ వార్తల్లోకి వస్తున్నాడు. కెఎల్ రాహుల్, ఫామ్, ఫిట్‌నెస్‌పై విమర్శలు ట్వీట్‌చేసిన వెంకటేశ్ మరోసారి తన ట్వీట్లకు పదునుపెట్టాడు. ఆసియాకప్‌లోని భారత్ పాక్ సూపర్‌ఫోర్ మ్యాచ్‌కు రిజర్వుడే నిర్ణయం ట్వీట్లే అని తెలుస్తోంది. తొలుత పోస్టు చేసిన ట్వీట్‌ను తొలగించిన వెంకటేశ్‌ప్రసాద్ తర్వాత మరికొంత అదనపు సమాచారం జోడించి మరీ మరో ట్వీట్ చేయడం గమనార్హం. ఇంతకీ ఆ ట్వీట్‌లో ఏముందని నెటిజన్లు ఆసక్తి చూపిస్తున్నారు. అవినీతి మరకలేని సంస్థ ఔన్నత్యాన్ని, కృషిని, పరపతిని నాశనం చేయడానికి ఒక్క అవినీతి, అహంకారపూరితమైన వ్యక్తిఉంటే చాలు. వ్యవస్థ ప్రతిష్టను పాడుచేస్తుందని ట్వీట్‌చేసాడు. ఇదికేవలం సూక్ష్మస్థాయిలోనే కాకుండా మరింత కిందికిచేరుతుందని రాజకీయాలు, క్రీడలు,జర్నలిజం, కార్పొరేట్‌లో ఇదే వాస్తవ పరిస్థితి అని ప్రసాద్ ట్వీట్‌చేసాడు. అయితే తొలిట్వీట్‌లో వివిధ రంగాలపేర్లను ఉటంకించలేదు. రెండో ట్వీట్‌లో కనిపించాయి. అయితే ట్వీట్‌చేసిన కొద్దిసేపటికే వాటిని డిలిట్‌చేసి అందుకు వివరణ పోస్టుచేసాడు. గతంలో తాను బిసిసిఐ టికెట్ల వ్యవహారంపై ట్వీట్లుచేయడంతో ఇపుడు నెటిజన్లు అయోమయానికి గురయ్యారని ప్రసాద్ స్పష్టంచేసాడు. అందువల్లనే ఆ ట్వీట్‌ను తొలగించానని చెప్పాడు. తాను ఎవ్వరినీ ఉద్దేశించి ఈ ట్వీట్లు పోస్టుచేయలేదని వాదించాడు.

## యుఎస్ ఓపెన్ విజేతగా కోకోగాఫ్



**న్యూయార్క్, సెప్టెంబరు 10:** అమెరికా యువ టెన్నిస్ స్టార్ కోకోగాఫ్ యుఎస్ ఓపెన్ 2023 విజేతగా నిలిచింది. ఫైనల్‌లో బెలారస్ ప్లేయర్ సబలెంకపై 2-6,. 6-3, 6-2 తేడాతో విజయం సాధించిన కోకోగాఫ్ తొలి గ్రాండ్‌స్లామ్‌ను తన ఖాతాలో వేసుకుంది. సుమారు రెండు గంటల ఆరునిమిషాలపాటుసాగిన హోరాహోరీపోరులో సబలెంకపై తొలిసెట్‌ను కోల్పోయినప్పటికీ పుంజుకుని మరీ కోకోగాఫ్ విజేతగా నిలవడం విశేషం. గత జులైలో వింబుల్డన్ తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టిన గాఫ్ ఇపుడు విజేతగా నిలవడం అసాధారణ విషయమే. వాషింగ్టన్, సిన్సినాటి టైటిళ్లను గెలవడంతో విశ్వాసం మరింతపెరిగిందని గాఫ్ తెలిపింది. యుఎస్ ఓపెన్ విజేతగా నిలిచిన తర్వాత భావోద్వేగానికి లోనయిన కోకోగాఫ్ మాట్లాడుతూ ఇలాంటి అనుభవం మాటల్లో వర్ణించలేను. ఇప్పుడంతా షాకింగ్‌గా ఉంది. గత ఏడాదిఫ్రెంచ్‌తోపాటు వింబుల్డెన్ ఓడిపోవడంతో తట్టుకోలేకపోయానన్నది. ఛాంపియన్‌గా నిలవడంతో వాటన్నింటినీ మరిచిపోయేలాచేసింది. నా సత్తాపై నమ్మకంలేనివారందరికీ ధన్యవాదాలు చెపుతున్నా. తన గెలుపులో తన తండ్రి ప్రోద్బలం ఎంతో ఉందని కోకోగాఫ్ చెప్పింది. అమెరికా తరపున యుఎస్ ఓపెన్‌ను గెలిచిన మూడో టీనేజర్‌గా గాఫ్ నిలిచింది అంతకుముందు ఆస్టిన్, సెరెనా విలియమ్స్ ఈ ఘనతను సాధించారు.

## బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన నిధులను తక్షణమే విడుదల చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబరు 22న ఇందిరాపార్కు వద్ద నిర్వహించతలపెట్టిన మహాధర్నాకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గోప రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, టిపిఎస్‌కె అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, కెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వవి.వెంకట నర్సయ్య, కార్యదర్శి బూడిద గోపి, గ్రేటర్ కన్వీనర్ ఎం.కృష్ణస్వామి, సీనియర్ నేతలు అబ్బగాని బిక్షం, పొన్నం రాజయ్య, సిహెచ్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు. వృత్తిలో ప్రమాదనివారణ చర్యలు చేపట్టి సేఫ్టీ మోకులు ఇవ్వాలనని, కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగపడే ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, బీసీ కులవృత్తిదారులకు ఇచ్చిన జీవో 5 ప్రకారం కల్లుగీత వృత్తి చేస్తున్న వారందరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహకారం అందించాలని, ఎక్స్‌గ్రేషియా యధావిధిగా కొనసాగిస్తూనే సిఎం కెసిఆర్ ఇటీవల ప్రకటించిన గీతన్న బీమా అమలు చేయాలని, ప్రతి సొసైటీకీ 5ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న 560జీవో అమలు చేయాలని లేదా కొనివ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన 439 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలని, తాటి, ఈత ఖర్జూన తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునుద్ధరించాలని, సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, తాటి, ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని, వృత్తిలో ఎక్కడ ప్రమాదానికి గురై చనిపోయినా వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగుకు రూ.10లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం తొలగించాలని, చనిపోయిన వారి పిల్లలకు ఉచిత విద్య, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని, వృత్తి పెన్షన్ రూ.5వేలకు పెంచాలని, ఎలాంటి షరతులు విధించకూడదని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని, కల్లులోని పోషకాలను ఔషద గుణాలను ప్రభుత్వం ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, గీత పారిశ్రామిక సహకార సంఘాలకు, కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేసుకున్న గౌడ ఔత్సాహికులకు నీరా, బెల్లం తదితర ఉత్పత్తులు తయారు చేయడానికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలని, కల్లుగీత కార్పొరేషన్ వృత్తిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలని, దహన సంస్కారాల కోసం రూ.50వేలు, గాయాలైన వారికి వైద్య ఖర్చుల కోసం రూ.25వేలు ఇవ్వాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని, గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, సొసైటీ ఎన్నికలకు రూ.5వేలు డిపాజిట్ చేయాలనే నిబంధన తొలగించాలని, మిగతా వృత్తిదారులకు ఉన్నట్లు కామన్ ఫీజు నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

## కోహ్లీతో పెట్టుకోవద్దు.. చుక్కలు చూపిస్తాడు

### పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ఆసియాకప్ 2023లో భాగంగా భారత్ పాకిస్థాన్ సూపర్‌ఫోర్ మ్యాచ్‌సందర్భంగా పాక్ మాజీ పేసర్‌షోయబ్ అఖ్తర్ పాక్ క్రికెటర్లకు వార్నింగ్ ఇచ్చాడు. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీతోమాత్రం పెట్టుకోవద్దని హెచ్చరించాడు. బౌలర్లు ఎక్కువగా విరాట్‌కోహ్లీతోమాట్లాడవద్దని ఆతడిని ఒత్తిడిలోకి నెట్టి ఆటపై ఫోకస్ కోల్పోయేలా చేయాలన్నాడు. అలా కాకుండా ఆతనితో వాగ్వాదానికి దిగితే చుక్కలుచూపిస్తాడని వార్నింగ్ ఇచ్చాడు. ఏ బౌలర్‌కూడా కోహ్లీతోమాట్లాడవద్దు. ఆతడు




రిథమ్ అందుకుంటే మాత్రం మిమ్మల్ని ఆడుకుంటాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపిస్తాడు అని అక్తర్ చెప్పాడు. షాహీన్ అఫ్రిది అసాధారణమైన బౌలరే అయినా ఆతని బౌలింగ్‌లో దూకుడు లేదన్నాడు. గంటకు 135 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసినా 145 కిలోమీటర్ల వేగంతో వేసిన దూకుడుచూపించాలన్నాడు. ప్రత్యర్థి ఆటగాళ్లపట్ల దూకుడుగా ఉండాలన్నాడు. దానివల్ల విమర్శలు వచ్చినా పట్టించుకోవద్దన్నాడు. క్రీడల్లో వివాదాలు సహజమని అన్నాడు.

## భారత్-పాక్ సూపర్ ఫోర్ మ్యాచ్‌కు భారీవర్షం అంతరాయం

### నేడు 24.2 ఓవర్ల నుంచి మళ్లీ ప్రారంభం

**కొలంబో, సెప్టెంబరు 10:** భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. ఆసియా కప్ 2023 సూపర్‌ఫోర్‌లోభాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా మ్యాచ జరుగుతోంది. వ



ర్షం కారణంగా మైదానం చిత్తడిగా మారడంతో మ్యాచ్‌ను సోమ వారానికి వాయిదా వేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఈ రోజు మ్యాచ్ ఆగిన 24.1 ఓవర్‌నుంచి సోమ వారం భారత్ ఇన్నింగ్స్ కొనసాగనుంది. ప్రస్తుతం భారత్ రెండు వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. విరాట్‌కోహ్లీ 8, కెఎల్ రాహుల్ 17 క్రీజులో కొనసాగుతున్నారు. ఈమ్యాచ్‌లో తొలుత భారత్‌బ్యాటింగ్‌చేయగా 24.1 ఓవర్లలో ఉండగా వర్షం కురిసింది. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతోప్లేయర్లు డ్రెస్సింగ్ రూమ్‌లలోకి వెళ్లిపోయారు. ఓదశలో వర్షం తగ్గడంతోమ్యాచ్‌ను రాత్రి తొమ్మిది గంటలకు ప్రారంభంచాలని అంపైర్లుచూసారు. అయితే మళ్లీవర్షం కురవడంతో ఇకమ్యాచ్‌నిర్వహించడం సాధ్యం కాదనిభావించి మరుసటిరోజుకు వాయిదావేసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్ శుభారంభం అందిం చారు. చపోటాపోటీగా ఇద్దరుఫోర్లు, సిక్సర్లతో చెలరేగడంతో 14 ఓవర్‌లోనే స్కోరుబోర్డు సెంచరీదాటింది. ఓపెనర్లు ఇద్దరూ అర్ధ సెంచరీలు చేసారు. రోహిత్‌శర్మ 56, శుభ్‌మన్‌గిల్ 58 పరుగు లు చేసి ఔట్ అయ్యారు. ప్రస్తుతం భారత్ స్కోరు 147/2గా ఉంది క్రీజులో విరాట్‌కోహ్లీ, కెఎల్ రాహుల్‌లు ఉన్నారు. సోమ వారం 24.2 ఓవర్‌నుంచి మ్యాచ్ ప్రారంభం అవుతుంది మొత్తం 50 ఓవర్ల మ్యాచ్‌ను నిర్వహిస్తారు.

## చంద్రబాబు అరెస్ట్ చేసిన విధానంపై మంద కృష్ణ మాదిగ ఖండన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సిఐడి అధికారులు అరెస్ట్ చేయడంపై ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

మంద కృష్ణమాదిగ స్పందించారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 74 ఏళ్ల వయస్సున్న ఓ మాజీ ముఖ్య మంత్రితో పోలీసులు వ్యవహరించిన తీరు చూస్తే... వారు పాలకుల ఆదేశాల మేరకు అరెస్ట్ చేయడానికి వచ్చినట్లుగా స్పష్టమవుతోందని అన్నారు.

పైనుంచి వచ్చిన ఆదేశాలతో ఏదో హడావుడిగా అరెస్ట్ చేసినట్లు తెలుస్తోందని, ఆయన వయసును,హోదాను ఏమాత్రం పట్టించుకోలేదని పేర్కొన్నారు. చంద్రబాబు మాజీ ముఖ్యమంత్రి అని, ఆయన సిఎంగా ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలపై అరెస్ట్ చేసేటప్పుడు గవర్నర్‌కు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రాథమిక సూత్రాన్ని పోలీసులు ఉల్లంఘించారని పేర్కొ న్నారు. చంద్రబాబుపై నమోదు చేసిన కేసుల పూర్వాపరాల జోలికి మేం వెళ్లడం లేదని, తప్పు జరిగిందా లేదా అనేది తేల్చడానికి తాము సిద్ధంగా లేమన్నారు. కానీ అరెస్ట్ చేసిన విధానం తొందర పాటుతో అరెస్ట్ చేసినట్లుగా అర్థమవుతోంద న్నారు. సిఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో చిన్నాన్న కుమారుడు వైఎస్ అవినాశ్‌రెడ్డి 8వ నిందితుడు అని, ఇక్కడ అవినీతి కేసులో చంద్రబాబు ప్రథమ ముద్దాయి అని ప్రచారం చేశారు కానీ, అరెస్ట్ తర్వాత రూపొందించిన ఎఫ్ఐఆర్‌లో 37వ నిందితుడిగా చూపించారన్నారు.

## త్రుటిలో ఆర్చరీ స్వర్ణం చేజార్చుకున్న ప్రథమేష్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ఆర్చరీ ప్రపంచకప్‌లో భారత విలుకాడుప్రథమేష్ జాకర్‌కు తృటిలో స్వర్ణ పతకం చేజారింది. మెక్సికోలోని హెర్మోసిలో జరిగిన ఈపోటులు ఆర్చరీ వరల్డ్‌కప్ రెండోదశలో గోల్డ్‌మెడల్ సాధించిన ప్రథమేష్ ఈపోటీల్లోకూడా అదే జోరు సాగించాడు. అయితే టైటిల్ క్లాష్‌లో అదృష్టంచేజారింది. దీనితోప్రథమేష్ సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈమ్యాచ్‌లోప్రథమేష్ 148-148 పాయింట్లతోప్రత్యర్థితో సమవుజ్జీగా నిలిచాడు. కానీ డానిష్ ప్లేయర్‌మథియాస్ పుల్లర్టాన్‌కు అదృష్టం వరించింది. ఆతడు వేఆసిన బాణం ఎక్స్ గుర్తుకు దగ్గరగా ఉంది. ఇద్దరికీ సమానమైన పాయింట్లు ఉన్నాకూడా ప్రథమేష్ బాణం ఎక్స్‌గుర్తుకు కొంచెం ఎక్కువ దూరం ఉంది. దీనితో మథియాస్‌ను విజేతగా నిర్ణయించారు. ఆతడు గోల్డ్ సాధిస్తేప్రథమేష్ సిల్వర్‌మెడల్ సాధించాడు. టోర్నీలో మంచి ఫామ్‌చూపించిన ప్రథమేష్ స్థానిక ఫేవరేట్ మిగుల్ బెకెరాను క్వార్టర్స్‌లో 1490-141 పాయింట్ల తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. అలాగే సెమీఫైనల్‌లో వరల్డ్



నంబర్‌వన్ మైక్ స్కోజర్‌ను 150-149 తేడాతోప్రథమేష్ ఓడించాడు. ఈసీజన్‌లో ప్రపంచనంబర్‌వన్‌ను ఓడించడం ప్రథమేష్‌కు ఇది రెండోసారి. మరో భారత ప్లేయర్ అభిషేక్ వర్మను 150-147 తేడాతో ఓడించిన పుల్లర్టాన్ ఫైనల్‌కు చేరాడు. ఫైనల్‌మొదటిరౌండ్‌లో ఒకపాయింట్ వెనుకబడిన ప్రథమేష్ ఆ తర్వాత పుంజుకుని నాలుగో రౌండ్‌లో 119-119 పాయింట్లు సమంచేసాడు. ఇలా ఇద్దరిస్కోర్లు టై అవరడంతోట్రైబ్రేకర్‌కువెళ్లారు. అభిషేక్‌వర్మ ఆరంభంలో పైచేయి సాధించినా చివరిలో స్కోజర్ అద్భుతంగా పుంజుకోవడంతో తడబడ్డాడు. మహిళల విభాగంలో ప్రపంచ ఛాంపియన్ అదితి స్వామి, జ్యోతి సురేఖ ఇద్దరూ క్వార్టర్‌ఫైనల్స్‌లో ఇంటిముఖం పట్టారు. కొలంబియా స్టార్ సారాలోపెజ్ మహిళల ఫైనల్‌లో నెగ్గింది.




# 'భోళాశంకర్' ఓటిటి రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీబ్యూటీ తమన్నా హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం భోళాశంకర్. మెహర్‌రమేష్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం రిలీజ్ అయ్యిన సంగతి తెలిసిందే. ఈచిత్రం ఇపుడు ఓటిటి రిలీజ్‌కు డేట్‌ను లాక్ చేశారు.. ఈసినిమా ఓటిటి హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఈచిత్రం ఈనెల 15 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురానున్నట్టు ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది.. ఈచిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించింది.



# 'ఆర్ఆర్ఆర్'పై బ్రెజిల్ అధ్యక్షుడి ప్రశంస

ఇండియన్ సినిమాను మరోస్థాయిలో నిలబెట్టిన చిత్రం 'ఆర్ఆర్ఆర్', రామ్‌చరణ్, ఎన్టీఆర్ తో దర్శకుడు రాజమౌళి ఈచిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ఇంట ర్నేషనల్ వైడ్‌గా ఏ భారతీయ సినిమా కూడ అందుకోని ప్రశంసలు అందుకుంది.. తాజాగా మరో ఇంటర్నేషనల్ న్యూస్‌లో నిలిచింది. బ్రెజిల్ దేశపు అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లులా డా సిల్వ ప్రశంసలు అందించారు. ఆర్ఆర్ఆర్ అనే చిత్రాన్ని చూశా నని, అందులో ఫన్, యాక్షన్ ఉందన్నారు.



# మెగా 157 ప్రీప్రొడక్షన్ పనులు స్టార్ట్

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ప్రత్యేకం సందర్భంగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ మెగా 157. అభిమానుల మెగా సెలబ్రేషన్స్‌ను రెట్టింపుచేసింది.. పంచభూతాలతో కూడిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సోషల్ మీడియా, ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టించింది... ఈ ఫాంటసీ అడ్వెంచర్‌ను యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్,విక్రమ్ భారీస్థాయిలో నిర్మించనున్నారు..ఆదివారం చిత్ర దర్శకుడు వశిష్ట సినిమా ప్రీప్రొడక్షన్ ఫార్మాలిటీస్ ప్రారంభించినట్టు అనౌన్స్ చేశారు.. చోటా.కె.నాయుడు డిఓపీగా



పనిచేస్తారని కూడ ఆయన తెలిపారు.. మెగా ఫిల్మ్‌కి మెగాస్టార్ మెగా157 ప్రీప్రొడక్షన్ పనులను ప్రారంభించామని, త్వరలో మీ అందిరినీ సినిమాటిక్ అడ్వంచర్‌కు తీసుకెళ్లేందుకు మేం సిద్ధంగా ఉన్నామని ట్వీట్ చేసిన వశిష్ట.. మెగాస్టార్ చిరంజీవి, నిర్మాత డిఓపితో కలిసిఉన్న ఫొటోను షేర్ చేశారు.. ఈ మెగా మాస్ బియాండ్ యూనివర్స్ ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర తారాగణం, టెక్నికల్ టీంను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# చాలా ఎంజాయ్ చేశాం: మహేష్‌బాబు, రవితేజ

యంగ్ టాలెంటెడ్‌హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్కశెట్టి జంటగా నటించిన రీసెంట్‌గా పాన్‌ఇండియా స్థాయిలో ప్రేక్షకులముందుకొచ్చిన చిత్రం మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టి.. ఈసినిమాకు ఆడియెన్స్‌తోపాటు సెలబ్రిటీల అభినందనలు దక్కుతున్నాయి.. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, రాజమౌళి, మారుతి, వంశీపైడిపల్లి, సమంత మెప్పుపొందగా, తాజాగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మాస్ మహారాజా రవితేజ ఈచిత్రంపై ప్రశంసలు కురిపించారు.. మహేష్ బాబు స్పందిస్తూ, ఈచిత్రాన్ని మా ఫ్యామిలీతో కలిసి ఆదనయంతం ఎంజాయ్ చేశామ న్నారు.. కంప్లీట్ ఎంటర్‌టైనర్ మూవీ ఇది అన్నారు. నవీన్ పోలిశెఇట్ట కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకు న్నాడని





, అనుష్కఎప్పటి లాగే బ్రిలియంట్‌గా నటించిందన్నారు.. ఈచిత్రంతో సక్సెస్ అందుకున్న దర్శకుడు మహేష్‌బాబు, యూవీ క్రియేషన్స్, టీంకు కంగ్రాట్స్ అంటూ మహేష్ ట్వీట్ చేశారు. హీరో రవితేజ ట్వీట్ చేస్తూ ఈచిత్రాన్ని చూస్తూబాగా ఎంజాయ్ చేశానని అన్నారు. నవీన్ పోలిశెట్టి మరోసారి అద్భుతమైన పెర్ఫామెన్స్ ఇచ్చాడన్నారు.టీంకు కంగ్రాట్స్ అని పేర్కొన్నారు. కాగా ఈ చిత్రం రీసెంట్‌గా రిలీజైఅన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది.. యుఎస్‌లో వన్ మిలియన్ మైల్‌స్టోన్‌వైపు దూసుకెళ్తోంది.. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతో ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ నిర్మాణంలో దర్శకుడు మహేష్‌బాబు.పి తెరకెక్కించారు.

# 'సోదర సోదరీమణులారా' ట్రైలర్

నూతన దర్శకుడు రఘుపతిరెడ్డి గుండ రచన, దర్శకత్వంలో కమల్ కామరాజు, అపర్ణాదేవి ప్రధాన పాత్రల్లో 9 ఇఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, ఐఆర్ మూవీస్ బ్యానర్లు సంయుక్తంగా విజయ్‌కుమార్ పైండ్ల నిర్మిస్తున్న చిత్రం సోదర సోదరీమణులారా. ఎమోషనల్ డ్రామాగా రూపొందిన ఈసినిమా హార్ట్‌టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా అలరించనుంది..వినాయ చవితి సందర్భంగా





సెప్టెంబర్ 15న విడుదల కానున్నఈచిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఆసక్తికరంగా కట్ చేసిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది.. టైటిల్, పోస్టర్‌తోనే అందరూ అన్వయించుకునే పాత్రలతో రియాలిస్టిక్ డ్రామాగా ఈసినిమా ఉండనుంది అనే పీలింగ్ కల్గించింది.. వినాయక చవితి సందర్భంగా 500 థియేటర్లలో ఈనెల 15న విడుదల కానుంద.. వర్దన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు.




న్యూ ఫొటోషూట్: హనీరోజ్

# 'అలనాటి రామచంద్రుడు' ఫస్ట్‌లుక్

యంగ్ టాలెంటెడ్ కృష్ణవంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం అలనాటి రామచంద్రుడు.. చిలుకూరి ఆకాష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తునాననరు. హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి,శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు.. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు.. మేకర్స్ ఆదివారం అలనాటి రామచంద్రుడు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఫస్ట్‌లుక్‌లో కృష్ణవంశీ క్యాజువల్ అవుట్ ఫిట్స్‌లో హ్యాండ్సమ్‌గా కన్పించారు.. మోక్ష భరతనాట్యం చేస్తూ బ్యూటి ఫుల్‌గా కన్పించింది. ఈచిత్రం గురించి నిర్మాతలు హైనివా క్రియేషన్స్ బ్యానర్‌లో మ మొదటి చిత్రంగా మీ ముందుకు వస్తున్నామన్నారు.. అలనాటి రామచంద్రుడు సరికొత్త ప్రేమ కథా



చిత్రమన్నారు.. కుటుంబ సమేతంగా చూడాల్సిన చిత్రమన్నారు.. దర్శకుడు ఆకాష్‌రెడ్డి చిలుకూరి ఎన్నో షార్ట్ ఫిల్మ్స్ తీసే ఎన్నో అవార్డులను అందుకున్నారు.. తన మొదటిచిత్రంగా అలనాటి రామచంద్రుడు పరిశ్రమలో అడుగుపెడుతున్నాడని తెలిపారు.. ఈచిత్రం అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నామన్నారు.. సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిన, వెంకటేష్ కాకమును, చైతన్య గరికపాటి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. శశాంక్ తిరుపతి సంగీతం అందిస్తున్నారు.

# మంచు విష్ణు 'భక్తకన్నప్ప'లో ప్రభాస్

ప్రామిసింగ్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్‌ప్రాజెక్టు భక్తకన్నప్ప... ఈసినిమాపై స్పెషల్ కేర్ తీసుకుంటున్న ఆయన. ఇందులో బిగ్‌స్టార్స్‌ను తీసుకుంటున్నారు. ఈ ఏడాది రెగ్యులర్ షూట్ ప్రారంభం కాబోతున్నఈసినిమా కోసం అన్ని పనులు మొదలుపెట్టి ఇందులో తన మిత్రుడు, టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకరైన ప్రభాస్‌ను భాగం చేస్తున్నారు.. ఈ విషయాన్ని విష్ణు స్వయంగా అధికారికంగా వెల్లడిస్తూ ట్వీట్ చేస్తున్నారు.. వ్యక్తిగతంగా ప్రభాస్, మంచు విష్ణు మధ్య మంచి అనుబంధం ఉంది... ఈ కారణంగానే గతంలో తన స్నేహితుడి చిత్రం దేనికైనా రెడీ కోసం వాయి



స్ ఓవర్ ఇచ్చారు ప్రభాస్..ఇపుడు కన్నప్పలో ఒక కీలకమైన పాత్రలోనటించేందుకు ప్రభాస్ అంగీకారం తెలిపారు.. దీంతో ఒక్కసారిగా ఈసినిమాపై హైప్ నెలకొంఇద.. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు మంచు ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు.. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ రచయితలుగా వ్యవహరిస్తున్నారు.. భారీ ఎత్తున ఈచిత్రాన్ని నిర్మించేలా ప్లాన్ చేసుకున్నారు మంచు విష్ణు. ఈచిత్రాన్ని న్యూజిలాండ్‌లోని తీస్తామని, ఇక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించవని గతంలోనే మంచు విష్ణు చెప్పిన సంగతి తెలిసిందే.. ఈమేరకు భారీ సెట్స్ ఏర్పాట్లు చేస్తున్నారు.

# 'గుంటూరు కారం' మ్యూజికల్ అప్‌డేట్

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'గుంటూరు కారం'.. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రా నికి థమన్ సంగీతం అందిస్తున్నారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర





రాధాకృష్ణ దీన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఈమూవీపై సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫ్యాన్స్‌తో పాటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.. ప్రస్తుతం ఈచిత్రం మ్యూజికల్ వర్క్ జరుగుతోందని తాజాగా దర్వకుడు త్రివిక్రమ్‌తో కలిసి దిగిన పిక్‌ను సంగీత దర్శకుడు థమన్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్‌చేశారు.. ఇప్పటికే మూవీకి సంబంధించి మూడు సాంగ్స్ రికార్డింగ్ పూర్తయినట్టు తెలుస్తోంది.. ఈ మూవీ నుంచి ఫస్ట్‌సాంగ్‌ను వినాయక చవితి కానుకగా రిలీజ్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రావాల్సిఉంది.అన్ని కార్యక్రమాలు ముగించుకుని వచ్చే ఏడాది జనవరి 12న విడుదల కానుంది.

# 'కోటబొమ్మాళి పిఎస్' సాంగ్ ప్రోమో

తెలుగులో అనేక సినిమాలు నిర్మించి సూపర్ హిట్లు, బ్లాక్‌బస్టర్లు అందుకుంది గీతా ఆర్ట్స్ 2 సంస్థ..జీఏ2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా అనేక హిట్ చిత్రాలు నిర్మించారు. తాజాగా మలయాళ సూపర్ హిట్ నాయట్టు కి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్ పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.. ఈసినిమాకు నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరి స్తునాన్నరు.. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈసినిమాలో వరలక్ష్మిశరత్ కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది.. రాహు ల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.. ఇపుడు ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.. మాస్సీ శ్రీకాకుళం ఫోక్లోర్‌పస్ట్ సింగిల్ సెప్టెంబర్ 11న విడుదల కానుంది.. ఆదివారం ఈపాటకు సంబంధించిన ఫస్ట్ టైమ్ హుక్ స్టెప్ ద్వారా లింగి లింగి..లింగిడి సాంగ్ ప్రోమోను విడుదల చేశారు.. తేజ మార్ని దర్శకత్వం వహిస్తున్నారు.



# భీమవరం టాకీస్ పతాకంపై 'సిగ్గు' ప్రారంభం

జాతీయ అవార్డ గ్రహీత నరసింహనంది దర్శకత్వంలో భీమవరం టాకీస్ పతాకంపై 116వ చిత్రం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో మొదలైంది.. తొలి సన్నివేశానికి జెడీ లక్ష్మీ నారాయణ క్లాప్ ఇవ్వగా, కె.విజయేంద్ర ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు.. సి.కల్యాణ్, దామోదర ప్రసాద్ స్క్రిప్టును దర్శక, నిర్మాతలకు అందించారు.. నిర్మాత రామసత్యనారాయణ మాట్లాడుతూ, నేడు చిత్ర పరిశ్రమకు వచ్చి కచ్చితంగా 20 సంవత్సరాలు పూర్తయిందన్నారు.. మొదటి నుంచి నన్ను అభిమానించి అక్కున చేర్చుకున్న వ్యక్తి కళ్యాణ్‌గారు అని అన్నారు.. ఆయన సపోర్ట్‌తో ముందుకెళ్తున్నానని అన్నారు. జెడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగినసినిమాలు తీయాలని సమాజాన్ని పాడుచేసే చిత్రాలు తీయకూడదు అని నేను క్లాప్ ఇచ్చానని అన్నారు., కాబట్టి మంచి సినిమా తీయించే బాధ్యత ఈ యూనిట్‌పై ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది మాట్లాడుతూ, చలంగారి నవల సుశీల ఆధారంగాఈసినిమాను చేస్తున్నట్టు తెలిపారు. నటీనటుల ఎంపిక పూర్తయిన తర్వాత ఇతర వివరాలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్, వంశీ రామరాజు, రేలంగి నరసింహారావు, ధర్మరావు, సతీష్ వర్మ, గుడా రామకృష్ణ పాల్గొన్నారు.



# అందరి చూపు తనపైనే ఉండాలని..



కొంతమంది చిన్నపిల్లలు అందరినీ ఆకర్షించయాలనుకుంటారు. అంతా తన అల్లరినీ, ఆటల్నే చూడాలనుకుటారు. ఎవరినీ మాట్లాడుకోనివ్వరు. పట్టించుకకపోతే.. వస్తువుల్ని పగలగొట్టి మరీ అందరి ఊపునీ తలవైపునకు తిప్పుకుంటుంది. ఇలాంటి ప్రవర్తన చిన్నపిల్లల్లో కనిపిస్తే ఆదిలోనే మార్చాలంటారు నిపుణులు. అదెలాగంటే...

**ఆలక్ష్యం వద్దు..** కొందరు చిన్నారులు అమ్మానాన్నలు తమపై అలక్ష్యం ప్రదర్శిస్తున్నారని అపోహపడుతుంటరు. తమ తోటివారిపైనే వారికి ప్రేమ ఎక్కువని చిన్నబుచ్చుకుంటూ ఉంటారు. ఈ భావనే అభద్రతతో ఇలా అందరి దృష్టినీ తమవైపునకు తిప్పుకొనేలా చేస్తుంది. ఇలాంటప్పుడు కొంతెక్కువ సమయాన్ని కేటాయించి చూడండి. మీరు దగ్గరున్నారనే ఆలోచన వారిలో ఆత్మవిశ్వాసం నింపుతుంది.

భయభక్తులు చెబితేనే క్రమశిక్షణ అలవరుచుకుంటారని కొందరు తల్లిదండ్రుల నమ్మకం. ఇందుకోసం చిన్నదానికీ, పెద్దదానికీ కళ్లెర్ర చేస్తుంటారు. దీంతో వారు ఎదుగుతున్నా భయం పోదు. ఈ క్రమంలోనే అమ్మానాన్నలకు దగ్గరవ్వడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. వారి మెప్పుకోసం ఇంటికొచ్చే బంధరువులెందుట డాన్స్ చేయడం, పాటలు పాడటం, బొమ్మ లేయడం వంటి విద్యలన్నీ ప్రదర్శిస్తారు. ఈ పరిస్థితి గమనిస్తే.. మీ ప్రేమవారికి భరోసా కావాలి. మంచి చేసినప్పుడు పొగడట, అప్పుడప్పుడు వారిని హత్తుకోవడం వంటివి చేయండి.

క్రమంగా వారిలో మార్పు కనిపిస్తుంది.

**భయం పెట్టొద్దు..** పిల్లలకు

# టాప్ విమెన్ కన్‌స్ట్రక్టర్ !



ఎవరైనా ఎసి గదిలో కూర్చొని.. కాలు మీద కాలేసుకొని హాయిగా ఉద్యోగం చేసుకోవాలనుకుంటారు. ఆ అవకాశమొస్తే తమకంటే అదృష్టవంతులు లేరనుకుంటారు. కానీ కొలంబియాకు చెందిన క్యామిలా బెర్నాల్‌కు ఇది నచ్చలేదు. అందరిలా తానుంటే అందులో ప్రత్యేకతేముందనుకుందో ఏమో బంగారం లాంటి ఉద్యోగాన్ని వదులుకొని చెమటోడ్చి పనిచేసే నిర్మాణ రంగాన్ని ఎంచుకుంది. కాల్కర్ (భవన నిర్మాణ సమయంలో గోడల మధ్య గ్యాప్స్‌ని పూడ్చేపని)గా స్థిరపడి ప్రస్తుతం నెల తిరిగే సరికి లక్షలు ఆర్జిస్తోంది. అంతేనా.. ఎవరైమనుకున్నా సరే.. తన జీవితంలో తాను తీసుకున్న అత్యుత్తమ నిర్ణయాల్లో ఇదీ ఒకటంటూ.. తనను తానే ప్రశంసించుకుంటోంది. మరి, ఇంతకీ తన చదువుకు తగ్గ ఉద్యోగాన్ని వదులుకొని క్యామిలా కాల్కర్ వృత్తిని ఎందుకుఎంచుకున్నట్లు? తన నిర్ణయం వెనకున్న అసలు కారణమేంటి? తెలుసుకుందాం.

అందరూ వెళ్లే దారిలో కాకుంఠ అరుదైన రంగాల్ని ఎంచుకుంటున్నారు ఈ కాలం మహిళలు. అందులోనూ పురుషాధిపత్యం ఎక్కువగా ఉన్న వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడడానికే మొగ్గు చూపుతున్నారు. క్యామిలా కూడా ఇదే కోవకు చెందుతుంది. కొలంబియాలో పుట్టి పెరిగిన ఆమె.. ప్రస్తు తం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో నివాసుంటోంది. గ్రాఫిక్ డిజైనింగ్ అంటే ఆమెకు చాలా ఇష్టం. ఈ మక్కువతోనే ముందు నుంచీ గ్రాఫిక్ డిజైనర్‌గా స్థిరపడాలని నిర్ణయించుకున్న ఆమె గ్రాఫిక్ డిజైనింగ్ కోర్సులో చేరింది. ఈ క్రమంలోనే పాకెట్ మనీ కోసం ఆతిథ్య రంగంలో ఉద్యోగంలో చేరింది. అలా వచ్చిన డబ్బుతో అటు తన కోర్సు ఫీజు చెల్లించడంలో పాటు, ఇటు తనకు కావాల్సిన వ్యక్తిగత ఖర్చుల్నీ వెల్లదీసుకునేదామె.

**ఫ్రెండ్ ఆలోచనతో...** అతిథ్య రంగంలో ఉద్యోగం చేసే క్రమలోనే క్యామిలా స్నేహితుల్లో ఒకరు.. నువ్వు కాల్కర్ వృత్తిలోకి వెళ్లొచ్చుగా.. అంటూ సలహా ఇచ్చారు. ఆపై దాని గురించి కాస్త లోతుగా తెలుసు కున్న ఆమెకు అందులోకి వెళ్లాలన్న ఆలోచనతో పాటు అవకాశమూ వచ్చింది. అయితే సవాలుతోకూడాన ఈ ఉద్యోగం తనకు ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చిపెట్టిందంటోందీ యంగ్ కాల్కర్. భవిష్యత్తులో గ్రాఫిక్ డిజైనర్‌గా స్థిరపడాలనుకున్నా. కానీ ఫ్రెండ్ సలహా మేరకు మనసు మార్చుకొని, చేస్తోన్న ఉద్యోగాన్ని వదులుకొని కాల్కర్ వృత్తిలోకొచ్చా. భవన నిర్మాణంలో భాగంగా ఇంట్లోకి తేమ ప్రవేశించకుండా గోడల మధ్య ఉండే గ్యాప్‌ను పూడ్చడమే నా పని. సునా యాసంగా పూర్తి చేసే పనే అయినా ఇందులో ఎన్నో సవాళ్లున్నాయి. అయినా నేను ఎంచుకున్న మార్గం నాకు నచ్చింది ఏ పనైనా పర్‌ఫెక్ట్‌గా చేయడం చిన్నతనం నుంచి నాకు అలవాటు. నా వృత్తిలోనూ ఈ సూత్రాన్ని పాటిస్తున్నా. ఇదే నాకు ప్రపంచవ్యాప్త గుర్తింపును, బోలెడన్ని అవకాశాల్నీ తెచ్చిపెడుతోంది. ప్రస్తుతం దీన్నే తన వ్యాపారంగా మలచుకున్న ఆమె. తన వృత్తిలో బిజీగా గడుపుతూ నెల తిరిగే సరికి లక్షల కద్దీ ఆదాయం ఆర్జిస్తోంది.

**ఆ నొప్పిని లెక్క చేయను!....** గోడలు, టైల్స్, శ్యానిటరీ వేర్, బాత్ వేర్. . భవన నిర్మాణంలో భాగంగా ఇలా ఆయా ప్రదేశాల్లో కాల్కింగ్ చేయాలంటే ఎంతో కష్టపడాల్సి ఉంటుంది. చెమటలు కక్కుతూ, అందని ప్రదేశాల్లో నిచ్చిన వేసుకొని వంగుతూ లేస్తూ, ఇలా వివిధ రకాల బంగిమల్లో గంటల తరబడి చేసే ఈ పని. వీపు వెన్నముకపై ప్రతకూల ప్రభావం చూపుతుంది. తద్వారా ఆయా భాగాల్లో నొప్పి వచ్చే ప్రమాదం ఎక్కువ. అలా తానూ గత కొంత కాలంగా భరించలేని వెన్ను నొప్పితో బాధపడుతున్నట్లు చెప్పుకొచ్చింది క్యామిలా. ' నా పని రోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమవు తుంది. గంటల తరబడి నిరంతరాయంగా కొనసాగే ఈ పని వల్ల 2021లో నేను స్కోలియోసిస్ (వెన్నెముక అసాధారణంగా వంపు తిరగడం) అనే సమస్య బారిన పడ్డాను. దీనివల్ల ఒక్కోసారి భరించలేనంత వెన్నునొప్పి వస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని వ్యాయామాలు చేస్తూ, విటమిన్ సప్లిమెంట్లు తీసుకుంటూ, మసాజ్ చేయించుకుంటూ దీన్నుంచి ఉపశమనం పొండుతున్నా. మరికొన్నిసార్లు పెయిన్‌కిల్లర్స్ వేసుకుంటున్నా. ఇక ఈ నొప్పి నుంచి పూర్తిగా భయటపడా లంటే నా వృత్తిని వదులుకోవా లని డాక్టర్లు చెప్పారు. కానీ అది నాకు నచ్చలేదు. నా పనితనం చూసి వినియోగదారులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌తో అన్నీ మర్చిపోతుంటా. నా మనసుకు నచ్చిన పని చేస్తున్నానన్న అనందం నన్ను మరింత ఉత్సాహంగా పనిలోకి వెళ్లేలా చేస్తుంది. అంటోందీ కాల్కర్ బ్యూటీ.

**30లో ఒక్కదాన్నే....** అరుదైన రంగాల్ని ఎంచుకున్న మహిళలకు సమాజం నుంచి వివక్ష ఎదురవడం కొత్తకాదు. డిజైనింగ్ రంగాన్ని కాదని కాల్కర్ వృత్తిని ఎంచుకునే క్రమంలో తానూ ఎన్నో విమర్శల్ని ఎదుర్కొన్నానంటోంది క్యామిలా. మెల్‌బోర్న్‌లో స్థిరపడ్డాక ఓ కన్‌స్ట్రక్షన్ సైట్‌కి వెళ్లినప్పుడు.. అక్కడ పనిచేసే 30 మందిలో నేనొక్కదాన్నే మహిళను. దీంతో చాలామంది నన్ను విభిన్నంగా చూసేవారు. వేరే దేశానికి చెందిన మహిళనని చులకనగా మాట్లాడేవారు. పురుషాధిపత్యం ఉన్న రంగంలోకి నువ్వెందుకొచ్చావంటూ హేళన చేసేవారు. పైగా నాకు ఇంగ్లీష్ అంతంతమాత్రంగానే వచ్చేది. అది కూడా సవాలుగానే మారింది. అయితే ఇప్పుడిప్పుడే ఈ పరిస్థితుల్లో క్రమంగా మార్పొస్తుంది. ఈ రంగలో చేరే మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతుండడమే ఇందుకు కారణం. అంటోన్న క్యామిలా ఇలాంటి మాటలు పట్టించుకోక పోవడం వల్లే ఈ రంగంలో రాణించగలుగుతున్నానంటోంది ఎవరేమనుకున్నా మన మనసు మాట వింటేనే నచ్చిన రంగంలో ఎదగగలమంటోన్న ఈ బ్యూటీ. టాప్ 100 విమెన్ ఇన్ కన్‌స్ట్రక్షన్ 2023 అవార్డు గ్రహీత కూడా. ❏

## చెలి చిట్కా

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❏

# అరటితొక్కతో ..



అరటిపండులో పోషకాలు మెండు, పండును తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, వస్తువుల వాడకంలో అరటిపండు తొక్కను ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుంటే పడేయడానికి ఇక చెత్తబుట్టను వెతకాల్సిన పనిలేదు.

- స్టీల్, వెండి వస్తువులపై మరకలు పోవడానికి, డిషవాషర్ సోప్ రసాయనాలను తొలగించడానిక అరటిపండు తొక్కతో రుద్ది కడగాలి. సేంద్రీయ పోషకాలు ఉంటాయి. కాబట్టి ఈ నీటిని మొక్కలకు పోయవచ్చు. నాన్‌స్టిక్ వంటపాత్రల లోపలి భాగాన్ని అరటిపండు తొక్కతో రుద్ది, కడిగితే కోటింగ్ త్వరగా పోదు.
- దుమ్ము లేకుండా తడి క్లాత్‌తో తుడిచి, ఆ తర్వాత అరటిపండుతొక్కతో రుద్దితే షూ శుభ్రపడి, మెరుస్తాయి.
- కట్టె ఫర్నీచర్, కట్టెతో తయారు చేసిన వస్తువులను అరటిపండు తొక్కతో రుద్ది, తడి క్లాత్‌తో తుడిస్తే మరకలు, గీతలు పోయి కొత్తవాటిలా మెరుస్తాయి. ఇంకు మరకలు పోవాలంటే అరటిపండు తొక్కతో రుద్ది, కడగాలి. ❏

# టీ ఆరోగ్యంగా !

మన పని మొదల వ్వాలన్నా.. ఇంట్లో వాళ్లలో పొద్దున్నే చురుకు పుట్టిం చాలన్నా.. గుర్తుచ్చేది టీనే! దానివల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి. అయితే అవి ఇంటిల్లపాదికీ అందుతున్నాయా మరి?



- అరకప్పు బ్లాక్ టీకి సాధారణ నీరు, కొంత నిమ్మరసం కలిపి, రోజుకు రెండుసార్లు తీసుకోండి. ఇది రోగనిరోధకతను పెంచడమే కాదు. కొన్నిరకాల ఫ్లూ, వైరస్, బ్యాక్టీరియాలకు వ్యతిరేకంగానూ పోరాడుతుంది. టీలో ఉండే ఫ్లావనాయిడ్స్ గుండెకి ఆరోగ్యాన్నివ్వడం తోపాటు కొలెస్టరాల్, రక్తపోటు, చక్కెర స్థాయులను తగ్గిస్తాయి.
- పనుల్లో పడి తిండిని పక్కన పెట్టేస్తాం. ఆకలిని తట్టుకోవడానికి టీని ఆశ్రయిస్తాం. ఆఫీసులో ఒత్తిడిని తట్టుకోవడానికీ మనకు కనిపించే మార్గమిదే. కానీ రోజుకు మూడు కప్పులకు మించకూడదు. నిద్రకు కనీసం రెండు గంటల ముందూ తీసుకోకూడదు. లేదంటే నిద్రను దూరం చేస్తుంది.
- జీర్ణసంబంధ సమస్యలు, అసిడిటీ వంటివి రాగానే వైద్యులిచ్చే సూచనల్లో టీ, కాఫీ మానేయమనేదొకటి. టీ మెదడును ఉత్తేజితం చేసుందన్న మాట నిజమే. కానీ అసిడిటీకీ కారణమవుతుంది. కాబట్టి, పరగడుపున తీసుకోవద్దు. లేచాక కనీసం గంట తర్వాత కుదరకపోతే మంచినీళ్లు లేదా ఏదో ఒకటి తిన్నాకే తాగమంటున్నారు నిపుణులు.
- బయట తినేప్పుడు కూడా టీ, ఫ్లేవర్డ్ కాఫీలను తీసుకోవడం సాధారణమే. ఇవి ఆహారంలో ఉండే ఐరన్‌ను గ్రహించేస్తాయి. వీటిల్లో ఉండే చక్కెరలు శరీరానికి హాని చేస్తాయి. టీలో పంచదారకు బదులుగా బెల్లంగా వేసుకోవడం మంచిది. అల్లం లెమన్ గ్రాస్, యాలకులు వంటివి జోడించుకుంటే అదనపు ఆరోగ్య ప్రయోజనాలూ అందుతాయి. ❏

# రాగి పాత్రలే.. కాన్వాసులై ..













రాగి పాత్రల్లో నీరు తాగితే మంచిదని అంటారు పెద్దవాళ్లు. దాన్ని అనుసరిస్తూ ఈ మధ్య కాలంలో చాలామంది నీళ్లసీసాలు, బిందెలు, ఫిల్లర్‌లు రాగివే ఉపయోగిస్తున్నారు. తయారీదారులుకూడా వినియోగదారుల మనసెరిగి రాగి పాత్రలకు హంగులు తెస్తున్నారు. ఈ పాత్రలు చూడండి.. మీకు నచ్చాయా!









# జీర్ణక్రియకు మటన్ సూప్

మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. రోగ నిరోధక శక్తి కూడా పెంచు తుంది. అయితే ఎప్పుడూ మటన్ కర్రీతినిబోర్ కొడుతుందా. అయితే ఈ సారి విభిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.

మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. శరీరానికి తగిన ప్రోటీన్లను అందించడంతో పాటు



నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. అయితే మాంసాహారాల్లోనూ మటన్‌కు ప్రత్యేకమైన స్థానముంది. అంతే కాకుండా విభిన్నరకాలైన వంటకాలను దీంతో చేసుకోవచ్చు. ఎప్పుడూ మటన్ కూర అయితే ఏం బాగుంటుంది. ఈ సారి విభిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. మటన్ సూప్ ఆరోగ్య పరంగానూ ఎంతో మంచిది. దీన్ని మాంసారసమ్ అని అంటారు. మటన్ సూప్ తయారీకి

**కావాల్సిన పదార్థాలు:** మటన్ (మేక కాళ్లు మాత్రమే) - 200 గ్రాములు నల్లమిరియాలు - 10 గ్రాములు యావా, బార్లీ - 10 గ్రాములు ఉలవలు - 10 గ్రాములు అల్లంపొడి - 10 గ్రాముల

**తయారీ:** ముందుగా మటన్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం బార్లీ, ఉలవలు, అల్లంపొడిని 750 మిల్లీ లీటర్ల నీటిలో వేసి 200 మిల్లీ లీటర్ల వచ్చే వరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రామాన్ని వడపోయాలి.

**ఆరోగ్య ప్రయోజనాలు :** ఈ మటన్ సూప్ జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా శరీర పోషణను పెంచేందుకు కూడా తోడ్పడుతుంది. ఇది ప్రోటీన్ సోర్స్, మినరల్ రిజర్వాయర్, గ్లూకోస్‌మైనస్, హైలురోనిక్ ఆమ్లం, కొండ్రోయిటిన్ ఉండటం వల్ల కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. అంతే కాకుండా రోగనిరోధక శక్తిని మెరుగుపరు స్తుంది. ఇది సిస్టీన్, హిస్టిడిన్, గ్లైసిన్, సమ్మేళనం. అంతేకాకుండా ఇందు లో అమైనో ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటుంది. మటన్ సూప్, ఉడకబెట్టిన పులుసు మొదలైనవి.. జీర్ణ సామర్థ్యాన్ని పరిగణించిన తర్వాత వాడాలి. ❏

# చిన్నారులతో నిర్లక్ష్యంగా..

చిన్నారుల పట్ల అధికార పూర్వకంగా, నిరంకుశంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని చెబుతున్నారు మానసిక నిపుణులు. ఈ పద్ధతుల్లో పెంచితే అది పిల్లలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. దీనివల్ల కలిగే విపరిణామాలనూ చెబుతున్నారు.

చిన్నారులపై అధికారాన్ని ప్రదర్శించకూడదు. ఇదే తిను, ఇలాగగే చదువు, ఈ దుస్తులనే ధరించు,



వీళ్లతోనే స్నేహం చెయ్యాలి అంటూ ప్రతి అంశంలోనూ తమ అధిక్యతను ప్రదర్శిస్తే అది పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. తల్లిదండ్రులపట్ల ప్రేమ స్థానంలో భయం మొదవలై, తర్వాత నిర్లక్ష్యంగా మారుతుంది. వారికి స్నేహితులుగా మారితే వినడానికి పిల్లలెప్పుడూ సిద్ధంగా ఉంటారు. లేదంటే ఈ పద్ధతి పిల్లల్లో భయాన్ని పెంచుతుంది. దాంతో వారు చిన్న విషయంలోనూ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేదు. మరికొందరు భయంతో పెద్దలకు నచ్చినట్లుగా ఉంటారు తప్ప మనస్ఫూర్తిగా కాదు.


**నిరంకు శత్వంవద్దు...** ఇది ఇనక పోతే నీకిక భోజనం లేదు. ఈ తరగతిలో పాస్ కాకపోతే చదువు మానిపిస్తా.. ఇలా బెదిరించడాన్ని క్రమశిక్షణలో పెట్టే పద్ధతి అనుకోకూడదు. ప్రతిదానికీ శిక్షించడం, నిరంకుశ ధోరణి చిన్నారులను వేదనకు గురి చేస్తాయి. ఇలాంటి వాతావరణంలో పెరిగే పిల్లలు ఇంట్లో ఒకలా, బయట మరొకలా చేస్తుంటారు. స్నేహితుల ప్రభావానికి త్వగా లోనవుతారు. ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతారు. పిల్లలకు స్వేచ్ఛనిస్తూనే ప్రేమగా, మృదువుగా చెప్పాలి. వారికిష్టమైన నిర్ణయాన్ని తీసుకోనిస్తూనే, లాభనష్టాలను విడమరిచి చెప్పాలి.

**నిర్లక్ష్యం వద్దు...** పిల్లలు తమ సమస్యలు చెబుతుంటే కొందరు పెద్దలు వినరు. నీదే తప్పు, స్నేహితుల తోనే నీకు ఇబ్బందులొస్తున్నాయి అంటూ వాళ్ల చెబుతున్న సమస్యలపై దృష్టి పెట్టరు. కొందరైతే మంచి స్కూల్‌లో వేశాం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని, సౌకర్యాలను ఇస్తున్నాం చాలనుకుంటారు. వీటితోపాటు అమ్మానాన్నల ప్రేమ, సంరక్షణ కూడా అత్యంత ముఖ్యం. వారికి నచ్చిన రంగాల్లోకి వెళ్లేలా, అందులో విజయాలను సాధించేలా పెద్దవాళ్లు ప్రోత్సాహాన్ని అందిస్తే పిల్లలు ఎంతో ఎత్తుకు ఎదుగుతారు. ❏

# శివమయం శక్తి స్వరూపం

ఆధ్యాత్మికం

శివమయం శివనామస్మరణతో ప్రతి నిత్యం ఓమ్ నమఃశివాయి అంటూ సాగి పోయే శివ స్వరూపం పరమ శివుని అనుగ్రహం. ఈశ్వరతత్త్వం అనేది ఒక ఆధ్యాత్మిక చింతన, శివ స్వరూపం ఒక శక్తి వంతం శివలింగం అభిషేకం పరమ శివునికి ప్రీతి కరం బిల్వ పత్రం మారేడు దళం మోక్ష ప్రదం శివ నామస్మరణ అపురూపం శివ తత్త్వం ముక్కంటి భోళా శంకరుడు కో అని పిలిస్తే ఆ అని పలికే దైవం త్రినేత్రుడు శివ



పంచాక్షరీ మంత్రంలో పరమ రహస్యం దారి వుంది. భక్తి శ్రద్ధలతో కొలిచిన బాలుడు అయిన మార్కండేయుడిని ఈశ్వరుడు యమగండం నుండి కాపాడగలిగాడు. ముక్తి ప్రదాత పరమశివుడు కాశీ విశ్వశ్వరుడు, శ్రీ కాళహస్తి పుణ్యక్షేత్రం, శ్రీశైలం, మహానంది ఇలా ఎన్నో పుణ్య క్షేత్రాలు మన ఆంధ్రావనిలో వున్నాయి. పరమ పద సోపానం శివ మార్గంగా భావిస్తారు. కైలాస గిరి వాసుడు పరమ శివుడు అందరికీ పరమాత్ముడు అయ్యాడు. దేవతలలో త్రిమూర్తులులో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు ముగ్గురూ ప్రధాన దైవములు అందుకే ఈ ముగ్గురు నీ ప్రసన్నం చేసుకోవడానికి త్రినాధ స్వామి వ్రతం చేస్తారు. ఈ వ్రతం త్రిమూర్తులకు ఎంతో ఇష్టం ఈ వ్రతం మహిమ కలదని, శివపురాణంలో వుంది. ఈశ్వరుడికి ఎన్నో నామ ధేయాలు వున్నాయి. పార్వతి వల్లభ, నిశాచరుడు జలా జులదారి, కైలాస నివాస, గౌరీ ప్రియుడు, గరళ కంటుడు, మల్లికార్జునుడు, ముక్తేశ్వరుడు, త్రియంబకేశ్వరుడు, ఇలా ఎన్నో నామములు పరమశివునికి ఉన్నాయి. కోటి లింగాల దర్శనం పుణ్యం మనకు శివలింగార్చనతో లభిస్తుంది. అంటారు. శివతత్వంతో కూడిన పంచాక్షరీ పఠనం ఇహలోక మార్గం అనుసరనీయం. శివతత్వం పరమ పదసోపానము నకు మార్గ దర్శకాలు కాగలవు.

- ఎల్. ప్రఫుల్ల చంద్ర.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.